RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:203 హైదరాబాద్, శుక్రవారం, 14 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి.. సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని ఇవాళ (గురువారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో



పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్‌షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## సినిమా థియేటర్లలో పిల్లల ప్రవేశం.. సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్

హైదరాబాద్: సినిమా థియేటర్లలోకి పిల్లల ప్రవేశంపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. పదహారేళ్లలోపు పిల్లల్ని రాత్రి 11గంటల నుంచి ఉదయం 11 గంటల్లోపు థియేటర్లలోకి అనుమతించవద్దని ఇటీవల హైకోర్టు ఆదేశించింది. దీనిపై అన్ని వర్గాలతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం అప్పీలు దాఖలు చేసింది. ఈ నిర్ణయం వల్ల మల్టీప్లెక్స్ థియేటర్ల యాజమాన్యం తీవ్రంగా నష్టపోతుందని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సింగిల్ బెంచ్ వద్ద పిటిషన్ పెండింగ్‌లో ఉండగా.. అప్పీలుపై జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ వద్ద ఉన్న పెండింగ్ పిటిషన్‌లో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు



చేయాలని సూచించింది. దీనికి పిటిషనర్లు అంగీకరించడంతో అప్పీల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.. కీలక నేతకు నోటీసులు

సైబరాబాద్: కోడిపందాల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు( ఇవాళ(గురువారం) నోటీసులు ఇచ్చారు. కోడి పందాలు జరిగిన ల్యాండ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165లో ఈ ఫార్మ్ హౌస్ ఉందని పోలీసులు తెలిపారు. నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు చేర్చారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదు చేశారు. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి.

కాగా.. మూడు రోజుల క్రితం నగర శివారులో భారీ




క్యాసినోను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన కలకలం రేపింది. మొయినాబాద్‌లోని ఫామ్ హౌస్‌పై దాడి చేసిన రాజేంద్రనగర్ పోలీసులు.. కోళ్ల పందాలతోపాటు క్యాసినో నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ ఘటనలో 64 మందిని అరెస్టు చేశారు. రూ. 30 లక్షల నగదుతోపాటు 55 కార్లు, 86 కోళ్లు స్వాధీనం పరుచుకున్నారు. పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాయిన్స్ కూడా సీజ్ చేశారు. పట్టుబడినవారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఉన్నట్లు సమాచారం. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు కలిసి క్యాసినో, కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

## సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి13: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయపు పన్ను బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు.. పన్ను నిబంధనలను క్రమబద్ధీకరిస్తోంది.



అలాగే అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక విధానాలకు అనుగుణంగా కొత్త నిబంధనలు ప్రవేశపెట్టవచ్చు. పన్నుల వ్యవస్థను ఆధునీకరించడంతోపాటు సరళీకృతం చేయడానికి ప్రభుత్వం విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ఈ బిల్లును తీసుకువచ్చింది.

ఇక ఈ కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం1961 స్థానంలో తీసుకు వస్తున్నారు. ఈ ఆదాయపు పన్ను బిల్లు 2025లో 536 సెక్షన్లు ఉంటాయి. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం -1961లోని 298 సెక్షన్ల కంటే ఇవి అధికం. అయితే ప్రస్తుత చట్టంలో 14 షెడ్యూల్స్‌ను కలిగి ఉంది. ఇవి కొత్త బిల్లులో 16కి పెరగనుంది. అలాగే ప్రతిపాదిత చట్టంలో మునుపటి సంవత్సరం పదాన్ని పన్ను సంవత్సరంగా పరిగణిస్తారు. అలాగే అసెస్‌మెంట్ ఇయర్ అనే భావన కూడా తొలగించబడింది.

2024 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను చట్టం మారుస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో 1961 నాటి ఆదాయపు పన్ను చట్టాన్ని సమీక్షాస్తామని చెప్పారు. అయితే జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనాయి. అవి ఫిబ్రవరి 13వ తేదీతో ముగిశాయి. అంటే నేటితో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ఇక రెండో విడత బడ్జెట సమావేశాలు..మార్చి 10న ప్రారంభమై.. ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగనున్న సంగతి తెలిసిందే.

## ఎమ్మెల్సీ టికెట్ అమ్ముకున్నారు..

హైదరాబాద్: ఉపాధ్యాయ సంఘానికి ప్రాతినిధ్యం వహించని, ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర తెలియని వ్యక్తికి ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిక్కెట్‌ను ఓ ఉపాధ్యాయ సంఘం అమ్ముకుందని ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి ఆరోపించారు. సంఘంతో సంబంధం లేని వ్యక్తిని అధికారిక అభ్యర్థిగా ఎలా నిలబెడతారని ఆయన ప్రశ్నించారు.

%బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని, తనను కాదని ఆ సంఘం ఉద్యమాలతో సంబంధం లేని వ్యక్తికి టికెట్ ఇచ్చిందన్నారు. 30 సంవత్సరాలకు పైగా ఉపాధ్యాయుడిగా చదువు చెప్పడంతో పాటు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘం నాయకుడిగా ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలపైన పోరాటం చేశానన్నారు.

గత ఆరు సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల



సమస్యలను శాసనమండలిలో లేవనెత్తానని ఆయన పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్‌లను గెలిపిస్తె మన ఉనికికికే ప్రమాదమని, ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలి ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రేక్షకులను నవ్వించేందుకే అలా మాట్లాడా..

హైదరాబాద్: సోషల్ మీడియాలో తనను, తన కుటుంబ సభ్యులను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సినీ నటుడు పృథ్వీరాజ్( బుధవారం సైబర్ క్రైం కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఓ నటుడిగా సినిమా ఫంక్షన్ వేదికపై చేసిన వ్యాఖ్యలతో తనను వైసీపీ సోషల్ మీడియా టార్గెట్ చేసిందన్నారు. ప్రేక్షకులను నవ్వించడానికే అలా మాట్లాడాను తప్ప ఎవరినీ ఉద్దేశించి ఆ వాఖ్యలు చేయలేదన్నారు.

%వైసీపీకి చెందిన అనిల్ సోషల్ మీడియాలో తనపై అసభ్యకరంగా పోస్టులు పెట్టి వేధించడమే కాకుండా ఇతరులతో కూడాఅసభ్యకరమైన పోస్టింగులు పెట్టిస్తున్నాడని, ఫోన్‌లో తిట్టిస్తున్నాడని పృథ్వీరాజ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో తన ఫోన్ నంబర్ పెట్టి వేధింపులకు గురిచేశారని, రోజుకు 1800 కాల్స్ వరకు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేధింపులు తాళలేక తాను ఆస్పత్రి పాలయ్యానని, ఇక ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

లైలా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చినవారిని నవ్వించడానికి సినిమా డైలాగ్ చెప్పానని, అది తప్పు అన్నట్లుగా తనను, తన కుటుంబ సభ్యులను టార్గెట్ చేసి నీచమైన పదజాలంతో సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ వ్యవహారంపై త్వరలో ఏపీ హోంమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తానన్నారు. తనను వేధించిన వారిపై రూ.కోటి పరువు నష్టం దావా వేస్తానని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటీవల పృథ్వీరాజ్



లైలా సినిమా ఈవెంట్‌లో మాట్లాడుతూ కొన్ని వ్యాఖ్యలు చేశారు.

అయితే తమ పార్టీ గురించి, అధినేత జగన్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశాడంటూ వైసీపీ అభిమానులు పృథ్వీని వేధింపులకు గురిచేస్తున్నారు. నిజానికి పృథ్వీ నివాసం గచ్చిబౌలి, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉంది. అక్కడే ఫిర్యాదు చేయాలని మొదట నగర సైబర్ క్రైం అధికారులు ఆయనకి సూచించారు. అయితే తన ఆరోగ్యం ఇంకా కుదుటపడలేదని, ఫిర్యాదు ఇక్కడే తీసుకోవాలని కోరడంతో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు.

## అలా చేస్తే ఊరుకునేది లేదు.. బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్

%కరీంనగర్: సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్పిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ మూర?త్వమని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి లేదని తేటతెల్లమైందన్నారు. కరీంగనర్‌లో బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. బీసీల్లో ముస్లింలను



చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు ద కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయమని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం తథ్యమని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుంచి ముస్లింలను తొలగించాల్సిందేనని పట్టుబట్టారు. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్నారని మండిపడ్డారు. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని చెప్పారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## ఏమౌతోంది... ఈ మనుషలకు...

ఈ భూమ్మీద అత్యంత క్రూరమైన జంతువుగా మారగలిగేది ఒక్క మనిషి మాత్రమే. రెండు కాళ్లతో పుట్టి నాలుగు కాళ్ల జంతువుగా మారేది మనిషి ఒపాతికేళ్ల కుర్రాడి నుంచి యాభై ఏళ్ల బామ్మదాకా అందరిలో విలనిజం వెర్రితలలు వేస్తోంది నేరాలకు కారణం ఏంటని.. దాని మూలాలను వెతుకుతూ వెళ్తే కనిపిస్తున్న అడ్రస్ 'ఇల్లు'. నానమ్మ కళ్లలో ఆనందం కోసం చెల్లెలి భర్తనే చంపేశారు. వయసుమళ్లిన తరువాత శాంతంగా, ప్రశాంతంగా ఉండాల్సిన నాయనమ్మే.. మనవళ్లకు పగను నూరిపోయడం వల్ల జరిగింది కాదా ఆ ఘోరం..! వంద మంది అమ్మాయిలను అనుభవించడమే లక్ష్యమట. ఆ టార్గెట్ మరిచిపోకుండా ఉండేందుకు ఏకంగా పచ్చబొట్టు పొడిపించుకున్నాడు ఛాతి మీద. హత్య చేయడానికి, అత్యాచారం చేయడానికి, కన్నవాళ్లనే చిదిమేయడానికి, కట్టుకున్నవాళ్లనే అంతమొందించడానికి.. వీటన్నింటికీ కారణాలున్నాయ్. మనిషి మృగంగా ఎప్పుడు, ఎందుకు మారతాడనడానికి కొన్ని లెక్కలున్నాయి.ఆస్తి ఇవ్వలేదని తాతను పొడిచాడు. ఒక్కసారి కాదు 73 సార్లు పొడుస్తూనే ఉన్నాడు కసిగా. తల్లి అని కూడా చూడకుండా అడ్డొచ్చిన ఆమెపైనా కత్తితో పొడిచేశాడు. మనిషిలో మానవత్వం మాయమవుతోందని చెప్పడానికి ఇదే అతిపెద్ద నిదర్శనం. అసలు.. మానవత్వం మానవత్వం అని గొంతుచించుకుంటూ అరుచుకుంటూ వెళ్తున్నాం గానీ.. కనీసం పశుత్వం అయినా మనిషిలో ఉందా అనేదే అనుమానం. భార్యను ముక్కలుముక్కలుగా నరికి, కుక్కర్‌లో ఉడికించి, ఎముకలు పొడి చేసి, చెరువులో పడేశాడట. మనసులో ఎంత పశుత్వం ఉంటే అంత పనిచేయగలడు. మానిప్యులేటర్స్ అనే పదాన్ని ఈమధ్య క్రైమ్‌లో కూడా వాడుతున్నారు. సైకాలజిస్టులు క్యాటగరైజ్ చేసిన సైకో మెంటాలిటీస్.. ఈ మానిప్యులేటర్స్. ఎలా ఉంటారంటే వీళ్లు. మాటలతోనే మత్తుజల్లుతుంటారు.ఎదుటివారిని నమ్మించగలిగినప్పుడే మోసం చేయొచ్చు. అత్యంత దారుణాలు జరిగేది కూడా నమ్మిన వాళ్ల దగ్గరే. ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఓ అమ్మాయిని.. తనపై నమ్మకం పెరిగేంతగా నటించాడు ఓ యువకుడు. ఇంట్లో ఫంక్షన్ ఉందని చెప్పి, ఆ అమ్మాయిని రప్పించాడు. ఇంట్లో ఫంక్షన్ జరగడం లేదని తెలిసినా సరే.. అక్కడే తన కాలేజ్‌లో చదువుతున్న మరో యువకుడిని చూసి ఏం కాదులే అని నమ్మిందా అభాగ్యురాలు. ఆ నమ్మకమే, అలా నమ్మడం వల్లే ఆ తరువాత నరకం చూసింది. పిలిచిన వ్యక్తి ప్లస్ ఆ తోటి విద్యార్థి.. ఇద్దరూ బయట కాపలాగా ఉంటే.. మూడో వ్యక్తి వచ్చి అత్యాచారం చేశాడు. పైగా ఆ అరుపులు బయటకు వినించకుండా సౌండ్ బాక్సులు పెట్టారట. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో జరిగిందీ దారుణం.ఆడపిల్లల జీవితాలతో మస్తాన్ సాయి ఆడుకుంటూపోయాడని చెబుతున్నారు మానసిక వైద్యులు. ప్రభాకర్ అనే సైకోమెంటాలిటీ ఉన్నవాడిని ఈ మధ్యే చూశాం. వంద మంది అమ్మాయిలే టార్గెట్ అట. ఎంత మానిప్యులేటర్ కాకపోతే.. అంతమందిని లక్ష్యంగా పెట్టుకుంటాడు. మాటలు, మంచితనాన్ని అడ్డుపెట్టి ఎంతమంది అమ్మాయిలను నమ్మించి మోసం చేసి ఉంటాడు. మీర్‌పేటలో భార్యను కిరాతకంగా చంపిన గురుమూర్తినే చూడండి. ఆ చుట్టుపక్కల ఎవరిని అడిగినా సరే.. 'అరె.. అతను చాలా మంచివాడే, ఇలా ఎలా చేశాడు, అసలు అంత దారుణమైన పని చేస్తాడని ఊహించనే లేదు' అనే చెప్పారంతా. హీ ఈజ్ ఆల్సో ఏ వెరీ గుడ్ మానిప్యులేటర్.ఇదనే కాదు.. చిన్న పిల్లలపై, మైనర్లపై అఘాయిత్యాలు చేసేది అలా నమ్మించే వాళ్లే. అన్న కదా, అక్కా అని పిలిచాడు కదా, బాబాయ్, పెదనాన్న, తాతే కదా అని నమ్మకంతో వెళ్లినందుకు ఎంతమంది ఆడపిల్లలు బలైపోతున్నారో. ఆ పశుప్రవృత్తికి కారణం.. 'విషయం బయటకు తెలిస్తే తమ పరువే పోతుందని స్వయంగా తల్లిదండ్రులే భయపడడం'. కామాంధుల బలం కూడా అదే. బయటకు చెప్పుకోలేరు అనే అస్త్రాన్ని ప్రయోగించి.. అయినవాళ్లనే, వావివరసలు మరిచి ప్రవర్తిస్తుంటారు. కొన్ని గణాంకాలు కూడా ఉన్నాయ్. ఎన్సీఆర్బీ-2016 రిపోర్ట్ ప్రకారం మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార కేసుల్లో.. 94 శాతం దోషులు ఆ కుటుంబానికి బాగా తెలిసిన వాళ్లు, దగ్గర వాళ్లే. ఆ దోషులలో 29 శాతం మంది ఇరుగుపొరుగు వాళు, 27 శాతం పెళ్లి చేసుకుంటామని హామీ ఇచ్చిన వాళ్లు, 6 శాతం బంధువులు, మిగతా 30 శాతం ఆ కుటుంబానికి చాలా దగ్గరగా ఉండేవాళ్లు. సో, ఒక్కోసారి నమ్మకమే ప్రమాదకరం. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఇద్దరు పసిపిల్లలను కొట్టిన తీరు చూసి.. వైద్యం చేసిన డాక్టర్లే కన్నీళు పెట్టుకున్నారు. అంతలా కొట్టడానికి మనసెలా వచ్చిందని. పిల్లల్ని అలా కొట్టడానికి కారణం ఏంటో తెలుసా. వివాహేతర సంబంధం. తన వ్యవహారానికి పిల్లలు అడ్డొస్తున్నారని ఫోన్ ఛార్జర్ వైర్‌తో కొడుతుంటే.. చర్మం చిరిగిపోయి, రక్తం బయటకు చిమ్మింది. అక్కడితో ఆగలేదు. ఆ గాయాలపై కారం పూశారట. 9 ఏళ్ల బాలుడు అనుభవించిన టార్చర్ వింటే ఎవరికైనా కన్నీళ్లొస్తాయ్. ఆ బాలుడి చెల్లెలు.. వయసు ఐదేళుంటాయి.. ఆ చిన్నారిని కూడా వాతలు తేలేలా కొట్టాడు. ఆ అడ్డమైన సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారన్న కోపంతో చేసిన దుర్మార్గం ఇది.జాతివైరాన్ని మరిచిన జంతువులు' అని ఒక్కోసారి కొన్ని వీడియోలు చూస్తుంటాం. లేడిపిల్ల దగ్గరకు వచ్చినా సరే పులి ఏమీ చేయకుండా దాన్ని నాకుతూ ఉంటుంది ఆప్యాయంగా. అలాంటిది కడుపున పుట్టిన వారినే దయాదాక్షిణ్యాలు లేకుండా ప్రవర్తిస్తున్న తల్లిదండ్రులున్నారు. 14 ఏళ్ల కొడుకుపై పిడిగుద్దులు కురిపించాడో తండ్రి. ఛాతిపై తట్టుకోలేనంత తీవ్రతతో పిడికిలి బిగించి మరీ బాదాడు. అంత దెబ్బ తగిలితే పిల్లాడు ఉంటాడా. అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇంత దారుణంగా ప్రవర్తించడానికి కారణం.. తన కొడుకు రాత్రి 8 అయినా ఇంటికి రాకపోవడం. 'నాన్నా స్కూల్లో ఫేర్‌వెల్ పార్టీ జరిగింది..

# హైవోల్టేజ్‌కు ఏపీ పాలిటిక్స్

విజయవాడ, ఫిబ్రవరి 12,

ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సెషన్ ప్రారంభం కానుంది. సభాసమరం స్టార్ట్ కాకముందే ఇంతలోపే ఏపీ పాలిటిక్స్ హైవోల్టేజ్‌కు చేరుకుంటున్నాయి. మాజీ సీఎం జగన్ చుట్టే వ్యవహారం తిరుగుతోంది. వైసీపీకి పదకొండు సీట్లే ఉన్నాయ్..ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని కూటమి సర్కార్ అంటోంది. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళ్తామని వైసీపీ డిమాండ్ చేస్తోంది.ఈ పరిస్థితుల్లో ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మీడియా ముందుకు వచ్చి..పెద్ద బాంబే పేల్చారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని చెప్తూనే..సభకు రాకపోతే వేటేనని కరాఖండిగా చెప్పేశారు. 60 రోజులు సభకు రాకపోతే ఆటోమేటిక్‌గా సభ్యత్వం రద్దు అవుతుందని..అది రూల్స్ బుక్‌లోనే ఉందని గుర్తు చేస్తున్నారు. దీంతో మరోసారి హీటెక్కాయి ఏపీ పాలిటిక్స్.గత ఏడాది జూన్ తర్వాత జరిగిన ఏపీ అసెంబ్లీలో అధికార పక్షమే ఉంది. విపక్ష వైసీపీ అయితే సభకు వెళ్లడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కోరుతోంది. కానీ అది అయ్యే పని కాదని రూల్స్‌ను ప్రస్తావిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ నేపథ్యంలో ఏకంగా 15రోజుల పాటు జరగబోతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ హాజరు అవుతుందా అన్నది ఆసక్తిని పెంచుతోంది.అసెంబ్లీకి రాకపోతే అనర్హత వేటు అని ఒక పక్కన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్పష్టం చేశారు. దాంతో వైసీపీ సభకు అటెండ్ కాక తప్పదా అన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీలో కూటమి పార్టీలకే 164 సీట్లు ఉన్నాయి. వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. దాంతో పాటు విపక్ష హోదా ఇవ్వరు కాబట్టి జగన్‌తో పాటు అంతా సాధారణ ఎమ్మెల్యేలుగానే ఉంటారు.సాధారణ ఎమ్మెల్యేగా ఉంటే తనకు ఇచ్చే సమయం కూడా తక్కువగా ఉంటుందని అంటున్నారు జగన్. విపక్ష నేతగా ఉంటే కచ్చితంగా మైక్ దక్కుతుందని భావిస్తున్నారు. అపోజిషన్ హోదా ఉంటే సీఎం కానీ మంత్రులు కానీ మాట్లాడిన తర్వాత కౌంటర్ చేయడానికి వీలు ఉంటుంది. కానీ ఈసారి జగన్ సభకు వస్తే ఒక సాధారణ సభ్యుడికి ఇచ్చినట్లే అతి తక్కువ సమయం దక్కనుంది.ప్రతిపక్ష హోదా లేకపోతే మాట్లాడేందుకు ఎక్కువ టైమ్ ఇవ్వరని..సభకు రాకుండా ఉంటే అనర్హత వేటు వెంటాడుతోంది. కూటమి ప్రభుత్వం పెద్ద వ్యూహంతోనే ఈ బడ్జెట్ సమావేశాలకు వెళ్తుందనే ప్రచారం జరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న సాకు చూపి వైసీపీ సభకు అటెండ్ కాకపోతే..11 మంది ఎమ్మెల్యేల మీద వేటు వేసే అంశాన్ని పరిశీలిస్తుందట. అందులో భాగంగానే స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మీడియా ముందుకు వచ్చి మరీ చెప్పేశారని అంటున్నారు. ఒకవేళ చర్యలు తీసుకుంటే కూడా స్పీకర్ నిర్ణయాన్ని కోర్టులు కూడా తప్పు పట్టే అవకాశాలు ఉండవని లెక్కలు వేసుకుంటున్నారట.సిచ్యువేషన్ చూస్తుంటే బాల్ ఇప్పుడు వైసీపీ కోర్టులోనే ఉన్నట్లు కనిపిస్తోంది. వైసీపీ సభ్యులు సభకు అటెండ్ కాకపోతే ఏదో ఒక డెసిషన్ తీసుకోవాలని కూటమి సర్కార్ భావిస్తోందట. ఆ విషయం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మాటల్లో స్పష్టంగా అర్థమవుతోంది. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలకు వెళ్లబోనని ఇప్పటికే చెప్పేశారు వైసీపీ అధినేత జగన్. ఈ నెల 12న పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అవుతారని..ఆ మీటింగ్‌లో అసెంబ్లీకి హాజరు కావాలా వద్ద అన్న దానిపై ఫైనల్ డెసిషన్ తీసుకుంటారని అంటున్నారు.అయితే చాలామంది వైసీపీ నేతలు మాత్రం శాసనసభా సమావేశాలకు వెళ్లడమే బెటరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారట. ఇచ్చిన టైమ్‌లోనే అధికార పక్షాన్ని ఇరకాటంలో పెట్టేలా సబ్జెక్ట్ ప్రిపేర్ చేసుకుని వెళ్లాలని సూచిస్తున్నారట. ఒకవేళ సభలో మాట్లాడే టైమ్ ఇవ్వకపోతే వాకౌట్ చేసి ప్రెస్‌మీట్ పెట్టే అవకాశం ఉండనే ఉందని గుర్తు చేస్తున్నారట. జగన్ అసెంబ్లీకి హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ కంటిన్యూ అవుతోంది. అయితే 11మందిలో ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలు అయిన కొందరు వైసీపీ సభ్యులు..తమ నియోజకవర్గ సమస్యలను చెప్పుకోవాలని ఆశ పడుతున్నారు. అధ్యక్షా అని సభలో తన గళం వినిపించాలని అనుకుంటున్నారట. దాంతో జగన్ మనసు మార్చుకుని అసెంబ్లీ హాజరవుతారా.? లేక ఏమైనా చేసుకోనీ అని ప్రతిపక్ష హోదా డిమాండ్‌కే కట్టుబడి ఉంటారా అన్నదే చర్చగా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# వాట్సాప్ లో టికెట్ పొందే విధానం

అందుబాటులోకి 150 సేవలు మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించింది. 150కిపైగా సేవలు ఇక్కడ నుంచి ప్రజలు పొందవచ్చని పేర్కొంది. బస్ టికెట్లు మొదలు కొని క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికేట్, దేవాలయాల దర్శనాలు ఇలా 161 సేవలు లభిస్తాయి. కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్ద నుంచి ఒక్క క్లిక్‌తో చాలా సేవలు లభించనున్నాయి. .ఇక్కడ క్యాస్ట్ సర్టిఫికెట్ పొందాలనుకునే వాళ్లు రెండు విషయాలు తెలుసుకోవాలి. ఓ ఏడాదిలో ఒకసారైనా ఈ క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకున్న వాళ్లు మాత్రమే ఈ వాట్సాప్‌లో క్యాస్ట్ సర్టిఫికేట్ తీసుకోగలరు. అలా తీసుకోని వాళ్లు మాత్రం ఒకసారి నేరుగా వెళ్లి క్యాస్ట్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు క్యాస్ట్ సర్టిఫికేట్ పొందగలుగుతారు. మీరు 9552300009 నెంబర్‌ను సేవ్ చేసి పెట్టుకోండి. ఆ తర్వాత వాట్సాప్‌లోకి వెళ్లి ఆ నెంబర్‌కు మెసేజ్ పంపించాల్సి ఉంటుంది. హాయ్ అని పంపించాలి. సర్వర్ బిజీని బట్టి మీకు రిప్లై వస్తుంది. సర్వర్ బిజీగా ఉంటే లేట్‌గా రిప్లై వస్తుంది. లేకుంటే త్వరగా రిప్లై వస్తుంది. రిప్లై వచ్చిన తర్వాత సేవలను అన్వేషించండి అని వస్తుంది. ఆ సేవలను అన్వేషించండి బటన్‌పై క్లిక్ చేస్తే మెయిన్ మెనూలోకి వెళ్తారు. అక్కడ మీరు ఏ కేటగిరిలో సేవలు కావాలనుకుంటున్నారో ఆ విభాగం పై క్లిక్ చేయాలి. మీకు కావాల్సింది క్యాస్ట్ సర్టిఫికేట్ కాబట్టి రెవెన్యూ విభాగంపై క్లిక్ చేయాలి. రెవెన్యూ విభాగంపై క్లిక్ చేస్తే అందులో లభించే సేవల జాబితా మీకు కనిపిస్తుంది. అందులో 13 రకాల సేవలు ఉంటాయి. ఆ సేవల విభాగంలో మీకు క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం ప్రత్యేకంగా ఏం కాలమ్ కనిపించదు. కానీ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ జారీ అనే విభాగం ఉంటుంది. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ జారీ విభాగంపై క్లిక్ చేస్తే ఆధార్ కార్డు ఎంట్రీ చేసేందుకు కాలమ్ కనిపిస్తుంది. మీ ఆధార్ కార్డు ఎంట్రీ చేయాల్సి ఉంటుంది. మీరు ఎంట్రీ చేసిన ఆధార్ కార్డు మీదా కాదా అని చెక్ చేసేందుకు ఓటీపీ కూడా వస్తుంది. అలా వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై క్లిక్ చేయాలి. ఒకసారి ఆధార్ వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత మీ తండ్రి, భర్త పేరు, మతం, విద్యార్హతలు, వైవాహిక స్థితి, మెయిల్ ఐడి అడుగుతుంది. ఇక్కడ మెయిల్ ఐడీ అనేది ఆప్షనల్. ఉంటే ఇవ్వొచ్చు లేకుంటే లేదు. ఈ వివరాలు నిర్ధారించుకోమని అడుగుతుంది. ప్రభుత్వం వద్ద ఉన్న వివరాలతో మ్యాచ్ అయితే మీరు తర్వాత దశకు తీసుకెళ్తుంది. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులతో మీ వివరాలు మ్యాచ్ కాకుంటే మాత్రం అక్కడితో సేవలు ముగిసిపోతాయి. అంటే మీరు నేరుగా వెళ్లి సర్టిఫికెట్ తీసుకోవాలని సూచిస్తుంది. ఒకసారి వివరాలు పూర్తిగా ఇచ్చిన తర్వాత సమర్పించండి అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అలా క్లిక్ చేసిన తర్వాత వాట్సాప్ ద్వారా వాళ్లకు మెసేజ్ వెళ్తుంది. కాసేపు ఆగిన తర్వాత అక్కడి నుంచి రిప్లై వస్తుంది. అందులో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేస్తే మీ వివరాలతో ఓ పేజీ వస్తుంది. అందులో ప్రస్తుతం మీరు ఉన్న అడ్రెస్, పర్మినెంట్ అడ్రెస్ ఒకటై ఉంటే అక్కడ ఉండే ఓ ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. లేదంటే ప్రజెంట్ అడ్రెస్ కింద క్లిక్ చేసి అడ్రెస్ రాయాల్సి ఉంటుంది. ఇన్ని వివరాలు ఇచ్చిన తర్వాత కొనసాగించండీ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. వెంటనే మీకు ఓ నెంబర్ కేటాయిస్తున్నట్లు వస్తుంది. గతంలో మీకు సర్టిఫికెట్ వచ్చి ఉంటే దాన్ని మీరు ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అలా ఎంటర్ చేసిన తర్వాత శాశ్వత చిరునామా లేకుంటే తాత్కాలిక చిరునామా అని అడుగుతుంది. అందులో ఏది కావాలంటే దాన్ని మీరు క్లిక్ చేస్తే మీ ఊరి పేరు ఇతర వివరాలు కనిపిస్తాయి. అక్కడ ముందుగా మీరు ఊరి పేరు సెలెక్ట్ చేసుకోవాలి. ఆ తర్వాత మీరు రెండోసారి ఎందుకు అప్లై చేస్తున్నారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి రిలేటెడ్‌గా నాలుగు ఆప్షన్స్ ఉంటాయి. స్కూల్, కాలేజీలో అడ్మిషన్ కోసమా లేదా. ఉపాధి కోసమా, ఏవైనా స్కీమ్స్ కోసమా, రుణాల కోసమా, లేదా పేరు దిద్దుబాటు కోసమా అని చెప్పాల్సి ఉంటుంది. అలా క్లిక్ చేసిన తర్వాత ముందుకెళ్లండి అనే ఆప్షన్‌పై నొక్కితే అప్లికెంట్ పూర్తి వివరాలు వస్తాయి. అప్లై చేసిన వ్యక్తి ఎవరు, వయసు, తండ్రి పేరు, ఊరు, ఎప్పుడు అప్లై చేశారు. ఎప్పుడు అప్రూవ్ అయింది. ఇలా అన్ని వివరాలు వస్తాయి. ఆ తర్వాత చివరిగా ఉన్న రెండు ఆప్షన్స్‌పై క్లిక్ చేసి సమర్పించండి అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేయాలి. వెంటనే రెవెన్యూ అధికారులకు మీ రిక్వెస్ట్ వెళ్తుంది. ఇంతలో మీకు గతంలో ఇచ్చిన క్యాస్ట్ సర్టిఫికేట్, ఆధార్ కార్డును స్కాన్ చేసి పీడీఎఫ్ రెడీ చేసుకోవాలి. ఇది 1 ఎంబీ లోపు సైజు ఉండాలి. ఆ వివరాలు పంపాలని మెసేజ్ వచ్చిన వెంటనే ఈ రెండూ ఒకే ఫైల్‌లో వాట్సాప్ ద్వారానే పంపించాల్సి ఉంటుంది. ఆ వివరాలు కరెక్ట్ అయితే 40 రూపాయలు చెల్లించాలని చూపిస్తుంది. క్యాస్ట్ సర్టిఫికెట్ మరోసారి జారీ చేస్తున్నందుకు ఈ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ డబ్బులను కూడా అక్కడే చెల్లించవచ్చు. చెల్లించు అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి పేమెంట్ చేయాల్సి ఉంటుంది. పేమెంట్ విజయవంతమైనట్టు కూడా మెసేజ్ వస్తుంది. వచ్చిన వెంటనే సర్టిఫికెట్ వస్తుంది. దాన్ని డౌన్‌లోడ్ చేసుకొని వాడుకోవచ్చు. అందులో ఉండే క్యూఆర్ కోడ్ ద్వారా కూడా మీరు వాడుకోవచ్చు.క్యాస్ట్ సర్టిఫికేట్‌తోపాటు రెసిడెన్స్, పుట్టిన తేదీ రిలేటెడ్ వివరాలు కూడా ఉంటాయి. అందుకే మూడు విషయాలు ఇంటిగ్రేట్ అయ్యి ఉంటాయి కాబట్టి దీన్ని ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ అంటారు. ఇదే క్యాస్ట్ సర్టిఫికేట్‌గా కూడా చెల్లుబాటు అవుతుంది.



# తిరుమలలో రెడీ అవుతున్న ఫైవ్ స్టార్ హోటల్

తిరుమల, ఫిబ్రవరి 13

ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో త్వరలోనే స్టార్ హోటల్ కొలువు దీరనుంది. తిరుపతిలోని ఎస్వీ జూ పార్క్ సమీపంలో ఒబెరాయ్ గ్రూప్ సెవెన్ స్టార్ లగ్జరీ రిసార్ట్ నిర్మించనుంది. తిరుపతిలో ఒబెరాయ్ గ్రూప్ సెవెన్ స్టార్ హోటల్ నిర్మాణానికి మూడేళ్ల క్రితం అడుగులు పడ్డాయి. అయితే వివిధ కారణాలతో ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయితే ఎట్టకేలకు మూడేళ్ల తర్వాత ఒబెరాయ్ సెవెన్ స్టార్ హోటల్ నిర్మాణానికి అడ్డంకులు తొలిగిపోయాయి. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది.తిరుపతిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో 2021లో అప్పటి వైసీపీ సర్కారు హయాంలో ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఆ నిర్ణయం ప్రకారం.. ఒబెరాయ్ గ్రూప్‌కు చెందిన మెస్సర్స్ ముంతాజ్ హోటల్స్ లిమిటెడ్.. తిరుపతిలో లగ్జరీ రిసార్ట్ నిర్మించనుంది. ఇది పూర్తి అయితే రాయలసీమలోనే తొలి సెవెన్ స్టార్ హోటల్‌గా నిలవనుంది. మూడేళ్ల క్రితం ఈ ప్రాజెక్టును ప్రకటించినప్పటికీ అనేక కారణాలతో ఆగిపోయింది. అయితే ఏపీ ప్రభుత్వం చొరవతో తిరిగి పనులు మొదలయ్యాయి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు కూడా తాజాగా మంజూరయ్యాయి. ఏడాదిన్నర కాలంలో నిర్మాణాలు పూర్తిచేసేలా పనులు ప్రారంభించారు.ఒబెరాయ్ గ్రూప్ హోటల్ నిర్మాణానికి తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలో 20 ఎకరాలను వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. ఈ స్థలాన్ని 66 ఏళ్ల లీజుకు కేటాయిస్తూ 2022లో జీవో జారీ అయ్యింది. 2023 జులైలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన కూడా చేశారు. అయితే రిసార్ట్ నిర్మాణ పనులు మాత్రం మొదలెట్టలేదు.మరోవైపు తిరుమల కొండ కింద ఇలాంటి రిసార్ట్ వద్దంటూ హిందూ సంఘాలు ఆందోళనలు కూడా చేపట్టాయి. అలాగే పేరుపైనా అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఒబెరాయ్ సంస్థ ముంతాజ్ పేరుతో ఉన్న బోర్డు తొలగించి ట్రైడెంట్ గ్రూప్ అనే బోర్డు పెట్టింది. తాజాగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ నుంచి అనుమతులు కూడా రావటంతో.. ఒబెరాయ్ గ్రూప్ రిసార్ట్ నిర్మాణ పనులు మొదలెట్టింది. ఏడాదిన్నర కాలంలో నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో పనులు జరుపుతున్నారు

# వాట్సాప్ తో ఇంద్రకీలాద్రి సేవలు

విజయవాడ, ఫిబ్రవరి 12,

వాట్సాప్ ద్వారా ఇంద్రకీలాద్రి సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం పౌర సేవలు సులభముగా పొందడానికి '95523 00009 అనే వాట్సాప్ నెంబర్ ను ప్రవేశ పెట్టింది. ఇందులో భాగంగా దేవాదాయ శాఖ ఏపీలో రెండో ప్రధాన దేవాలయం అయిన విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దర్శనాలు, సేవలు బుక్ చేసుకోడానికి, విరాళము అందించడాన్ని సులభతరం చేసింది. ప్రతి ఒక్కరూ సులభంగా అర్థం చేసుకునేలా 9552300009 వాట్సాప్ నెంబర్ కు 'హై' అని వాట్సప్ లో మెసేజి చేయడం ద్వారా సేవలు అందుకోవచ్చునని ఆలయ ఈవో కె.రామచంద్ర మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం.

# వీఐపీ వాహనాల కోసం 10 కోట్లా

విజయవాడ, ఫిబ్రవరి 13

ఏపీలో పర్యటించే విఐపిల కోసం ఈ వాహనాలను వినియోగించనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పర్యాటక ప్రాంతాలు, తిరుమల వంటి పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటుగా వ్యాపార, రాజకీయ కారణాలతో పలువురు వీఐపీలు రాష్ట్రానికి వస్తుంటారు.అసలే ఖాళీ ఖజానా అంటున్నారు చంద్రబాబు. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అక్కడ డబ్బులు లేవని చెబుతున్నారు. కానీ ప్రముఖ భద్రత కోసం 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందుకుగాను 10 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలు కోసం ఏపీ హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. పది టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ వాహనాలుగా మార్చాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ వాహనాలు రాష్ట్రంలోని ముఖ్యులతో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వీఐపీల కోసం ఉపయోగించనుంది. ఈ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలకు కొనుగోలు కోసం ఏపీ సర్కార్ రూ. 9.20 కోట్లు ఖర్చు చేయనుంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పాత వాహనాలనే వినియోగిస్తూ వస్తోంది. ఇప్పుడు కొత్తగా వాహనాలను సమకూర్చుకోనుండడం విశేషం.ఏపీలో పర్యటించే విఐపిల కోసం ఈ వాహనాలను వినియోగించనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పర్యాటక ప్రాంతాలు, తిరుమల వంటి పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటుగా వ్యాపార, రాజకీయ కారణాలతో పలువురు వీఐపీలు రాష్ట్రానికి వస్తుంటారు. అలాగే ఏపీ ప్రభుత్వం పెట్టుబడుల ఆకర్షణ మీద ఫోకస్ పెట్టిన తరుణంలో వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తరచూ పర్యటిస్తుంటారు. అందుకే ఏపీలోని ప్రముఖులతో పాటు రాష్ట్రానికి వచ్చే ముఖ్యులకు రక్షణగా ఉంటాయనే ఉద్దేశంతో కొత్తగా బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఇప్పటికే ఉన్న వాహనాలకు అదనంగా ఇవి అందుబాటులోకి రానున్నాయి. కొత్త వాహనాలు కాబట్టి.. సరికొత్త హంగులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టుగా తెలుస్తోంది.అయితే గతంలో వైసీపీ సర్కార్ వాహనాలను ఇదే మాదిరిగా కొనుగోలు చేసింది ఆ సమయంలో టిడిపి చేసిన విమర్శలు అన్ని ఇన్ని కావు. రాష్ట్రంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అప్పట్లో ఆరోపణలు చేసింది టిడిపి. అయితే ఇప్పుడు సెక్యూరిటీ వాహనాలు ఉన్నా.. అదనంగా కొనుగోలు చేస్తుండడం విశేషం. అయితే 8 నెలల కిందట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్భాటాలకు దూరంగా ఉండాలని భావించింది. ఇదే నిర్ణయాన్ని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు వర్తింపజేసింది. కానీ ఇప్పుడు ఏకంగా ప్రముఖుల పేరుతో దాదాపు పది కోట్ల రూపాయలు కేవలం వాహనాలకే ఖర్చు చేస్తుండడం విశేషం.

చాలావరకు ఆర్భాటాలకు దూరంగా ఉన్నట్లు కూటమి ప్రజాప్రతినిధులు చెబుతున్నారు.

# చిన్నారులతో కలిసి డిన్నర్ చేసిన మంత్రి సీతక్క

హైదరాబాద్ ఫిబ్రవరి 13

సంపాదించిన సంపాదనలో కొంత సమాజ శ్రేయస్సుకోసం వినియోగించాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. చిన్నప్పుడే పిల్లల్లో సేవ భావం పెంపొందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. చిన్ననాటి ఉంటే పిల్లల్లో పెద్దలపట్ల సమాజం పట్ల ఎలా నడుచుకోవాలి నేర్పించాలని హితవు పలికారు. హైదరాబాదు జూబ్లీహిల్స్ లోనిఏఎస్ఎఫ్ బిబిక్యూ ఒ గ్రిల్ రెస్టారెంట్ లో ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ఆమె కాసేపు సరదాగా గడిపారు. వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో చిన్నారులతో పాటు మంత్రి పాలుపంచుకొని వారిలో ఆనందాన్ని నింపారు. సామాజిక బాధ్యతగా చిన్నారులకు మంచి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సంస్థ నిర్వాహకులు కాడ అఖిల్ ఒ ఆరిఫ్ అలీ అన్నారు. చిన్నారుల్లో ఆనందం నింపడమే వన్ ఈవెనింగ్ ఆఫ్ టుగెదర్ అండ్ జాయ్ కార్యక్రమం పేర్కొన్నారు. ఎన్జీవో చెందిన 70 మంది చిన్నారులకు ఆహార అందించడం ఆనందంగా ఉందన్నారు

# గ్రేటర్ లో బీజేపీ, బీఆర్ఎస్ ములాఖత్

హైదరాబాద్, ఫిబ్రవరి 13

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పాలకమండలి పదవికాలం నాలుగేళ్లు పూర్తయింది. దీంతో మేయర్, డిప్యూటీ మేయర్ మీద అవిశ్వాస తీర్మానం తెరమీదకు వచ్చింది. దీంతో జీహెచ్ఎంసీ రాజకీయాలు వేడెక్కాయి. ఒకవైపు స్టాండింగ్ కమిటీ ఎన్నికలు, మరోవైపు అవిశ్వాస తీర్మానం వ్యవహారంతో రాజకీయపార్టీల వ్యవహారం కొత్త చర్చకు దారితీసింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి విజయ సాధించి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతలపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్లాన్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆ రెండు పార్టీలు తమ కార్పొరేటర్లకు దిశా నిర్ధేశం చేస్తు?న్నాయి.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఇటీవల కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అవిశ్వాసంపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై చర్చించారు. మరోవైపు బుధవారం నగర కార్పొరేట్లతో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సమావేశం కానున్నారు. స్టాడింగ్ కమిటీలో పోటీ, మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం పై బీఆర్ఎన్ కార్పొరేటర్లతో తలసాని చర్చించనున్నట్లు తెలుస్తోంది. కాగా మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతామని తలసాని గతంలోనే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అవిశ్వాసంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక బీజేపీ కార్పొరేటర్లతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. స్టాండింగ్ కమిటీలో పోటీ చేసే అంశంతో పాటు అవిశ్వాసంపై చర్చించారు. అయితే బీఆర్ఎస్ అవిశ్వాసం పెడితే తాము తీర్మానం పెట్టి తీరుతామని బీజేపీ కార్పొరేటర్లు అంటున్నారు. దీంతో ఈ రెండు పార్టీలు అవిశ్వాసం విషయంలో చేతులు కలిపే అవకాశం లేకపోలేదన్న చర్చ సాగుతోంది. మరోవైపు ఆవిశ్వాసాన్ని ఎదుర్కొడానికి కాంగ్రెస్ సిద్ధమవుతోంది. గురువారం రోజు నగర్ ఇన్‌చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు సమావేశమై అవిశ్వాసాన్ని ఎదుర్కొనే అంశాన్ని చర్చించనున్నారు.ఇదిలా ఉంటే, స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నలుగురు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, అడ్డగుట్ట కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ నుంచి హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, రామచంద్రాపురం కాంగ్రెస్ కార్పొరేటర్ పుష్ప నామినేషన్లు దాఖలు చేశారు.జీహెచ్ఎంసీ రిటర్నింగ్ అధికారికి కార్పొరేటర్లు తమ నామినేషన్ పత్రాలను అందించారు. ఈ నెల 17 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. నాలుగేళ్లుగా తమకు స్టాండింగ్ కమిటీలో చోటు లేదని.. ఈసారి తప్పకుండా గెలుస్తామని కాంగ్రెస్ కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బీజేపీ కార్పొరేటర్లు కూడా స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. అయితే, పార్టీలకు అతీతంగా బీజేపీ కార్పొరేటర్లు కూడా మాకు ఓటేస్తారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు దీమా వ్యక్తం చేస్తున్నారు.

# సొంత భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్

## - ఏవో కల్లూరి చంద్ర మోహన్ రెడ్డి

బద్వేలు బద్వేలు మండలం లోని కొంగలవీడు రైతు సేవా కేంద్రంలో , సొంత పొలం కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు కొరకు రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని తెలియచేయడం జరిగినది .రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే అన్ని పథకాలను పొందాలి అంటే రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసి చేసుకొని లబ్ది పొందాలి అన్నారు.

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం లబ్ది పొందాలి అంటే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొని విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి అన్నారు.సొంత భూమి కలిగిన ప్రతి రైతు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. రైతుకు ఎన్ని గ్రామాల్లో పొలం ఉన్న ఎక్కడో, ఒక చోట మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకుంటే సరిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చీడ పీడలను పైన రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు

# వీఐపీ వాహనాల కోసం 10 కోట్లా

విజయవాడ, ఫిబ్రవరి 13 (

ఏపీలో పర్యటించే విఐపిల కోసం ఈ వాహనాలను వినియోగించనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పర్యాటక ప్రాంతాలు, తిరుమల వంటి పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటుగా వ్యాపార, రాజకీయ కారణాలతో పలువురు వీఐపీలు రాష్ట్రానికి వస్తుంటారు.అసలే ఖాళీ ఖజానా అంటున్నారు చంద్రబాబు. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అక్కడ డబ్బులు లేవని చెబుతున్నారు. కానీ ప్రముఖ భద్రత కోసం 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందుకుగాను 10 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలు కోసం ఏపీ హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. పది టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ వాహనాలుగా మార్చాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ వాహనాలు రాష్ట్రంలోని ముఖ్యులతో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వీఐపీల కోసం ఉపయోగించనుంది. ఈ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలకు కొనుగోలు కోసం ఏపీ సర్కార్ రూ. 9.20 కోట్లు ఖర్చు చేయనుంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పాత వాహనాలనే వినియోగిస్తూ వస్తోంది. ఇప్పుడు కొత్తగా వాహనాలను సమకూర్చుకోనుండడం విశేషం.ఏపీలో పర్యటించే విఐపిల కోసం ఈ వాహనాలను వినియోగించనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పర్యాటక ప్రాంతాలు, తిరుమల వంటి పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటుగా వ్యాపార, రాజకీయ కారణాలతో పలువురు వీఐపీలు రాష్ట్రానికి వస్తుంటారు. అలాగే ఏపీ ప్రభుత్వం పెట్టుబడుల ఆకర్షణ మీద ఫోకస్ పెట్టిన తరుణంలో వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తరచూ పర్యటిస్తుంటారు. అందుకే ఏపీలోని ప్రముఖులతో పాటు రాష్ట్రానికి వచ్చే ముఖ్యులకు రక్షణగా ఉంటాయనే ఉద్దేశంతో కొత్తగా బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఇప్పటికే ఉన్న వాహనాలకు అదనంగా ఇవి అందుబాటులోకి రానున్నాయి. కొత్త వాహనాలు కాబట్టి.. సరికొత్త హంగులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టుగా తెలుస్తోంది.అయితే గతంలో వైసీపీ సర్కార్ వాహనాలను ఇదే మాదిరిగా కొనుగోలు చేసింది ఆ సమయంలో టిడిపి చేసిన విమర్శలు అన్ని ఇన్ని కావు. రాష్ట్రంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అప్పట్లో ఆరోపణలు చేసింది టిడిపి. అయితే ఇప్పుడు సెక్యూరిటీ వాహనాలు ఉన్నా.. అదనంగా కొనుగోలు చేస్తుండడం విశేషం. అయితే 8 నెలల కిందట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్భాటాలకు దూరంగా ఉండాలని భావించింది. ఇదే నిర్ణయాన్ని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు వర్తింపజేసింది. కానీ ఇప్పుడు ఏకంగా ప్రముఖుల పేరుతో దాదాపు పది కోట్ల రూపాయలు కేవలం వాహనాలకే ఖర్చు చేస్తుండడం విశేషం.

చాలావరకు ఆర్భాటాలకు దూరంగా ఉన్నట్లు కూటమి ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు వీరిద్దరికీ ప్రత్యేక ప్రోటోకాల్ ప్రకారం సెక్యూరిటీ కల్పిస్తున్నారు. మిగతా 23 మంది మంత్రులకు సైతం హై సెక్యూరిటీ ఉంది. అయితే ఇప్పుడు ప్రముఖుల పేరుతో ఈ కొత్తగా వాహనాలను సమకూర్చుకుంటున్నారు. అయితే ప్రభుత్వ అవసరాల కోసం అని చెబుతున్నారు. అయితే ఇవి రాష్ట్రానికి వచ్చే ప్రముఖుల కోసం అని చెప్పుకొస్తున్నారు. దీనిపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. అప్పట్లో వైసీపీ సర్కార్ వాహనాలను కొనుగోలు చేస్తే సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థులు ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా అదే మాదిరిగా ప్రత్యర్థులు ప్రచార అస్త్రంగా మార్చుకునే అవకాశం కనిపిస్తోంది



# బీటలు వారుతున్న పులివెందుల మున్సిపల్ కౌన్సిల్

బద్వేలు ఫిబ్రవరి 13 (

వైయస్ కుటుంబానికి పులివెందుల కంచుకోట అని చెప్పడంలో అతిశయోక్తి లేదు ఎందుకంటే దశాబ్దాల కాలం నుంచి వైఎస్ కుటుంబానికి పులివెందుల ప్రజలు అంతగా ఆదరిస్తున్నారు. ఓటమి ఎరుగని కుటుంబంగా పులివెందుల ఎమ్మెల్యే సీటుతో పాటు ,మున్సిపాలిటీని వైఎస్ కుటుంబం కైవసం చేసుకుంటూ వస్తుంది . అయితే ఆ కోటకు నేడు బీటలు వారుతున్నాయి అనడంలో కూడా అతిశక్తి లేదని పలువురు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే ధ్యేయంగా పులివెందుల టిడిపి నాయకులు పావులు కదుపుతున్నారు .చాప కింద నీరుల ఒక్కొక్కరిని టిడిపిలో చేర్చుకుంటూ కౌన్సిలర్లను తమ దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఇదే కోవలో మరో 15 మంది కౌన్సిలర్లు టిడిపిలో చేరుతున్నారన్న వార్తలు పట్టణంలో దావనంలా వ్యాపించాయి. ఇప్పటికే పులివెందుల టిడిపి నాయకులకు కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని ఒకరిని మించి మరొకరు టిడిపిలో చేరేందుకు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నట్టు కూడా సమాచారం అయితే కౌన్సిలర్లను కాపాడుకోవడం కోసం వైఎస్ఆర్సిపి నాయకులు కూడా తీవ్ర ప్రయత్నాలను చేస్తున్నట్లు సమాచారం. కౌన్సిలర్లు తమ చేతి నుంచి జారిపోకుండా మున్సిపాలిటీ కూడా జారిపోతే వైయస్ కుటుంబ ప్రాబల్యం తగ్గుతుందన్న అనుమానంతో మున్సిపాలిటీని టిడిపి చేతికి వెళ్లకుండా చేయడమే ధ్యేయంగా వైసిపి నాయకులు కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం . అయితే పులివెందుల మున్సిపాలిటీని తప్పకుండా టిడిపి కైవసం చేసుకుంటుందని అందుకు తగ్గట్లుగా పులివెందులలోని టిడిపి నాయకులు పావులు కదుపుతూ ఉన్నట్లు సమాచారం వైసిపి చేతిలో నుంచి జారిపోవడం ఖాయమని కొంతమంది పేర్కొంటున్నారు . వైసీపీలోని కౌన్సిలర్లు టిడిపిలోకి వెళ్లడానికి ప్రధాన కారణాలు కూడా ఆయా అవార్డుల్లో వారికి ప్రాబల్యం లేకపోవడమేనని కౌన్సిలర్లు పేర్కొంటున్నారు కౌన్సిలర్లకు ఆయా అవార్డులలో కొంతమంది వైసీపీ నాయకులు ఎటువంటి ప్రాముఖ్యతను ఇవ్వకపోగా వారిని చాలా చులకనగా చూస్తున్నారన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి . కొంతమంది కౌన్సిలర్లకు ఎటువంటి వర్కులు కూడా ఇవ్వకుండా కేవలం ఆయా వార్డులలోని వైసీపీ ముఖ్య నాయకులు మాత్రమే తీసుకొని డబ్బులు సంపాదించుకుంటున్నారని కౌన్సిలర్లకు ఎటువంటి ఆదాయం మార్గాలు లేవని మరికొంతమంది కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా పులివెందుల మున్సిపాలిటీని టిడిపి కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో కౌన్సిలర్లను ఒక్కొక్కరిని తమ వైపు తిప్పుకుంటుందని ప్రజలు పేర్కొంటున్నారు .


బుజ్జగింపు చర్యల్లో వైసిపి నాయకులు

తమ చేతి నుంచి పులివెందుల మున్సిపాలిటీ జారిపోకుండా ఉండేందుకు కూడా పులివెందుల వైకాపా నాయకులు వారి వద్ద ఉన్నటువంటి కౌన్సిలర్లను బుజ్జగింపు ప్రయత్నాలను చేస్తున్నట్లు సమాచారం. టిడిపి నాయకులు ఇచ్చేటువంటి హామిలు తాము ఇస్తామని తమ వద్ద నుంచి వెళ్ళిపోకుండా ఉండాలని కౌన్సిలర్లకు సూచనలు సలహాలు ఇస్తున్నట్లు సమాచారం.

# కోళ్ల మరణానికి బర్డ్ ఫ్లూయే కారణం...

ఏలూరు, ఫిబ్రవరి 13

ఆంధ్రప్రదేశ్ కోళ్ల ఆకస్మిక మరణాలకు కారణం తెలిసింది. గోదావరి జిల్లాల్లో గత కొద్ది వారాలుగా లక్షల సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో కలకలం రేగింది. ఏపీ తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వైరస్ ప్రభావంతో భారీగా కోళ్లు చనిపోయాయి. ఖమ్మం, సత్తుపల్లితో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో పెద్ద సంఖ్యలో కోళు చనిపోయాయి.ఈ క్రమంలో చనిపోయిన



కోళ్ల నమూనాలను పశు సంవర్థక శాఖ అధికారులు వ్యాధి నిర్ధారణ కోసం భోపాల్‌కు పంపించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని రెండు ప్రాంతాల్లో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా (హెచ్ఎన్1 –బర్డ్ ఫ్లూ వైరస్‌ను గుర్తించారు. ఏపీలోని పలు ప్రాంతాల్లో చనిపోయిన కోళ్ల నుంచి తీసిన నమూనాలను మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూ రిటీ యానిమల్ డిసీజెస్ పరీక్షలకు పంపారు.పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు, తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంలోని కోళ్ల ఫారంల నుంచి పంపిన నమూనాలు పాజిటివ్ గుర్తించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు రెండు జిల్లాల్లోని కోళ్ల ఫారాల్లో కోళ్లను పూడ్చి పెట్టారు.కోళ్ల ఫారంలకు కిలోమీటరు దూరం వరకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. పరిసర ప్రాంతా ల్లో వైరస్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రెడ్ జోన్‌లో ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేవారు. కోళ్ల ఫారాల్లో పనిచే స్తున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితిని గమనిస్తున్నారు. కోళ్లకు సంక్రమిస్తున్న వ్యాధులపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వ హిస్తున్నారు.ఏటా కొల్లేరు ప్రాంతానికి వివిధ దేశాల నుంచి వచ్చే వలస పక్షుల్లో ఉండే వైరస్ ద్వారా బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందినట్టు భావిస్తున్నారు. కొల్లేరుకు వచ్చిన పక్షులు నీటిలో రెట్టలు వేసే సమయంలో ఆ వైరస్ జలాశయాల్లోకి చేరు తోంది. నీటి ప్రవాహంతో కోళ్లకు సంక్రమిస్తున్నట్టు అంచనా వేశారు.నవంబరు, డిసెంబరు, జనవరి నెలల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటంతో వైరస్ వేగంగా వ్యాప్తి చెందిందని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. మొదట్లో చనిపోయిన వాటిని పూడ్చి పెట్టకుండా బయట పడేయడంతో వైరస్ వ్యాప్తి చెందినట్టు గుర్తించారు. ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల మధ్య ఉంటే బర్డ్ ఫ్లూ వైరస్ జీవించలేదని ప్రస్తుతం రాష్ట్రంలోని అధిక శాతం ప్రాంతాల్లో 34 డిగ్రీల పైనే నమోదవుతున్నందున వైరస్ వ్యాప్తి చెందలేదని భావిస్తున్నారు.బర్డ్ ఫ్లూగా గుర్తించిన రెండు పారాల్లోని కోళ్లు, గుడ్లను పూడ్చి పెట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చినట్టు ఏపీ పశు సంవర్ధక శాఖ ప్రకటించింది. పూడ్చి పెట్టే ఒక్కో కోడికి రూ.90 చొప్పున పరిహారం అందిస్తామని చెప్పారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రెండు కోళ్ల ఫారాల చుట్టూ కిలోమీటరు పరిధిలో రెడ్ అలర్ట్ ప్రక టించారని అక్కడ మాత్రమే చికెన్ దుకాణాలు మూసివేయాలని మిగిలిన చోట్ల ఆంక్షలు లేవని స్పష్టత ఇచ్చారు.వైరస్ వ్యాపించిన 10 కిలోమీటర్ల పరిధి లోనూ నిఘా పెట్టి పర్యవేక్షిస్తున్నట్టు పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు తెలిపారు. . రాష్ట్రంలోని మిగి లిన ప్రాంతాల్లో కోళ్లకు ఇబ్బంది లేదన్నారు. కోడి మాంసాన్ని అధిక ఉష్ణోగ్రతల వద్ద ఉడికిస్తున్నందున ఎలాంటి భయం లేకుండా తినొచ్చని చెబుతున్నారు.

# వంశీ గాయబ్....

విజయవాడ, ఫిబ్రవరి 13

కృష్ణ జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ.. నోటి దూకుడుతో అత్యంత వివాదాస్పదమైన నేతగా పాపులార్టీ సొంతం చేసుకున్న మాజీ ఎమ్మెల్యే. టీడీపీ నుంచి పొలిటికల్ ఎంట్రి ఇచ్చి విజయవాడ ఎంపీగా పోటీ చేసిన ఆయన ఓటమి పాలయ్యారు. తర్వాత గన్నవరం టీడీపీ ఎమ్మెల్యేగా వరుసగా రెండు సార్లు విజయం సాధించారు. 2019లో రెండో సారి గెలిచాక టీడీపీ అధికారంలోకి రాకపోవడంతో? తన దారి తాను చూసుకుని వైసీపీ పంచకు చేరారు. మళ్లీ వైసీపీనే అధికారంలోకి వస్తుందన్న ధీమాతో టీడీపీ ముఖ్య నేతలపై ఇష్టానుసారం నోరు పారేసుకుంటూ చెలరేగిపోయారు.గత ఎన్నికల ఓట్ల కౌంటింగ్ రోజు పోలింగ్ సరళిని గమనించి కౌంటింగ్ కేంద్రం నుంచి మధ్యలోనే మాయమయ్యారు. అటు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ కూడా ఘోర పరాజయం పాలవ్వడంతో నియోజకవర్గానికి దూరంగా, కేడర్ కే అందుబాటులోకి లేకుండా పోయారు. ఎంతలా అంటే ఆయన ఎక్కడున్నారా? అని అధికార పార్టీ నేతలు ఆరా తీసినా కూడా ఆచూకీ దొరకలేదంట. మధ్యలో ఒకసారి తాడేపల్లిలో జిల్లా వైసీపీ సమీక్షా సమావేశానికి హాజరైన ఆ మాజీ ఎమ్మెల్యే.. మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నానిలతో కలిసి మీడియా ముందుకు వచ్చినప్పటికీ.. మాట్లాడకుండానే గాయబ్ అయిపోయారు.వల్లభనేని వంశీ కోసం 7 నెలలుగా ఇటు సొంత పార్టీ నేతలు, అటు అధికార పార్టీ నేతలు ఎంత అచూకీ తీసినా ఎక్కడ ఉన్నారో కూడా కనిపెట్టలేకపోయారు. టీడీపీ ముఖ్య నేతలతో పాటు, చంద్రబాబు ఫ్యామిలీపై ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకున్న వల్లభనేని వంశీపై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడగానే విజయవాడలోని ఆయన ఇంటిపై దాడికి కూడా ప్రయత్నించడంతో పోలీసులు ఎంటరై పరిస్థితి చక్కదిద్దాల్సి వచ్చింది.

గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి కేసులో ఏ 71 గా వంశీని ఎలాగైనా అరెస్టు చేయాలని పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేసినా ఆయన దొరకలేదు. ఆ కేసులో వంశీ మినహా అందరిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. అయితే వంశీ మాత్రం ఎక్కడ ఉన్నారో అటు పోలీసులకు ఇటు టీడీపీ నేతలకు అంతు చిక్కలేదు.ఆ క్రమంలో వంశీ రాష్ట్రాన్ని దాటి విదేశాలకు వెళ్లారని ప్రచారం జరిగితే మరి కొంత మంది మాత్రం పక్క రాష్ట్రాల్లో తలదాచుకున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అటు చూస్తే 2019 ఎన్నికల్లో వంశీపై వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన యార్లగడ్డ వెంకట్రావు గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి ఘన విజయం సొంతం చేసుకున్నారు. ఇటు వంశీ కనిపించకుండా పోవడంతో గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ అనాధలా తయారైంది. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలకు సంబంధించి వంశీ అనుచరులు అరెస్ట్ అవుతున్నా పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది.

ఆ ఎఫెక్ట్‌తో సొంత పార్టీ శ్రేణుల నుంచి వస్తున్న విమర్శలకు ఇప్పుడు తెర వెనక ఉండే సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తున్నారంట వంశీ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గన్నవరం నియోజకవర్గంలో పరిణామాలు శరవేగంగా మారిపోయాయి. వరుస అరెస్టులతో వైసీపీ శ్రేణులు బెంబేలెత్తిపోతున్నాయి. వంశీ కూడా అరెస్ట్ భయంతోనే పలాయనం చిత్తగించారన్న ప్రచారం జరుగుతుంది. ఇప్పుడు ఆ ప్రచారానికి సైలెంట్ గా చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్న వంశీ.. గన్నవరం నియోజకవర్గం వైసీపీలో జరుగుతున్న, మారుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని ఆయన అనచరులు అంటున్నారు.

ముఖ్యంగా గన్నవరం నియోజకవర్గంలో వైసిపి ముఖ్య నేతలే టార్గెట్‌గా గత 7 నెలల వ్యవధిలో నమోదైన కేసులు, అరెస్టులు, దాడులు లాంటి అంశాల విషయంలో వంశీ పార్టీ వారికి నేనున్నాను అనే భరోసాను ఇస్తున్నారట. గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో 89మంది నిందితులను చేర్చగా .. తాను కూడా ఒక నిందితుడైన వంశీ మిగిలిన వారికి ఏ రకమైన సహాయసహకారాలు అందించలేదని వైసీపీ వర్గాలు ఆగ్రహంతో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత కేసులు మొత్తం తిరగదోడుతుండటంతో గన్నవరం నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, నేతలపై నమోదైన కేసులను మాజీ ఎమ్మెల్యే సీరియస్‌గా తీసుకున్నారంట.అందులో భాగంగా కేసులకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారంట. జిల్లా స్థాయిలో స్పెషల్ కోర్టులో బెయిల్ వ్యవహారాలు చూడటానికి ఒక టీమ్‌ని.. అవసరమైతే సుప్రీంకోర్టు, హై కోర్టు మెట్లు ఎక్కడానికి ఒక టీమ్‌ని ప్రత్యేకంగా నియమించి కేసుల బాధ్యతను భుజానికెత్తుకున్నారంట. అనేక కేసుల్లో ఇటీవల వంశీ ప్రధాన అనుచరులతో పాటు కీలక నేతల అందరి పైన కేసు నమోదు అయ్యాయి. పలువుర్ని అరెస్టు చేశారు. దాంతో వారికి భరోసా కల్పించడానికి.. వారి కుటుంబాలకు ఆర్థికంగా సహాయం అందించడంతో పాటు.. న్యాయపరమైన వ్యవహారాలను తెర వెనుక ఉండి సూపర్‌వైజ్ చేస్తున్నారంటనోరు జారి వంశీ చేసిన విమర్శలు అప్పట్లో పెద్ద కలకలమే రేపాయి. వంశీ ప్రోద్భలంతో గన్నవరం నియోజకవర్గంలో జరిగిన దాడులకు ప్రస్తుతం వైసీపీ శ్రేణులు మూల్యం చెల్లించుకుంటున్నాయి. వంశీ సైతం కేసులు చట్రంలో ఇరుక్కున్నారు. దాంతో ఆయన నియోజక వర్గానికి ముఖం చాటేస్తున్నారు. అయితే దీర్ఘ కాలం కేడర్‌కు అందుబాటులో లేకుండా పోతే.. రాజకీయంగా అసలుకే ఎసరు వస్తుందనుకున్నారో ఏమో? వంశీ తిరిగి యాక్టివ్ అవ్వడానికి గ్రౌండ్ ప్రిపేర్చేసుకుంటున్నారంట. తనతో పాటు వైసీపీ వారిపై పెట్టిన కేసులకు సంబంధించి న్యాయ నిపుణులతో చర్చిస్తూ వాటి నుంచి బయట పడే పనిలో ఉన్నారంటున్నారు

.వైసీపీ వారికి ఆర్థికంగా అండగా నిలబడుతూ.. కేసుల చిక్కులు తొలగిపోగానే నియోజకవర్గానికి వచ్చి అందర్నీ కలుస్తానని తన వారితో చెప్పిస్తున్నారంట. తాను ఎక్కడున్నాననేది ఇప్పుడు అప్రస్తుతమని, ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల నుంచి అందరూ బయట పడ్డాక పార్టీ యాక్టివిటీస్ మొదలుపెడతామని సూచిస్తున్నారంట. కేసులు దాడులు, అరెస్టులపై ఆందోళన చెంద వద్దని, తన కేసుకు సంబంధించి ఒక క్లారిటీ వచ్చాక నియోజకవర్గంలోనే త్వరలో సమావేశాన్ని నిర్వహించి నేతలందరినీ కలుస్తానని రాయబారాలు పంపుతున్నారంట. తన రాజకీయ భవిష్యత్తు కోసం వంశీ పడుతున్న పాట్లు ప్రస్తుతం గన్నవరం సెగ్మెంట్లో హాట్ టాపిక్‌గా మారాయి. వంశీ ప్రయత్నాలు ఫలించి తమ వారు బెయిలుపై బయటకు వస్తే చాలని నిందితుల ఫ్యామిలీలు ఎదురు చూస్తున్నాయి. చూడాలి మరి వంశీ అన్నీ చక్క పెట్టుకుని ఎప్పుడు వస్తారో?

# మావోలపై ముప్పేట దాడి....

హైదరాబాద్ ఫిబ్రవరి 13

వరుస ఎన్ కౌంటర్లు మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. మావోయిస్టులకు పట్టున్న ఛత్తీస్ ఘడ్ కేంద్రంగా మావోయిస్టుల ఏరివేత కొనసాగుతుంది. ఏరివేత లో భాగంగా ఎన్ కౌంటర్ లు నిత్యకృతయమయ్యాయి. ఒక ఎన్ కౌంటర్ మరువక ముందే మరో ఎన్ కౌంటర్ జరుగుతుంది. ఎన్ కౌంటర్ జరిగిన ప్రతిసారి పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందుతున్నారు. నిన్న ఆదివారం ఛత్తీస్ ఘడ్, మహరాష్ట్ర సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో కాల్పుల మోత మోగింది. పోలీస్ బలగాలు, మావోయిస్టుల తూటాలకు 31 మంది మావోయిస్టులు మృతి చెందగా. మృతుల్లో 11 మంది మహిళలు, 20 మంది పురుషులు ఉన్నట్లు తెలిపారు. ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ప్రకటనలో తెలిపారు. పక్కా సంచారంతో పోలీస్ బలగాలు నేషనల్ పార్క్ అటవీ ప్రాంతానికి చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున మావోయిస్టులకు, పోలీస్ బలగాలకు మధ్య ఎదురు కాల్పులు మొదలయ్యాయి. మావోయిస్టుల ఏరివేత లో భాగంగా ఆఖీఉ, ఞఆఈ తో పాటు కేంద్ర బలగాలు నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురు పడడంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నట్టు బస్తర్ ఐజీ తెలిపారు. ఈ ఎన్ ఎన్ కౌంటర్ లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని, ఎన్ కౌంటర్ స్థలం నుండి ఒఐ 47, ఞఒఖీ, ఎఔాయా రైఫిల్, 303 ఆయుధాలతో పాటు మావోయిస్టులు తయారు చేసిన రాకెట్ లాంచర్, బిజిఎల్ లాంచర్ ఆయుధాలు, పేలుడు పదార్ధాలు స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజీ తెలిపారు.

ఫిబ్రవరి 1వ తేదీన ఛత్తీస్ ఘఢ్ బీజాపూర్ జిల్లాలోని గంగలూరు అటవీ ప్రాంతంలో పోలీస్ బలగాలకు, మావోయిస్టులకు జరిగిన జరిగిన ఎదురు కాల్పుల్లో ఎనమిది మంది మావోయిస్టులు మృతి చెందారు.

మరో ఒకటి నిన్న ఫిబ్రవరి 9వ తేదీన ఛత్తీస్ ఘడ్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ భారీ సంఖ్యలో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు.

జనవరి నెలలో ఆరు ఎన్ కౌంటర్లు..

– జనవరి 29 న జార్ఖండ్ రాష్ట్రంలోని చైబాసా, సోమావా పోలీస్ స్టేషన్ పరిధి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటన స్థలం నుండి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ లు తెలిపారు.

– జనవరి 19 వ తేదీన ఒడిశా రాష్ట్ర సరిహద్దుల్లో పోలీస్ బలగాలకు, మావోయిస్టుల మధ్య మొదలైన ఎదురుకాల్పులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. ఈ ఎన్ ఎన్ కౌంటర్ లో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ కీలక నేతను కోల్పోయింది. కేంద్రకమిటీ సభ్యులు, ఒడిశా రాష్ట్ర కార్యదర్శి చలపతి మృతి చెందారు.

– జనవరి 16 వ తేదీన ఛత్తీస్ ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లోని పూజారి కాంకేర్ అటవీ ప్రాంతంలో పోలీస్ లకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీస్ లు వెల్లడించారు. 16 వ తేదీన నుండి 17 వ తేది రెండు రోజుల పాటు జరిగిన ఎన్ కౌంటర్ లో మోస్ట్ వాంటెడ్ గా ఉన్న తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ తప్పించుకున్నారు. ఈ ఎన్ ఎన్ కౌంటర్ రెండు రోజులకు మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. పూజారి కంకేర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు లేఖ లో పేర్కొన్నారు.

– జనవరి 12 వ తేదీన ఆదివారం ఉదయం బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రత దళాలకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ఇద్దరు మహిళలు ఉన్నట్లు పోలీస్ తెలిపారు. ఘటన స్థలం నుండి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ లు వెల్లడించారు.

– జనవరి 5 వ తేదీన నారాయణపూర్, దంతెవాడ జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటన లో ఒక జవాన్ మృతి చెందినట్లు పోలీస్ లు ప్రకటించారు.

2025 కొత్త సంవత్సరం ప్రారంభమైన మూడు రోజులకే 3 వ తేదీన ఒడిశా సరిహద్దుల్లో బలగాలకు, మావోల కు జరిగిన ఎన్ కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు గారియాబాద్ పోలీస్ లు వెల్లడించారు.

వరుస ఎన్ కౌంటర్లతో మావోయిస్టుల ఏరివేత..

మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర బలగాలు, ఆయా రాష్ట్ర పోలీసులు, మావోయిస్టుల ఏరివేతకు ఏర్పాటు చేసిన బలగాలు సెర్చ్ ఆపరేషన్ ను కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా ఛత్తీస్ ఘడ్ అటవీ ప్రాంతాన్ని పోలీస్ బలగాలు దండకారణ్యాన్ని జల్లడ పడుతున్నాయి. దీంతో మావోయిస్టు దళాలు ఎదురు పడడం లేదా పక్క సమాచారంతో బలగాలు మావోయిస్టులను మట్టుపెడుతున్నారు. ఈ సంవత్సరం 2025 జనవరి 3 తేదీన నుండి మొదలైన ఎన్ కౌంటర్లు వరుసగా కొనసాగుతున్నాయి.

==========================

# స్త్రీల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయురాలు సరోజిని నాయుడు

–నేడు సరోజిని నాయుడు జయంతి

–మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

( పెండ్యాల రామ్ కుమార్, )

జాతీయ మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి 13, దేశ వ్యాప్తంగా నిర్వహిస్తారు. స్త్రీల అభ్యున్నతికి కృషిచేసిన సరోజిని నాయుడు జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా పాటిస్తున్నారు

ప్రముఖ స్వతంత్ర సమరయోధురాలు, భారతదేశ తొలి మహిళా గవర్నర్ సరోజినినాయుడు ఫిబ్రవరి 13, 1879న హైదరాబాద్ లో జన్మించారు. ఈ సంవత్సరం సరోజినినాయుడు 146వ జయంతి.

హైదరాబాద్ లోని బెంగాలీ బ్రాహ్మణ కుంటుంబంలో ఫిబ్రవరి 13, 1897న ఆమె జన్మించారు. తల్లిదండ్రులు అఘోరనాథ చటోపాధ్యాయ, వరద సుందరీ దేవి. శాస్త్రవేత్త,తత్వవేత్త అయిన అఘోరనాథ చటోపాధ్యాయ హైదరాబాద్‌లో నిజాం కాలేజీ ని స్థాపించి, ప్రిన్స్‌పాల్‌గా చాలా కాలం పనిచేశారు. తల్లి వరద




సుందరీ దేవి కవియిత్రి.

స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహిళల కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేసిన వారిలో సరోజినీనాయుడు ప్రముఖు రాలు. కవిత్వంతో మాధుర్యన్ని కురిపించి నైటింగేల్ ఆఫ్ ఇండియా (భారత కోకిల) గా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచారు.

ఆమె భారత జాతీయవాద ఉద్యమంలో భాగమైంది. మహాత్మా గాంధీ ఆయన స్వరాజ్య భావనకు అనుచరురాలిగా మారింది. 1930 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ మరియు మదన్ మోహన్ మాలవ్య వంటి ఇతర కాంగ్రెస్ నాయకులతో పాటు ఆమెను అరెస్టు చేశారు. శాసనోల్లంఘన ఉద్యమం మరియు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రధాన వ్యక్తులలో సరోజిని ఒకరు. ఆ సమయంలో బ్రిటిష్ అధికారులచే ఆమె పదే పదే అరెస్టులను ఎదుర్కొంది మరియు 21 నెలలకు పైగా (1 సంవత్సరం 9 నెలలు) జైలులో గడిపింది. ఆమె 1925లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు మరియు తరువాత 1947లో యునైటెడ్ ప్రావిన్సెస్ గవర్నర్ అయ్యారు, భారతదేశంలో గవర్నర్ పదవిని నిర్వహించిన మొదటి మహిళగా నిలిచారు.

ఆమె అనిబెసెంట్ తర్వాత జాతీయ కాంగ్రెస్ పార్టీకి రెండవ మహిళా అధ్యక్షురాలిగా 1925లో ఎన్నికయ్యారు. ఆమె 1928లో దేశంలో ప్లేగ్ వ్యాధి ప్రబలిన కాలంలో చేసిన పనులకు గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం ఖైసెర్ ఏ హింద్ బిరుదును అందించింది.

ఆమె 1947 నుండి 1949 వరకు ఆగ్రా మరియు ఔద్ సమైక్య ప్రావిన్సుకు తొలి గవర్నరుగా నియమించబడి, దేశంలో తొలి మహిళాగవర్నర్ గా చరిత్రకెక్కారు.

తనే దేశం, దేశమే తనుగా భావించి దేశ సేవ చేసిన అభేద భావాల మూర్తి రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో రకరకాలుగా సేవలు చేసి మానవ సేవ చేయదలుచుకున్న వారికి మార్గాలనేకం అని నిరూపించిన మహితాన్వితురాలు. జీవితమంతా మానవ సేవకు, దేశసేవకూ అంకితము చేసి తన డబ్బై వ యేట 1949 మార్చి 2 వ తేదీన లక్నోలో ప్రశాంతంగా కన్ను మూసింది.సరోజిని నాయుడు కొన్నిరచనలు:?గోల్డెన్ త్రెషోల్డ్ అనే మొదటి కావ్య సంకలనాన్ని ఆమె 1905లో ప్రచురించారు.

?ది బర్డ్ ఆఫ్ టైం: సాంగ్స్ ఆఫ్ లైఫ్ డెత్ అండ్ ది స్ప్రింగ్,?ది ఇండియన్ వీవర్స్,?ది బాంగిల్ సెల్లెర్స్..అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు.

# టాలీవుడ్ పై పైరసి భూతం

హైదరాబాద్ ఫిబ్రవరి 13

టాలీవుడ్ ను పైరసీ భూతం వెంటాడుతోంది. ఏ సినిమా అయినా...థియేటర్లలో విడుదలైన గంటల వ్యవధిలో ఆన్ లైన్ లో దర్శనం ఇస్తుంది. పవన్ కల్యాణ్ అత్తారింటికి దారేది చిత్రం నుంచి తాజాగా విడుదలైన తండేల్ వరకు ఎన్నో చిత్రాలు పైరసీ బారిన పడినవే. వందల కోట్లు పెట్టుబడిగా పెట్టి వందల వంది టెక్నీషియన్లతో నెలల పాటు తీసిన చిత్ర బృందం కష్టాన్ని గంటల వ్యవధిలో బూడిదపాలు చేస్తున్నారు. పైరసీ వెబ్ సైట్స్, ఫ్యాన్స్ వార్...ఇలా కారణాలు ఏమైనా చివరికి నష్టపోయేది సినిమా నిర్మాతలే. పైరసీ భూతాన్ని అరికట్టేందుకు కఠిన చట్టాలు ఉన్నా...ఎంత వరకూ ఆచరణలో ఉన్నాయన్నదే పెద్ద ప్రశ్న. ఎంత మంది నిందితులను చట్టం ముందు నిలబెట్టారనే ప్రశ్నలు తలెత్తు?తున్నాయి. టెక్నాలజీ సాయంతో రెచ్చిపోతున్న పైరసీ కేటుగాళ్లకు అడ్డుకట్ట వేయలేమా? అనే సందేహాలు మరోసారి చర్చనీయాంశం అవుతున్నాయిహీరో నాగచైతన్య, హీరోయిన్ సాయిపల్లవి నటించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'తండేల్' సినిమాను పైరసీ భూతం వెంటాడుతోంది. ఈ సినిమా విడుదలైన రెండు రోజుల్లోనే ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులో ప్రదర్శించడం తీవ్ర చర్చనీయాంశమైంది. చిత్ర నిర్మాత బన్నివాసు స్పందిస్తూ... ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఛైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ ఘటనపై ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు విచారణకు ఆదేశించారు.ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులో తండేల్ సినిమ పైరసీ ప్రింట్ ప్రదర్శించడం దారుణమని నిర్మాత బన్నీవాసు ఆవేదన చెందారు. చిత్ర విజయానికి పైరసీ ఆటంకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు తెలిసి, మరికొందరు తెలియక ఇలాంటి తప్పులు చేస్తున్నారన్నారు. వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్స్‌లో పైరసీ లింక్స్‌ను ఫార్వర్డ్ చేస్తున్నారని అన్నారు. పైరసీ చేస్తున్న వారిని, దాన్ని ప్రోత్సహిస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతున్నామని, వాళ్లంతా జైలుకు వెళ్లే అవకాశముందని నిర్మాత బన్నీ వాసు హెచ్చరించారు.ఫిల్మ్ ఛాంబర్ చర్యలతో కొన్ని ఏళ్లుగా సినిమా పైరసీ జరగడం లేదని, ఇటీవల కాలంలో మళ్లీ ఈ రాక్షసి విరుచుకుపడుతోందని నిర్మాత బన్నీ వాసు ఆవేదన వ్యక్తం చేశారు. గేమ్‌ఛేంజర్ సినిమా కూడా ఆన్‌లైన్‌లో విడుదల చేశారన్నారు. చాలా ప్రయత్నాలు చేసి ఆన్ లైన్ లింక్‌లు తొలగించినట్లుగా చెప్పారు. పైరసీపై పోరాటం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రత్యేకమైన సెల్ ఏర్పాటు చేశామన్నారు. వాళ్లు పగలూ రాత్రి పైరసీపై నియంత్రణకు పని చేస్తుంటారన్నారు.హీరో రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమాను ఏపీలోని కొన్ని కేబుల్ టీవీ ఛానెల్స్‌లో పైరసీగా ప్రసారం చేశారు. సినిమా నిర్మాతలకు తీవ్ర నష్టం కలిగేలా లోకల్ టీవీ ఛానెల్స్‌లో హెచ్‌డీ ప్రింట్‌ను ప్రసారం చేశారు. ఈ సినిమా పైరసీ కాపీ ప్రసారం చేసిన కేబుల్ ఆపరేటర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని నిర్మాతలు ఆవేదన చెందుతున్నారు.ఇటీవల కాలంలో సోషల్ మీడియా విచ్చలవిడితనంలో ఫ్యాన్స్ వార్ పేరిట ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారు. ఎవరో ఒక హీరో పేరు, ఫోటోతో సోషల్ మీడియా ఖాతా తెరిచి నిత్యం వివాదాస్పదత వ్యాఖ్యలు, వీడియోలు పోస్టు చేస్తున్నారు. దీంతో పాటు కొత్త సినిమాలు విడుదల సమయంలో సినిమాల్లోని కీలక అంశాల వీడియోలు సోషల్ మీడియాలో పెడుతున్నారు. ఫ్యాన్స్ వార్ పేరిట పైరసీ కాపీలను ప్రోత్సహిస్తు?న్నారు. థియేటర్లలోనే నేరుగా సెల్ ఫోన్లలో వీడియోలు రికార్డు చేస్తూ సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేస్తున్నారు. ఫ్యాన్ వార్ లో హెచ్డీ ప్రింట్ లు సోషల్ మీడియాలో లీక్ చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయి.పైరసీ కారణంగా ప్రతి ఏడాది వినోద రంగానికి రూ.20 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లుతోందని 2023లో ఓ నివేదిక తెలిపింది. సినిమా నిర్మాణానికి పడిన కష్టం పైరసీ వల్ల వృథాగా పోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పైరసీని అడ్డుకోవడానికి కేంద్ర ప్రసార, సమాచార మంత్రిత్వ శాఖలో నోడల్ ఆఫీసర్స్‌ను నియమించారు. అలాగే ఇటీవల సినిమాటోగ్రఫీ చట్టం 1952లో సవరణలు చేసి, కొత్త బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లులో పైరసీని అరకట్టడం అనేది ఓ ప్రధానాంశం. ముంబయిలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కార్యాలయంలో, ప్రాంతీయ కార్యాలయాల్లో పైరసీ, డిజిటల్ పైరసీల ఫిర్యాదులను స్వీకరిస్తారు.డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో ఉన్న పైరసీ కంటెంట్‌పై నోడల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే 48 గంటల్లో ఆ కంటెంట్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ నుంచి తొలగించేలా సీబీఎఫ్సీ అధికారులు చర్యలు చేపడతారు. సినిమాలను అనధికారికంగా రికార్డ్ చేయడం, అనుమతి లేకుండా బహిరంగంగా ప్రదర్శించడం, ఆన్‌లైన్‌లో, సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడం తీవ్రమైన నేరంగా సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం పరిగణిస్తారు.ఈ నిబంధనలను అతిక్రమించిన వారికి మూడు నెలల నుంచి మూడేండ్ల పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది. దీంతో పాటు సినిమా నిర్మాణ వ్యయంలో 5 శాతాన్ని నిందితులు జరిమానాగా కట్టాల్సి ఉంటుంది. సినిమాకు సంబంధించిన కొద్ది భాగాన్ని కూడా పైరసీ చేయడం శిక్షార్హమే.అయితే కేంద్ర ప్రభుత్వం పాటు రాష్ట్ర ప్రభుత్వాలు పైరసీపై కఠిన చర్యలు తీసుకోవాలని టాలీవుడ్ వర్గాలు కోరుతున్నాయి. పైరసీపై చట్టాలను మరింత కఠినం చేసి బాధ్యులకు త్వరగా శిక్షలు పడేలా చేస్తే...భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తగ్గుతాయని అభిప్రాయపడుతున్నారు.

# ఢిల్లీ కాంగ్రెస్ కు ఏమైంది...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరింది. 12 ఏళ్లుగా ఢిల్లీని పాలించిన ఆప్.. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఎటొచ్చి ఈ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్‌కు తీవ్ర నిరాశను మిగిల్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యే ఉంటుందని మొదటి నుంచి అంతా భావించారు. అయితే ఒకప్పుడు ఢిల్లీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్.. ఈసారి ఏమైనా ఊహించని ఫలితాలు సాధిస్తుందేమో అని ఆ పార్టీ నేతలు, శ్రేణులు ఆశపడ్డాయి. కానీ అలా ఆశించిన వారికి మరోసారి నిరాశ తప్పలేదు.పూర్వ వైభవాన్ని చాటుకునే పరిస్థితులు లేకున్నా, కనీస 10 స్థానాలనైనా గెలుచుకునేలా చివరి దశ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు విస్తృత ప్రచారం నిర్వహించారు. కానీ గతంతో పోల్చితే కొద్దిగా ఓట్ల శాతం పెరగడం మినహా ఆ పార్టీకి సంతృప్తినిచ్చిన అంశం ఇంకొకటి లేదనే చెప్పాలి.1998 నుంచి 2013 వరకు వరుసగా 15 ఏళ్లపాటు ఢిల్లీని కాంగ్రెస్ పాలించింది. అందుకే ప్రస్తుత ఎన్నికల్లో కనీస ఖాతా తెరవాలని గట్టి పట్టుదలగా వ్యవహరించింది. 2008లో 48శాతం ఓట్లతో 43 సీట్లు సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ 2013లో 24.70 శాతం సీట్లతో 7 సీట్లకు పరిమితమైంది. తర్వాత 2015 ఎన్నికల్లో 9.7 శాతం, 2020లో 4.3 శాతం ఓట్లు రాగా ఒక్క సీటును గెలవలేదు.అయితే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్‌కు 18శాతం ఓట్లు వచ్చాయి. ఈసారి దాన్ని కాస్త పెంచుకున్నా 5 నుంచి 10 స్థానాలు గెలువచ్చని లెక్కలు వేసుకుంది. అయితే ఆప్‌తో పొత్తు లేకపోవడం, ప్రధాన పోటీ మొత్తంగా బీజేపీ, ఆప్‌ల మధ్యే కొనసాగుతుండటంతో కాంగ్రెస్‌ను పట్టించుకునే వారే కరువయ్యారు. ఢిల్లీని పట్టి పీడిస్తున్న యమునా నది కాలుష్య అంశాన్ని రాజకీయ అస్త్రంగా మలుచుకునేందుకు రాహుల్‌గాంధీ స్వయంగా యమునాలో బోటులో పర్యటించారు. అయితే అది పెద్దగా ప్రభావం చూపలేదని ఫలితాల సరళిని బట్టి అర్థమవుతోంది.ఢిల్లీని ప్రధాని మోదీ, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మొత్తంగా నాశనం చేశారని ఎన్నికల ప్రచారంలో ఆరోపించింది కాంగ్రెస్. లిక్కర్ మాఫియాలో ఆప్ పెద్దలు కూరుకుపోయిరని, శీష్ మహల్‌లో కేజ్రీవాల్ విలాసవంతమైన జీవితాన్ని గడిపారంటూ టార్గెట్ చేసింది. ఇక ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన విధంగానే గ్యారంటీ అమలును ఢిల్లీలోనూ ప్రకటించింది. 300 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థికసాయం, 'అందరికీ ఆరోగ్యం' పథకం కింద రూ.25లక్షల వరకు ఆరోగ్య బీమా, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి అనేక హామీలు ప్రకటించింది. ఈ హామీలన్నీ కాంగ్రెస్ పార్టీ ఓట్ల శాతం స్వల్పంగా పెరగడానికి మాత్రమే పని చేశాయని ఫలితాల సరళిని బట్టి అర్థమవుతోంది.

# కోతులే అజెండాగా ఎలక్షన్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 13

తెలంగాణలో మరికొద్ది నెలల్లో పంచాయతీ ఎన్నికల ఢంకా మోగనుంది. దీంతో ఆశావహులు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేవారు కోతుల సమస్యే ప్రధానంగా ప్రచారంలో దిగనున్నారు. కోతుల బెడదను తీర్చేవారినే సర్పంచ్‌గా కానీ ఎంపీటీసీగా కానీ గెలిపిస్తామంటూ ఓటర్లు కూడా తెగేసి చెబుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావహులు కూడా ఇప్పటి నుంచే కోతులను పట్టించే పనిలో బిజీ అయ్యారు. కొన్ని గ్రామాల్లో అయితే ముందుగానే తీర్మానాలూ చేసుకున్నారు.2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కోతుల బెడద తీర్చినందుకు హనుమకొండ జిల్లాలో ఒకరిని సర్పంచ్‌గా గెలిపించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్ దూడల సంపత్ రోజుకో వేషం వేసుకుని కోతులను గ్రామం నుంచి తరిమేశాడు. అందరి సహకారంతో రూ.లక్ష వరకు విరాళాలు సేకరించి ఆంధ్రప్రదేశ్ నుంచి మంకీ క్యాచర్‌లను పిలిపించి కోతులను అటవీ ప్రాంతంలో వదిలేలా చేశాడు. దాంతో 2019 ఎన్నికల్లో ఆయన భార్య ప్రమీలను గ్రామస్తులు సర్పంచ్‌గా గెలిపించారు.గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా రాష్ట్రంలో ఏ మూలన చూసినా కోతుల బెడద ఎక్కువైంది. రాష్ట్రంలో ఏకంగా 35 లక్షలకు పైగా కోతులు ఉన్నాయంట. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా కోతులు దాడులు చేస్తున్నాయి. కోతుల దాడిలో గాయపడటంతో పాటు గుంపుగా దాడి చేయడంతో ప్రాణాలు సైతం కోల్పోయిన సంఘటనలూ ఉన్నాయి. రాష్ట్రంలో సంవత్సరానికి వెయ్యి మందికి పైగా గాయపడుతుండగా, పదుల సంఖ్యలో చనిపోతున్నారని అధికారులు చెబుతున్నారు. పంట పొలాల్లో ఇష్టారీతిన నాశనం చేసి రైతులకు నష్టాన్ని కూడా కలిగిస్తున్నాయి.రోజురోజుకూ పెరుగుతున్న కోతుల సంఖ్యని తగ్గించేందుకు అధికారులు కొత్త మార్గాలను వెతుకుతున్నారు. కోతుల ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ కోసం 2020 డిసెంబర్‌లో నిర్మల్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో మంకీ రెస్క్యూ, రిహాబిలిటేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఒక డాక్టర్, ఫార్మాసిస్టు, నలుగురు సిబ్బందిని ఈ సెంటర్‌లో నియమించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు కోతులను పట్టుకొని నిర్మల్‌కి తీసుకొస్తే అక్కడ వాటికి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తారు.కోతులను పట్టుకోవడానికి మంకీ క్యాచర్లు ఒక్కో కోతికి వెయ్యి రూపాయల వరకూ డిమాండ్ చేస్తున్నారు. అంటే సుమారు వంద కోతులకు రూ.లక్ష చెల్లించాలనమాట. అసలే నిధుల కొరత ఉండటంతో చేసేదేమిలేక అధికారులు చేతులెత్తేశారు. దాంతో ఓటర్లు కూడా తమ సమస్య పరిష్కారానికి పంచాయతీ ఎన్నికలే సరైన సమయమని డిసైడ్ అయ్యారు. కోతుల సమస్య తీర్చిన వాళ్లకే తమ ఓట్లు వేస్తామంటూ కండీషన్ పెట్టడంతో అభ్యర్థులు కూడా ఆ పనిలో పడ్డారు.

# ఆర్టీవో తనిఖీలు? ఆగిపోయిన ప్రైవేటు బస్సులు

హైదరాబాద్ ఫిబ్రవరి 13

బుధవారం తెల్లవారుజామున నగర వ్యాప్తంగా పలుచోట్ల ఆర్టీవో అధికారులు దాడులు జరిపారు. దాంతో పలు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను డ్రైవర్లు వనస్థలి పురం వద్ద నిలిపివేసారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్టీవో అధికారుల దాడులు పూర్తి అయ్యే వరకు బస్సు సీటి లోకి తీసుకొని వెళ్ళమని డ్రైవర్లు చెబుతున్నారు.

## జెపి దర్గాను సందర్శించిన "హీరో విశ్వక్ సేన్"

రంగారెడ్డి ఫిబ్రవరి 13

జిల్లా కొత్తూరు మండలం లో ఉన్న జేపీ దర్గాను సందర్శించారు ప్రముఖ సినీ హీరో విశ్వక్ సేన్. త్వరలో విడుదల కానున్న తన సినిమా లైలా విజయవంతం కావాలని కుటుంబ సభ్యులతో కలిసి దర్గాని దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ తను చిన్నతనం నుండి ఈ దర్గాకు వస్తుండేవాడినని ఈ మధ్య కాలంలో కొద్దిగా బిజీగా ఉండి రాలేకపోయానని, తన చిత్రం లైలా విడుదల సందర్భంగా రావడం జరిగింది అని అన్నారు. తెలుగు సినిమా పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత సాహు గారపాటి నిర్మించిన చిత్రం లైలా అని ఆయన వివరించారు. ఫన్, యాక్షన్, రొమాన్స్, ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ సినిమాలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్, ఆకాంక్ష శర్మ, కామాక్షి భాస్కర్ల కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా ప్రమోషన్స్‌కు మంచి స్పందన లభిస్తున్నదనీ లైలా చిత్రం ఫిబ్రవరి 14 తేదీన గ్రాండ్‌గా రిలీజ్ కాబోతున్నదని తెలిపారు. అదేవిధంగా స్థానిక మీడియా అడిగిన ప్రశ్నకు సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా నటుడు పృథ్వీరాజ్ చేసిన కామెంట్స్ పై సోషల్ మీడియాలో సినిమా బాయికాట్ చెయ్యాలని సోషల్ మీడియాలో ట్రెండ్ మొదలైందన్న వాటికి సమాధానం చెప్పడానికి నిరాకరించారు హీరో విశ్వక్ సేన్.

ఈ సందర్భంగా బాబాకు ప్రత్యేక చాదర్ పూలను సమర్పించగా స్థానిక భక్తులు హీరో విశ్వక్ సేన్ ను ఘనంగా స్వాగతం పలికారు.

## త్వరలో మాజీమంత్రి హరీష్ రావు పాదయాత్ర

సిద్దిపేట ఫిబ్రవరి 13

బీఆర్ఎస్ కీలక నేత మాజీమంత్రి హరీష్ రావు త్వరలో పాదయాత్ర చేయనున్నారు.

సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సంగమేశ్వర ఆలయం వద్ద హరీష్ పాదయాత్ర ప్రారంభించనున్నారు.ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో వారం రోజులపాటు 130 కి. మీ పాదయాత్రకు సిద్ధమయ్యారు. ఆయా గ్రామాల్లో రోజుకో సభ నిర్వహిస్తారు కాగా చివరి రోజు సభకు కేసీఆర్ హాజరుకానున్నారు.

## జబల్ పూర్ రోడ్డు ప్రమాదం మృతదేహాలను బంధువులకు అప్పగింత

సికింద్రాబాద్ ఫిబ్రవరి 13

మధ్యప్రదేశ్ జబల్పుర్లోని సిహోరా లో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన ఏడు మంది మృతదేహాలను గాంధీ ఆస్పత్రిలో పోలీసులు,డి ఎం హెచ్ ఓ ,రెవెన్యూ అధికారులువారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఉప్పల్ తహసీల్దార్ వాణి,సైఫాబాద్ జయ శ్రీ,మలక్ పేట్ డిప్యూటీ డి.ఎం.హెచ్. ఓ బిర్లిన్ మున్నిసా ల సమక్షంలో మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బాధిత కుటుంబ సభ్యులు బంధువులు కోరారు.

ఒక్కో కుటుంబానికి 50 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

43కౌలు రైతులకు సంక్షేమ, సమగ్ర చట్టం తీసుకురావాలి

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, బ్యాంకు రుణాలు ఇవ్వాలి

## సీపీఐ,కౌలు రైతుసంఘం నాయకుల డిమాండ్

దేవరకొండ ఫిబ్రవరి 13

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వు, బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులకు సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసారావు, కౌలు రైతు సంఘం నాయకులు కోదండ, మహమ్మద్ లు డిమాండ్ చేశారు.

ఈసందర్భంగా సిపిఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ ఏ.ఎమ్.ప్రసాద్ రాజు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో పోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులకు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90%, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70% వ్యవసాయం కౌలు వ్యవసాయమే అనేది స్పష్టమవుతుందన్నారు. కౌలు రైతులకు బ్యాంకుల నుంచి ఎలాంటి రుణాలు కానీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు కూడా ఇవ్వడం లేదన్నారు.

తక్షణమే కౌలు రైతులని ప్రభుత్వం గుర్తించి కౌలు రైతుల సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బ్యాంకులలో రుణాలు ఇచ్చి ప్రభుత్వము ద్వారా వచ్చే పథకాలు కూడా వర్తింప చేయాలని వారన్నారు. కౌలు గుర్తింపు కార్డు పొందలేని కౌలు రైతులకు కౌలు మిత్ర గ్రూపు ఏర్పాటు చేసి వడ్డీలేని పంట రుణాలు అందించాలన్నారు. భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేలు పెట్టుబడి సాయం అందించాలన్నారు. ఇటీవల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులు,కౌలు రైతులకు తక్షణమే ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు బాబు,బాషా, రమేష్, లక్ష్మయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ లోనే లోకల్ ఎలక్షన్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 13

తెలంగాణలో స్థానిక సంస్థల కాలపరిమితి ముగిసి ఏడాది కావస్తోంది.అయినా ఎన్నికల నిర్వహణపై క్లారిటీ రాలేదు. అప్పుడు ఇప్పుడు అంటూ చెప్పడం తప్ప ఒక తేదీని మాత్రం ప్రకటించలేదు. అయితే ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అదే సమయంలో అవసరమైన అధికారులకు శిక్షణ కూడా ఇస్తోంది. అయితే ప్రస్తుతం పదవతరగతి పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించడం సరికాదని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అంటోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి జయసింహా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్‌కు ప్రధానమైన పదవ తరగతి, ఇంటర్ పరీక్షల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు విద్యాభ్యాసంపై ప్రభావం పడుతుందని, దీంతో వారు ఏకాగ్రత కోల్పోయి తీవ్ర ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉన్నదని సంఘం నాయకులు పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు ముగిశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అలాగే గత ఐదేండ్లలో గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, వాటి తాలూకు బిల్లులు అందక సర్పంచ్‌లు ఆర్థికంగా కుదేలైపోయారని అన్నారు. వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి, ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరుతూ వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించకుండా వారిపై రేవంత్ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు సర్పంచులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ ఎన్నికలయ్యాక మాట మార్చడం సరికాదన్నారు. ఖచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, ఎస్సీ వర్గీకరణలో తగు న్యాయం చేసి ఎన్నికలు



నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రయత్నాలు చేస్తున్న పార్టీలు

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైందా? రేవంత్ సర్కార్ నిర్ణయంతో వివక్షాలు మల్లగుల్లాలు పడుతున్నాయా? సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా చేసిన ప్రకటనతో ఎలా చెయ్యాలనే ఆలోచనలో మిగతా పార్టీలు పడ్డాయా? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా అన్న ప్రశ్న బీఆర్ఎస్, బీజేపీలను వెంటాడుతోందా? తాము సిద్ధమేనని బీఆర్ఎస్ పైకి చెబుతోందా? దీనిపై ఇంకా నిర్ణయం వెల్లడించకుండా బీజేపీ ఎందుకు తాత్సారం చేస్తోంది?రేపో మాపో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకానుంది. దీనికి సంబంధించి ఒకొక్కటి క్లియర్ చేస్తూ వస్తోంది రేవంత్ సర్కార్. ఇందులో భాగంగా బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బీసీ డెడికేటెడ్ కమిషన్ రిపోర్టుపై ఉన్నతాధికారులతో చర్చించనున్నారు సీఎం రేవంత్ రెడ్డి. పంచాయితీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు, ఎన్నికల ఏర్పాట్లపై చర్చించనున్నారు. దీని తర్వాత సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు ఎన్ని విడతలుగా ఎన్నికలు నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం ఓ అంచనాకు రానుంది.ఇక రాజకీయాల విషయానికొద్దాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే పట్టుదలతో ఉన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. కులగణన సర్వే అసెంబ్లీ చర్చ సందర్భంగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. చట్టపరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాకుంటే పార్టీ పరంగా ఎన్నికల్లో 42 శాతం అమలు చేస్తామని కుండబద్దలు కొట్టేశారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 22 నుంచి 23 శాతం రిజర్వేషన్లు చట్టబద్దంగా వస్తాయి. మిగతా 20శాతం సీట్లను పార్టీ పరంగా కేటాయించాలనే నిర్ణయానికి ముఖ్యమంత్రి ఉన్నట్లు అధికార పార్టీల్లో చర్చ జరుగుతోంది.అధికార పార్టీ ఈ విధంగా చేస్తే.. మిగతా పార్టీలు కాంగ్రెస్ దారిలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. డెడికేటెడ్ సిఫార్సుల ప్రకారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ సీట్లకు 22 శాతం రిజర్వేషన్లు అధికారంగా అమలు చేస్తూనే మిగతా 20శాతం బీసీలకు టికెట్లు ఇవ్వాలని భావిస్తోంది. ఎంపీపీలు, జెడ్పీ ఛైర్మన్ ఎంపికలో దామాషా పాటించాలని నిర్ణయానికి వచ్చినట్టు పార్టీ వర్గాల మాట.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతం కేటాయిస్తే.. మిగతా పార్టీలపై ఒత్తిడి పెరగడం ఖాయం. దీనిపై ఇటు బీఆర్ఎస్, బీజేపీలో తేల్చుకోలేక పోతున్నాయి. ఇటీవల ఆయా పార్టీ సమావేశాల్లో దీనిపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. బీజేపీతోపాటు బీఆర్ఎస్ కూడా దీనిపై మల్లగుల్లాలు పడుతోంది. దీనిపై గతంలో కేటీఆర్ ఓ మాట ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా తాము కూడా 42 శాతం కేటాయిస్తామని చెప్పేశారు. కానీ.. పార్టీలో పరిస్థితులు ఆ స్థాయిలో లేవని అంటున్నారు. అధికారం పోయిన తర్వాత కేడర్ చెల్లాచెదురైంది. కేడర్ బలహీనం కావడంతో క్షేత్రస్థాయిలోకి వెళ్ల లేని పరిస్థితి కారు పార్టీ నేతలది.

ఇక బీజేపీ విషయానికొద్దాం.బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై సైలెంట్ అయిపోయింది. సిటీ, పట్టణాల్లో ఆ పార్టీ కొంత కేడర్ ఉంది. రూరల్లో మరింత వీక్‌గా కనిపిస్తోంది. ఇటీవల భర్తీ చేసిన పార్టీ మండల అధ్యక్ష పదవులు బీసీలకు 50 శాతం కేటాయించామని బయటకు చెబుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఈ విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో తెలియని సందిగ్ధంలో ఆ పార్టీ పడినట్లు తెలుస్తోంది. తెలంగాణలో 42 శాతం అమలు చేస్తే.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇదే నినాదం రావచ్చని అంటున్నారు. మరి బీసీలకు 42 శాతం అంశం బీజేపీ ఎలా హ్యాండిల్ చేస్తుందో చూడాలి.

# ఆందోళన బాటలో హలీం నిర్వాహకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 13

హైదరాబాద్‌లో హలీం నిర్వాహకులు ఆందోళన చేపట్టారు. తాము ఎంతో కష్టపడి ఏర్పాటు చేసుకున్న హలీం బట్టీలను కూల్చివేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ సిబ్బందిపై హలీం నిర్వాహకులు మండిపడుతున్నారు. అన్ని అనుమతులు తీసుకునే హలీం స్టాల్లు నిర్వహిస్తున్నామని, ఇలా చేసి మా పొట్ట కొట్టవద్దంటూ ప్రాధేయపడుతున్నారు. నగరంలో రంజాన్ మాసం వస్తుందంటే ఎక్కడ చూసినా హలీం సందడే కనబడుతుంది. రంజాన్ వస్తుందంటే చాలు.. ఎప్పుడెప్పుడు ఆస్వాదిద్దామా అని హలీం ప్రియులు ఎదురుచూస్తుంటారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంత ప్రత్యేకమైందో.. హలీం మీద ఉన్న ఇష్టం కూడా అంతే స్థాయిలో ఉంటుంది. జనాలు అంతగా ఇష్టపడే హలీంకి సంబంధించిన వ్యాపారాన్ని తమకు కాకుండా చేసి ఇలా ఇబ్బందులు పెడుతున్నారని హలీం నిర్వాహకులు చెబుతున్న మాట.నగరంలోని బంజారాహిల్స్ నలీంనగర్‌లో కొందరు హలీం నిర్వాహకులు రోడ్డెక్కారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా హలీం బట్టీలను కూల్చివేశారని మండిపడుతున్నారు. గత 30 ఏళ్లుగా ఇక్కడే హలీం విక్రయాలు సాగిస్తున్నామని, ఇదే తమ జీవనాధారమని ఇప్పుడు కొత్తగా ఇలా తమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయడం సరికాదని అంటున్నారు. మా తాతముత్తాతల దగ్గరి నుంచి ఏటా హలీం వ్యాపారం నిర్వహిస్తున్నామని, గతంలో ఎప్పుడూ ఇలా ఇబ్బందులు ఎదురవలేదని చెబుతున్నారు. మాలాంటి పేదలపైన ఇలా అధికారులు జులుం ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని, దీనిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని అంటున్నారు. రంజాన్ మాసం దృష్ట్యా ఒక నెల వ్యాపారం నిమిత్తం బట్టీ ఏర్పాటు చేసుకున్నామని, నెల గడిచిన తర్వాత తమంతట తామే వాటిని తొలగిస్తామని.. కానీ, ఇంతలో ఇలా చేసి తమను ఇబ్బందులు పెడుతున్నారని నిర్వాహకులు ఆందోళనతో చెబుతున్నారు.అయితే నిర్వాహకుల దయనీయ పరిస్థితి ఇలా ఉంటే, రోడ్డు పక్కన ఏర్పాటు చేసే హలీం బట్టీల ద్వారా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని.. అందుకే తొలగించాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు. ఈ మార్గంలో రాకపోకలు నిర్వహించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరిస్తున్నారు. నియమ నిబంధనలు అతిక్రమించి రోడ్డుకు ఇరువైపులా హలీం బట్టీలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు.

==================

# హైకమాండ్‌కు రేవంత్‌కు మధ్య దూరం

హైదరాబాద్, ఫిబ్రవరి 13

రాహుల్ గాంధీని కలిసేందుకు రేవంత్ చేసే ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. తమ మధ్య గ్యాప్ లేదని రేవంత్ అంటున్నారు. కానీ మంత్రివర్గ విస్తరణకూ అనుమతి రాకపోవడంతో అనుమానాలు పెరుగుతున్నాయి

మంగళవారం కాంగ్రెస్ ముఖ్య నేత, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వరంగల్ టూర్ పెట్టుకున్నారు. అక్కడ ఓ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత ఆయన రైల్లో చెన్నై వెళ్లాల్సి ఉంది. అయితే ఈ పర్యటనకు రాహుల్ బయలుదేరక ముందే క్యాన్సిల్ అయింది. అసలు ఖరారు అయినట్లుగా ఎవరికీ సమాచారం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలియదు. అందరికీ క్యాన్సిల్ అయిన సమాచారమే తెలిసింది. రాహుల్ వస్తూంటే.. తమ పార్టీ ప్రభుత్వం ఉన్న రాష్ట్ర సీఎంకు సమాచారం ఇవ్వరా ? అన్న చర్చ జరుగుతోంది. రాహుల్ కు.. రేవంత్ కు మధ్య గ్యాప్ ఉందని జరుగుతున్న ప్రచారానికి ఇది మరింత బలం చేకూరుస్తోంది. రాహుల్ గాంధీతో నాకు గ్యాప్ లేదు .. నేనే ఆయన అపాయింట్ మెంట్ అడగలేదు అని ఇటీవల ఢిల్లీలో రేవంత్ రెడ్డి మీడియాకు చెప్పుకున్నారు. ఇలా చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందంటేనే సమస్య ప్రారంభమయిందని రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ ఓ స్పష్టత వస్తుంది. చాలా కాలంగా రాహుల్ గాంధీ .. రేవంత్ రెడ్డిని కలవడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో మాత్రమే అధికారంలో ఉంది. ఏ పార్టీకి అయినా ముఖ్యమంత్రులు కీలకం. అందుకే కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశాలకు..ఆ కార్యక్రమాలకు రేవంత్ రెడ్డిని పిలుస్తున్నారు. స్టార్ క్యాంపెయినర్లుగా జాబితాలో చేరుస్తున్నారు. కానీ రాహుల్ గాంధీ ఆయనకు ప్రత్యేకంగా సమయం ఇవ్వడం లేదు. తెలంగాణ మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు ఏడాదిగా చేస్తున్న ప్రయత్నాలు విఫలం అవుతున్నాయి. తాను సమర్పించిన జాబితా విషయంలో అభ్యంతరాలు ఉన్నందునే పర్మిషన్ ఇవ్వడం లేదనుకున్న రేవంత్ రెడ్డి తన జాబితా ఏమీ లేదని అంతా హైకమాండ్ కష్టమేనని వారు ఎవరితో ప్రమాణం చేయించమంటే వారితో చేయిస్తానని ఢిల్లీలో ప్రకటించారు. అదే సమయంలో రేవంత్ రెడ్డికి పార్టీపై పట్టు తగ్గించేందుకు హైకమాండ్ ప్లాన్ చేస్తోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించబోతున్నట్లుగా హైకమాండ్ లీకులు ఇచ్చింది. ఎప్పుడూ లేని విధంగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించాలని నిర్ణయించారు. ఎస్సీ,ఎస్టీ, రెడ్డి, ముస్లిం సామాజికవర్గాల నేతలకు అవకాశం ఇవ్వనున్నారు. అలాగే పార్టీలోని ఇతర పదవుల భర్తీపైనా ప్రకటన చేయనున్నారు. కానీ మంత్రి వర్గ విస్తరణకు మాత్రం హైమాండ్ ఇంకా ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. ఢిల్లీ వెళ్తున్నారు...కాంగ్రెస్ పెద్దల్ని కలుస్తున్నారు కానీ రాహుల్ ను మాత్రం రేవంత్ కలవలేకపోతున్నారు. దీంతో ఆయనకు రాహుల్ కు మధ్య గ్యాప్ ఉందన్న ప్రచారం జరుగుతోంది. దాన్ని పూడ్చడానికి అయినా ఓ సారి రాహుల్ తో భేటీ కావాలని రేవంత్ అనుకుంటున్నారు. కానీ అవకాశం మాత్రం రావడం లేదు. మంత్రివర్గాన్ని విస్తరించకపోవడం వల్ల పాలనపై ప్రభావం పడుతోందన్న అసంతృప్తి వ్యక్తమవుతున్నా.. హైకమాండ్ ఇదే పద్దతిలో ఉంది. రేవంత్ రెడ్డికి ఇచ్చే ప్రాధాన్యతను తగ్గించే క్రమంలోనే ఇదంతా చేస్తున్నారని రాజకీయవర్గాలు అంటున్నాయి. ఈ ప్రచారాన్ని తగ్గించుకోవడానికి రేవంత్ అర్జంట్ గా రాహుల్ తో సమావేశం కావాల్సి ఉంది. మరి సాధ్యమవుతుందా ?

## ఘనంగా ప్రారంభమైన లింగంపల్లి ఎల్లమ్మ జాతర

నారాయణపేటఫిబ్రవరి 13

నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం లింగంపల్లి గ్రామంలో వెలిసిన ఎల్లమ్మ దేవాలయంలో నేడు ఆలయ వంశపారంపర్యం పూజారి అయిన సాయమ్మ నోటికి తాళం వేసే ఘట్టం తో జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ జాతర ఐదు మంగళవారాల పాటు కొనసాగుతాయి. మంగళవారం మధ్యాహ్నం సాయమ్మ నోటికి తాళం వేసిన తర్వాత ఆమె పెద్ద బోనం ఎత్తుకొని ఆలయ ప్రదక్షిణ చేసిన తర్వాత భక్తులు తమ మొక్కులను చెల్లిస్తారు.కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ఎల్లమ్మ తల్లికి పేరు కోర్కెలు తీరినవారు మొక్కులు కోళ్లు మేకల రూపంలో చెల్లిస్తారు ఈ జాతర మహోత్సవాలకు మన రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర ల నుండి పెద్దఎత్తున భక్తులు హాజరవుతారు.

## కూకట్ పల్లి లో 1.150కేజీల గంజాయి పట్టివేత

కూకట్ పల్లి ఫిబ్రవరి 13

కుకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కైతలాపూర్ లో గంజాయి అమ్ముతున్నారు అని విశ్వసనీయ సమాచారంతో ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్, బిబిఅజితి,నాగరాజు బృందం తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలలో భాగంగా గంజాయి విక్రయిస్తున్న సమీర్ (23) కొల్లేటి సాయి కుమార్ (19) లను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 1.150 కేజీల గంజాయిని,2 మొబైల్ ఫోన్లను, ఒక బైకును స్వాధీనం చేసుకుని బాలానగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు..

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ ఫిబ్రవరి 13

ఇసుకాసురులపై కఠినంగా వ్యవహరించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశించారు. జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్లు, స్టాక్ పాయింట్లు భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇకరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## కీసర ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

మేడ్చల్ ఫిబ్రవరి 13 కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. చైర్మన్ నారాయణ శర్మ, తదితరులచే మహేందర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

## కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన

హన్మకొండహనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. తమకు నాణ్యమైన ఆహారం అందించడం లేదని, మెస్ సదుపాయం సరిగ్గా లేదని,శుభ్రత కూడా పాటించడం లేదంటూ యూనివర్సిటీ మెస్ ముందు బైటాయించి వందల మంది విద్యార్థులు ఆందోళన చేపట్టారు.

# ఏప్రిల్‌లో తెలంగాణ సీఎస్ శాంతికుమారి రిటైర్మెంట్..

హైదరాబాద్, ఫిబ్రవరి 13

అతిపెద్ద పోస్ట్‌లో ఉన్న లేడీ ఆఫీసర్ తీరుతో అధికారులంతా విసిగిపోయారట. తమను పట్టించుకోకపోవడంతో ఇన్నాళ్లూ ఆవేదన పడ్డారట. సమస్యలపై స్పందించకపోయినా సర్దుకుపోయారట. ఉన్నతాధికారులు రిక్వెస్ట్ చేస్తే కూడా ఆ అధికారి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదట. ఇవన్నీ మనసులో పెట్టుకుని బాధ పడుతున్న అధికారులంతా..ఇప్పుడు ఒక్కసారిగా రిలాక్స్ అవుతున్నారట. కారణం త్వరలోనే ఆ పెద్ద ఆఫీసర్ రిటైర్ కాబోతున్నారట. ఇంతకీ ఎవరా ఆఫీసర్ అంటే సీఎస్ శాంతికుమారి అంటున్నారు.తెలంగాణ మొట్టమొదటి మహిళా సీఎస్‌గా 2023 జనవరిలో పదవీ బాధ్యతలు చేపట్టారు శాంతికుమారి. పాలనాపరంగా బయట పెద్దగా వివాదాలు, విమర్శలు లేకపోయినా..సహచర అధికారుల్లో మాత్రం శాంతికుమారి తీరుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సీఎం తర్వాత ప్రభుత్వ పెద్దగా, మిగతా ఎయాల నుంచి మొదలు ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులందరికీ బాస్ స్థానంలో ఉన్న శాంతికుమారి అందుకు తగ్గట్టుగా వ్యవహరించడం లేదని చాలాకాలంగా విమర్శలు ఉన్నాయి. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఏ మాత్రం పట్టించుకునేవారు కాదని టాక్సెక్రటేరియట్‌లో వివిధ శాఖలకు అధిపతులుగా పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులతోనూ సీఎస్ శాంతికుమారి సఖ్యతగా ఉండేవారు కాదని తెలుస్తోంది. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు కూడా సమయం ఇచ్చేవారు కాదని అధికారులు వాపోతున్నారట.కలెక్టర్లు తమ జిల్లాలకు సంబంధించిన అంశాలపై అపాయింట్‌మెంట్ అడిగినా శాంతి కుమారి స్పందించేవారు కాదని అంటున్నారు. ఇక ఐఏఎస్ అధికారులందరికి పెద్దగా ఉన్న శాంతికుమారి వారి సమస్యలు, ఇబ్బందులను ఏ మాత్రం పట్టించుకునేవారు కాదని, దీంతో అధికారులంతా అమె తీరుపై విసిగిపోయారన్న చర్చ జరుగుతోంది.ఇక అధికారులతోనే కాదు మంత్రులతోనూ సీఎం శాంతికుమారి ఇలానే వ్యవహరించేవారన్న టాక్ వినిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని మినహా మంత్రులను కూడా పెద్దగా పట్టించుకోరట. మంత్రులు, ఐఏఎస్ అధికారుల పరిస్థితే ఇలా ఉంటే సామాన్యుల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వివిధ సమస్యలపై సెక్రటేరియట్‌కు వచ్చే విజిటర్స్‌ను సీఎస్ శాంతి కుమారి అస్సలు కలిసేవారు కాదట. గతేడాది నవంబర్‌లో సడెన్‌గా పది రోజుల పాటు అమెరికా పర్యటనకు వెళ్లారు శాంతి కుమారి.అయినా ఎవ్వరికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించలేదు. దీంతో అప్పుడు ఆమె స్థాయిలో క్లియర్ చేయాల్సిన ఫైళ్లన్ని పెండింగ్‌లో పడిపోయి పాలనపై ప్రభావం పడిందట. ఇలా ప్రభుత్వ అధికారుల్లో ఆమె తీరుపై చాలా అసంతృప్తి వ్యక్తం అవుతుందట. కానీ కక్కలేక మింగలేక అన్నట్లు ఉన్నతాధికారి కాబట్టి లోలోన బాధపడుతూ వస్తున్నారట. అయితే త్వరలోనే ఆమె రిటైర్ కాబోతుండటంతో ఐఏఎస్ అధికారులంతా బిగ్ రిలీఫ్‌గా ఫీల్ అవుతున్నారట. కొత్తగా వచ్చే సీఎస్ అయినా తమకు తగిన ప్రాధాన్యత ఇచ్చి, సమస్యలను పట్టించుకోవాలని కోరుకుంటున్నారట సెక్రటేరియట్ ఉద్యోగులు

# హైదరాబాద్ లో ఠాగూర్ సీన్ రిపీట్....

హైదరాబాద్, ఫిబ్రవరి 13వ్యాధి వచ్చిందంటే ఆస్పత్రికి వెళ్లడానికి కూడా ఈ రోజుల్లో చాలా మంది భయపడుతున్నారు. టెస్టులు, ట్రీట్‌మెంట్ పేరుతో ఆస్పత్రులు వేలకు వేలు వసూలు చేస్తున్నాయి. కార్పొరేట్ ఆస్పత్రుల బిల్లులు అయితే లక్షల్లోనే ఉంటున్నాయి. అందుకే చాలా మంది ప్రైవేటు ఆస్పత్రి అంటేనే హడలి పోతున్నారు. వ్యాధి భయం కన్నా ఫీజుల భయమే వారిని టెన్షన్ పెడుతోంది. చాలా ఆస్పత్రుల్లో ఠాగూర్ తరహా సీన్లు కూడా రిపీట్ అవుతున్నాయి. తాజాగా హైదరాబాద్)లోని ఓ ఆస్పత్రి ఠాగూర్ సినిమా సీన్‌ను రిపీట్ చేసింది. చనిపోయిన రోగిరి రెండు రోజులు ట్రీట్‌మెంట్ చేసి లక్షల రూపాయల బిల్లు వేసింది. చివరకు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లాలని సూచించింది. అక్కడకు వెళ్లాక అసలు విషయం తెలిసింది. రెండు రోజుల క్రితమే రోగి చనిరిపోయినట్లు వెల్లడించారు. దీంతో బాధిత కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోలన చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడ జిల్లాకు చెందిన సుహాసిని(26) కళ్లు తిరిగి పడిపోవడంతో నెల క్రితం మియాపూర్‌లోని ఓ హాస్పిటల్‌కు బంధువుల తీసుకువచ్చారు. చికిత్స పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసినా ఎలాంటి పురోగతి కనిపించలేదు. దీంతో చివరకు డబ్బులు కట్టలేని పరిస్థితి వచ్చింది. దీంతో చేసేది లేక వైద్యులు నిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించారు. నిమ్స్‌కు తరలించగా.. సుహాసిని చనిపోయి రెండు రోజులైందని వెల్లడించారు. దీంతో ఆమె బంధులు షాక్ అయ్యారు.దీంతో రెండు రోజులు ప్రైవేటు ఆస్పత్రి వైద్యులు డబ్బుల కోసం శవానికి చికిత్స చేసినట్లు డ్రామా ఆడారన్న విషయం అర్థమైంది. దీంతో బాధిత కుటుంబీకులు, బంధువులు ఆస్పత్రికి చేరుకుని ఆందోళన చేశారు. రెండు రోజుల క్రితం చనిపోయినా ఎందుకు సమాచారం ఇవ్వలేదని, ట్రీట్‌మెంట్ పేరుతో డ్రామాలాడారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బుల కోసం ఇంత దిగజారుతారా అని నిలదీశారు.ట్రీట్‌మెంట్ చేసిన ఘటనపై మీడియాలో వచ్చిన వార్తలను చూసిన తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహసీరియస్ అయ్యారు. ప్రైవేటు ఆస్పత్రి ఘటనపై విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఫిబ్రవరి 10న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మియాపూర్‌లోని ఆస్పత్రికి వెళ్లారు, అయితే సిబ్బంది వారిని లోనికి అనుమతించలేదు. మీడియా అక్కడకు చేరుకోవడంతో మీడియాను అపి అధికారులను అనుమతించారు.

# తారకరామ కళ్యాణమండప పునఃనిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలి

## జీవీఎంసీ అధికారులను ఉద్దేశించి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆగ్రహం

గాజువాక : ఫిబ్రవరి 13

దివంగత ఎం.వి.వి.ఎస్.మూర్తి సుమారు మూడు దశాబ్దాల క్రితం అందుబాటులోకి తీసుకువచ్చిన తారకరామ కళ్యాణమండప పునఃనిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. తెలుగు జాతి కీర్తి పతాకం నందమూరి తారక రామారావు మీద అభిమానంతో పేరుతో ఎం.వి.వి.ఎస్.మూర్తి అప్పట్లో , ఈ కళ్యాణ మండపం నిర్మించారన్నారు. ఇదే విషయమై ఆయన బుధవారం ఉదయం మీడియాతో మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతం తుంగ్లాంలో 1995వ సంవత్సరంలో అప్పటి విశాఖ ఎం.పీ ఎం.వి.వి.ఎస్.మూర్తి మూర్తి ఎంపీ నిధులతో తారకరామా కళ్యాణ మండపాన్ని స్థానిక ప్రజల అవసరాల కోసం నిర్మించారని తెలియజేశారు. అయితే కాలక్రమంలో మండపం మరమ్మతులకు గురి కావడంతో జీవీఎంసీ పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది మార్చి 12వ తేదీన టెండర్లను కూడా పిలిచి.. జీవీఎంసీ గుర్తింపు పొందిన ఎస్.ఎన్.ఎంటర్ప్రైజెస్ కు నిర్మాణ పనులను అప్పగించిందన్నారు. ఈ క్రమంలోనే నేల సామర్థ్యాన్ని తెలియజేసే సాయిల్ టెస్ట్ పరీక్షలు కూడా విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ప్రారంభించి పునాదులు తవ్విన దశలో కళ్యాణ మండపం నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు. కళ్యాణ మండపం నిర్మించే ప్రాంతంలో చెరువు ఉందని కారణం చెబుతూ జీవీఎంసీ అధికారులే నిర్మాణాన్ని నిలిపివేయించారన్నారు. ఈ ప్రాంతంలో జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ (సి.ఈ) గా బాధ్యతలు స్వీకరించిన పి.శివ ప్రసాద్ రాజు వచ్చిన తర్వాతే నిర్మాణ పనులను నిలిచిపోయాయని రామ్ ఆరోపించారు. ఈ క్రమంలోనే స్థానికులు ఆందోళన చెందుతున్నారని రామ్ పేర్కొన్నారు. దివంగత ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు కూడా గతంలో కళ్యాణమండపం నిర్మాణ పనులలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్నారని, ఈ సందర్భంగా రామ్ తెలిపారు. భవన నిర్మాణానికి అన్ని రకాల అనుమతులను ఇచ్చిన జీవీఎంసీ ఇప్పుడు పనులకు అడ్డు చెప్పడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు అన్నింటిలోకి గాజువాక నియోజకవర్గం లోనే ప్రజలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. గాజువాక ఎమ్మెల్యే మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న పల్లా శ్రీనివాసరావు నియోజకవర్గం గాజువాక లోనే ఉన్న తుంగ్లం గ్రామంలో అభివృద్ధి పనులకు.. అధికారులు అడ్డు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. పరిస్థితి ఇక్కడే ఇలా ఉంటే రాష్ట్రంలో మిగిలిన ప్రాంతంలో అభివృద్ధి పనులు ఏ విధంగా కొనసాగుతాయని రామ్ సందేహం వ్యక్తం చేశారు. తక్షణమే జీవీఎంసీ అధికారులు కళ్యాణ మండపం పనులు ప్రారంభమయ్యే విధంగా అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళతామన్నారు.

మరోవైపు విశాఖ ప్రస్తుత ఎంపీగా వ్యవహరిస్తున్న భరత్.. తన తాత ఎంవీవీఎస్ మూర్తి ఎన్టీఆర్ మీద అభిమానంతో నిర్మించిన కళ్యాణ మండపం తిరిగి ప్రజలకు అందుబాటులోకి రావడంలో కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాకి శ్రీదేవి, ఎక్స్ కౌన్సిలర్, కొల్లి అప్పల రెడ్డి, అధ్యక్షులు గ్రామ అభివృద్ధి సంఘం , కోన తాతారావు, సలాది అచ్చిబాబు, నావన సింహాచలం, పెట్లి అర్జున్, బలంకి అప్పారావు, డాక్టర్ శ్రీనివాస్, మజ్జి రాజు, ఎం.ఎల్.పి.రాజు, అధిక సంఖ్యలో మహిళలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కులగణన తప్పల తడక...

గోదావరిఖని: తెలంగాణ రాష్ట్రంలోని బిసిలను అనుగదొక్కెందుకే రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నాడు... అత్యధిక జనాభా కలిగిన బిసిలను అనుగదోక్కేందుకే కులగణన పేరుతో సర్వే చేపట్టిందని... కులగణన సర్వే అంతా తప్పుల తడకని... కాంగ్రెస్ పార్టీ అంటేనే మె?సానికి కెరాఫ్ అడ్రస్ అని రీ సర్వే నిర్వహించకుంటే బీసీల పక్షాన ఉద్యమం చేస్తామని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ హెచ్చరించారు. 14న గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నిర్వహించే బిసి రౌండ్ టేబుల్ సమావేశం కు అందరూ హాజరుకావాలని ఆయన పిలుపు నిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోమాజీ కోరుకంటి చందర్ మాట్లాడుతూ... సర్వేలో పేరుతో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి ఓసీల జనాభాను పెంచారన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సకలజనుల కుటుంబాల సర్వేకు ప్రస్తుతం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగనన సర్వేను ఆ పార్టీకి సంబంధించిన నేతలే తప్పుపడుతున్నారని, అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో మార్పు రావడంలేదని విమర్శించారు. బీసీ కులాలు ఐక్యం కావలసిన అవసరం ఉందని ఈనెల 14న గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఉదయం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ సమావేశానికి బీసీ ఉప కులాలు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. బీసీ వర్గాలకు జరిగిన అన్యాయం పై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సర్వే పేరుతో బీసీ ఉపకులాల వర్గాలకు చేసిన అన్యాయంతో కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని స్పష్టం చేశారు. కుల గణన సర్వేలో 5న్నర శాతం బిసి జనాభా తగ్గించి దాదాపు 22 లక్షల మంది లేనట్టుగా చేసింది రేవంత్ సర్కార్ అన్నారు.

# అనూషకు డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం

విశాఖపట్నం, ఫిబ్రవరి 13

విశాఖ తహసీల్దార్ గా పని చేస్తూ గత ఏడాది హత్యకు గురైన రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం లభించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామిని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుంది. అనూషకు డిప్యూటీ తహసీల్దార్ గా నియమించేందుకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అనూష ప్రభుత్వానికి, మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపింది.

# కేరళ,పర్యటనలో పవన్ కళ్యాణ్

విజయవాడ

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు పుణ్య క్షేత్రాలు దర్శించుకునే యాత్రకి బుధవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కేరళలోని కొచ్చి విమానాశ్రయానికి ఉదయం చేరుకున్నారు. మొదటిరోజు కొచ్చి సమీపంలోని శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకున్నారు.

# ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తిరుపతి ఫిబ్రవరి 13

తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగేశ్వర నగర్ లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు భవన కార్మికుడు గోపి (45) గా పోలీసులు గుర్తించారు. గోపి నివాసం ఉంటున్న ఇంటి తలుపులు మూడు రోజులుగా తీయకపోగా, గది నుండి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి భార్య చందన గోపి తో గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయింది. గోపి మద్యానికి బానిసై వంటరి జీవితాన్ని భరించలేకే ఆత్మహత్య కు పాల్పడ్డాడు. తిరుపతి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏలూరు రెండో పట్టణం గన్ బజార్ మస్జిద్ వద్ద ఉద్రిక్తత

ఏలూరు ఫిబ్రవరి 13

బుధవారం నాడు గన్ బజార్ మసీదు దగ్గర ఉద్రిక్తత నెలకింది. వక్ఫ్ బోర్డ్ భూమి వివాదంలో చెలరేగిన ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. భారీ సంఖ్యలో ఇరువర్గాలు చెరుకున్నాయి.

# బర్డ్స్ఫ్లూ కలకలంతో అప్రమత్తమైన తెలంగాణ సర్కార్

హైదరాబాద్ ఫిబ్రవరి 13

తెలంగాణ ప్రభుత్వం బర్డ్ ఫ్లూ పై అప్రమత్తమయింది. రాష్ట్ర సరిహద్దుల్లో 24 చెక్పోస్టు ఏర్పాటు చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు చెక్పోస్టులు, భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట దగ్గర చెక్పోస్టు ఏర్పాటు అయింది. ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న కోళ్ల వాహనాలను వెనక్కి పంపుతున్నారు. బర్డ్స్ఫ్లూపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశం జారీ అయ్యాయి.

# ఇనుముల శంకరయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన నాయకులు

మంథని ఫిబ్రవరి 13

మంథని మాజీ ఉపసర్పంచ్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఇనుముల సతీష్ తండ్రి అటవీ శాఖ విశ్రాంత ఉద్యోగి ఇనుముల శంకరయ్య బుధవారం అకాల మృతి చెందారు. శంకరయ్య మృతి పట్ల పలువురు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంథని పట్టణంలోని భగత్ నగర్ లో గల వారి నివాసానికి పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, బంధుమిత్రులు వెళ్లి అయిన భౌతిక కాయానికి నివాళు లర్పించారు. మంథని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా, మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు అజీమ్ ఖాన్, ఆకుల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్రు సురేష్ రెడ్డి,వికే రవి, నక్క నాగేంద్ర, కొట్టే రమేష్, జిల్లా ఆర్టిఏ మెంబర్ మంతెన సురేష్, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ, విద్యార్థి నాయకులు బెజ్జంకి డిగంబర్, సిఐటియు నాయకుడు బూడిద గణేష్ లు ఇనుముల సతీష్ ఇంటికి వెళ్లి వారి తండ్రి శంకరయ్య మృతదేహానికి నివాళులర్పించి ఇనుముల సతీష్ ను ఓదార్చారు. 35 సంవత్సరాల పాటు అటవీ శాఖ లో ఉద్యోగిగా పని చేసి పదవి విరమణ పొందిన తర్వాత అందరికీ తలలో నాలికలాగా మెదిగిన శంకరయ్య అకాల మృతి అందరికి తీరనిలోటు అన్నారు.

# మేడ్చల్ శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థినీ ఆత్మహత్యాయత్నం

మేడ్చల్ ఫిబ్రవరి 13 మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో దారుణం చోటుచేసుకుంది. ఫీజు కట్టలేదని పదవ తరగతి విద్యార్థిని అఖిల(16) ను ప్రిన్సిపాల్ ఫీజు కట్టలేదని అందరి ముందు తిట్టడంతో మనస్థాపానికి గురైన విద్యార్థిని ఆత్మహత్యయత్నం చేయడం జరిగింది. చికిత్స నిమిత్తం యశోద హాస్పిటల్ కు తరలించారు. విద్యార్థిని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని సమాచారం.

# తిరుపతిలో సాధువుల ఆమరణ దీక్ష

తిరుపతి ఫిబ్రవరి 13

తిరుపతిలో సాధువులు అమరణ దీక్షకు దిగారు. టీటీడీ పరిపాలన భవనం ముందు దీక్ష చేపట్టారు. అలిపిరి శ్రీవారి పాదాల వద్ద ముంతాజ్ పేరుతో హోటల్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని శ్రీనివాసానంద స్వామి పోరాటం చేస్తున్నారు. తిరుమల ప్రక్షాళన అన్న చంద్రబాబు, సనాతన ధర్మం అన్న పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.

# శ్రీకాళహస్తిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

## మంత్రి ఆనం ను ఆహ్వానించిన ఆర్చకులు, అధికారులు

అమరావతి ఫిబ్రవరి 13

శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం యొక్క మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ఆలయ కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు కలిసి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యేలా అధికారిక ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి ఉత్సవాల ప్రత్యేకతను మంత్రి కి వివరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు చిత్రపటాని అందించి వేద పండితుల ద్వారా వేదాశీర్వాదాన్ని మంత్రికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అగస్త్య మహర్షిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

కొచ్చిన్ ఫిబ్రవరి 13

కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్షేత్ర సందర్శనలోఅయన వెంట కుమారుడు అకీరా, టిటిడి సభ్యుడు ఆనందసాయి పాల్గొన్నారు

# సితార సెంటర్లోని కాశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్లో అగ్ని ప్రమాదం

విజయవాడ ఫిబ్రవరి 13

సితార సెంటర్లోని కాశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్లో అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. లోపల గ్యాస్ సిలిండర్ బండ పేలినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న భవానీపురం పోలీసులు హుటాహుటిన ఎగ్జిబిషన్ ప్రాంతానికి చేరుకొని ఫైర్ సిబ్బందితో కలసి మంటలను అదుపుచేసేందు ప్రయత్నం చేసారు. మూడు ఫైర్ ఇంజిన్లుతో మంటలను అదుపు చేస్తున్నారు.

# ప్రభుత్వాన్ని హెచ్చరించిన చికోటి ప్రవీణ్

హైదరాబాద్ ఫిబ్రవరి 13

తప్పచబుత్ర జిర్ర హనుమాన్ ఆలయంలో శివ లింగం వెనుక మాంసం పడేసిన ఘటనపై బీజేపి నేత చికోటి ప్రవీణ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో హిందూ దేవాలయాలకు ఆలయం అర్చకులకు హిందువులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి ఆలయంలో సీసీ కెమెరాలు అమర్చి వాటిని కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేయాలి. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలి అని హెచ్చరించారు. మాంసం పడేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ఐఐటి జేఈఈ మెయిన్ 2025(ఫస్ట్ సెషన్) ఫలితాలలో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్ఫిబ్రవరి 13

2025 (ఫస్ట్ సెషన్)ఐఐటి జేఈఈ మెయిన్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా నగరంలోని వావిలాల పల్లి లోని

టైనీ టాట్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్.వి నరేందర్ రెడ్డి, తమ విద్యార్థులు జేఈఈ మెయిన్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈ పరీక్షలో అనిరుద్ సాయి 99.90 పర్సంటైల్ వమిక 99.88 పర్సంటైల్ ఈ. అంకిత్ సాయి 99.81 పర్సంటైల్ సాయి సుముఖ 99.69 పర్సంటైల్ విశాల్ 99.61 పర్సంటైల్ రిషికేష్ 99.53 పర్సంటైల్ రామ సుమిత్ 99.51 పర్సంటైల్, అబ్దుల్ హక్ 99.48పర్సంటైల్ అబ్దుల్ జిషన్, 99.41పర్సంటైల్ శశి ప్రీతం 99.38పర్సంటైల్ ఈ కార్తీక్ రెడ్డి 99.09 పర్సంటైల్, 99 ఆపై పర్సంటైల్ సాధించిన విద్యార్థుల సంఖ్య 11, 98 ఆపై పర్సంటైల్ సాధించిన విద్యార్థుల సంఖ్య 53 తో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా పేర్కొన్నారు.

విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ డాక్టర్.వి నరేందర్ రెడ్డి, కష్టపడి సాధించిన ఫలితాలు అందరికి ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించబడే ప్రత్యేక శిక్షణ, సీనియర్ అధ్యాపకుల మార్గదర్శకత్వం, అభ్యాసం ద్వారా మాత్రమే ఈ అద్భుత ఫలితాలు సాధించగలిగినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఖమ్మంలో కాలేజ్ అమ్మాయిల పోస్ట్‌కార్డ్ ఉద్యమం - స్కూటీ గ్యారంటీపై నిరసన





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఫిబ్రవరి 13:ఖమ్మంలో నేడు పలు ప్రాంతాల్లో కాలేజ్ అమ్మాయిలు పోస్ట్‌కార్డ్ ఉద్యమాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'స్కూటీ గ్యారంటీ' ఇప్పటి వరకు అమలు చేయలేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 18 ఏళ్లు పైబడిన యువతులకు ఉచిత స్కూటీ అందిస్తామని హామీ ఇచ్చింది. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తున్నా ఈ హామీపై ఎలాంటి ప్రకటన లేకపోవడంతో కాలేజ్ అమ్మాయిలు నిరసన వ్యక్తం చేస్తున్నారు . ఈ నిరసనలో భాగంగా ప్రధాన పోస్టాఫీసులు , ప్రభుత్వ కార్యాలయాల వద్ద విద్యార్థినులు పోస్ట్‌కార్డులు పంపిస్తూ , తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు . ప్రభుత్వం వెంటనే తమ హామీని అమలు చేయాలని, లేకుంటే ఉ ద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని విద్యార్థినులు హెచ్చరించారు. స్కూటీ గ్యారంటీ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విద్యార్థినుల డిమాండ్.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు: వైరా ఏసీపీ రహెమాన్



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఫిబ్రవరి 13:సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసీపీ రహెమాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాట్సాప్ , ఫేస్బుక్ , ట్విట్టర్ , ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించే విధంగా, ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారు అని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్‌లను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. కాబట్టి, సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని సూచించారు.

# నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## మున్నేరు నదీ పరివాహక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఫిబ్రవరి 13:ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచికంటి నగర్, బొక్కలగడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి నీటీ ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సిసి ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసుకున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఉన్న శివ సత్తులతో మాట్లాడుతూ, మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, జవాను, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇది ప్రజాస్వామ్యమా అప్రజాస్వామ్యమా?

**అధికారులు ప్రజల కోసం పని చేస్తారా లేక ప్రజాప్రతినిధుల కోసమే ఉద్యోగాలు చేస్తారా!**

**అధికార పార్టీలో ఉంటే ఫోర్జరీ సంతకాల పాస్ పుస్తకాలపైనైన సర్వేలకు సిద్ధం!**


**స్వయంగా కలెక్టర్,ఆర్డిఓ,తహశీల్దార్ సర్వేయర్లకు ఫిర్యాదు చేసినా నకిలీ పాస్ పుస్తకం పై సర్వే ఆగేది లేదాయే!**


**అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో నిజమైన రైతులకు ఇబ్బందులు ఎదురు అవుతున్న పట్టించుకునే వారే లేక పాయే!**

**తాతల,తండ్రుల నుండి సంక్రమించిన ఆస్తిని అప్పనంగా కొట్టేయాలని చూస్తున్న వైనం పై పలు కథనాలు పత్రికలలో వచ్చిన తగ్గని అధికారులు**

**తహశీల్దార్ (ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్) తలుచుకుంటే తప్పుడు పాస్ పుస్తకమైన సర్వేకు రెడీ**







సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 13:సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 106 లో దొండపాడు గ్రామానికి చెందిన కలగొట్ల రామకోటమ్మ భర్త రాంరెడ్డి రెవెన్యూ రికార్డులను ట్యాంపరింగ్ చేసి తప్పుడు ధ్రువపత్రాలు మరియు రెవెన్యూ అధికారుల సంతకాల ఫోర్జరీ చేశారని బి/251/2021, 2021 ఆగస్టు 6న నాటి చింతలపాలెం తహసీల్దార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వారిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం జరిగింది. ఇట్టి విషయమై నాటి చింతలపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ 204/2022/ఎస్ ఐ - ఆర్ 5/2022 తేదీ 30.12. 2022న కలగొట్ల రామకోటమ్మ భర్త రామిరెడ్డికి సర్వే నెంబర్ 106 నందు భూమి ఉన్నదా? ఉంటే వారికి ఏ విధంగా సంక్రమించిందని విషయంపై నివేదిక ను ఇవ్వవలసిందిగా చింతలపాలెం తహశీల్దార్ కార్యాలయం ను కోరడంతో నాటి తహశీల్దార్ ఎండి వాజిద్ అలీ లేఖ నెంబర్ బి/22/2023 తేదీ 20.01.2023 న నాటి సర్వే నివేదిక మరియు మండల అదనపు గిర్ధావర్ నివేదికలను జతపరిచి వదినేపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 106 లో కలగొట్ల రామకోటమ్మ భర్త రామిరెడ్డి పేరున ఎలాంటి భూమి లేదని తేల్చి చెప్పడం జరిగింది. అయినా తాతల, తండ్రుల నుండి కాచిరాజు ఐతరాజు ప్రమీల భర్త రాం మోహన్ రావు సంక్రమించిన ఆస్తిని అప్పనంగా కొట్టేయాలని రెవిన్యూ రికార్డులు ట్యాంపరింగ్ చేసిన వ్యక్తి మరలా అదే నకిలీ పాస్ పుస్తకం జత చేసి సర్వేకి పెడితే చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి మండల సర్వేయర్ తో కలిసి ఎలాంటి ఫైల్ నెంబర్ లేకుండా నోటీస్ జారీ చేయగా చింతలపాలెం తహశీల్దార్ , సర్వేయర్, హుజూర్ నగర్ ఆర్డిఓ, డివిజన్ సర్వేయర్ లకు నోటీస్ జారీ చేయడం సరికాదని తెలియపరచు సర్వే నిలుపుదల చేయాల్సిందిగా 2024 నవంబర్ 14న ,సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు 2024 డిసెంబర్ 17న విన్నవించడం జరిగింది అయినా మారని చింతలపాలెం తహశీల్దార్,సర్వేయర్ మరల బి/565/2024,13.12.2024 న సర్వేకునోటీస్ జారీ చేసి 20.12.2024 న ప్రదేశంపై భూమికి సంబంధించిన రికార్డుల యుక్తంగా హాజరుకావాలని తెలియపరచగా ఇరుపక్షాలు హాజరై సర్వేయర్ ముందర పూర్తి ఆధారాలు సమర్పించగా ఇరువురు ఒకటే ప్రదేశం చూపుతున్నారని సర్వే చేయుట వీలు కాదని నివేదిక సమర్పించడం జరిగింది.

::ఎన్ని ఫిర్యాదులు చేసినా నేటి వరకు చర్యలు శూన్యం ::

అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారి మన్ననలు పొందుటకు నిజమైన రైతులు బలిచేస్తున్న

రెవిన్యూ అధికారులకు ఎన్ని ఫిర్యాదు చేసినా నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు పట్టించుకోవడం పై చింతలపాలెం అధికార పార్టీ వ్యక్తి ఉండడం, భారీగా డబ్బులు మార్పిడి జరగడం వలనే అసలు భూమిలేని వ్యక్తి ఇతరుల భూములపై వచ్చేలా అధికారులు కలగొట్ల రామకోటమ్మ భర్త రాంరెడ్డి అండగా ఉండి నడిపిస్తున్నట్లుగా 2025 ఫిబ్రవరి 12న మరల సర్వే చేయాలని హుజూర్ నగర్ డివిజన్ సర్వేయర్ నోటీస్ జారీచేయడం తో అర్థమవుతుందని ప్రమీల తెలిపారు. అధికార పార్టీలో ఉంటే ఫోర్జరీ సంతకాల పాస్ పుస్తకాలపైనైన సర్వే చేయొచ్చు అన్నట్లుగా స్వయంగా కలెక్టర్,ఆర్డిఓ, తహశీల్దార్ సర్వేయర్లకు ఫిర్యాదు చేసినా నకిలీ పాస్ పుస్తకం పై సర్వే ఆగేది లేదని అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో నిజమైన రైతులకు ఇబ్బందులు ఎదురు అవుతున్నా పట్టించుకునే వారే లేరని తాతల,తండ్రుల నుండి సంక్రమించిన ఆస్తిని అప్పనంగా కొట్టేయాలని చూస్తున్న వైనం పై పలు కథనాలు పత్రికలలో వచ్చినా ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారి కనుసనల్లో పనిచేయడం దురదృష్టకరమని,హుజూర్ నగర్ సివిల్ జడ్జ్ (జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్) 2024 మార్చి 28 న ఓఎస్ నెంబర్ 382/2021 ద్వారా జడ్జిమెంట్ ఆదేశాలు ఉన్నా భూమిని కాజే సేందుకు పన్నాగం పన్ని సర్వేల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని కాచిరాజు ఐతరాజు ప్రమీల భర్త రాం మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారుల స్పందించి రికార్డు ట్యాంపరింగ్ చేసిన వ్యక్తులకు సహకరిస్తున్న మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు చర్యలు తీసుకోవాలని ప్రమీల కోరారు.

::డివిజన్ సర్వేయర్ నోటీసు ఇచ్చిన తరువాత దానిని ఆపేది లేదు::

ఇట్టి విషయం మరలా ఆర్డీఓ హుజూర్ నగర్ దృష్టికి తీసుకువెళ్లగా ఇట్టి విషయంపై పరిశీలన చేస్తానని డివిజన్ సర్వేయర్ నోటీసు ఇచ్చిన తరువాత దానిని ఆపేది లేదని తెలిపారు.

# అనంతారం గ్రామంలో పోచమ్మ దేవాలయ శంకుస్థాపన



గుమ్మడిదల (సంగారెడ్డి) భారతశక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 13: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలో పోచమ్మ దేవాలయ నూతన శంకుస్థాపన శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి కరకములములచే శంకుస్థాపన చేశారు. దేవాలయ నిర్మాణ దాత చిమ్ముల లలిత నరసింహారెడ్డి కుమారులు గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి వారి ఆర్థిక సహాయంతో దేవాలయ నిర్మాణం ప్రారంభమైంది. వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించి, శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు తలారి భాస్కర్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,గోపాల్, యాదిరెడ్డి, రవీందర్ రెడ్డి, సూర్యనారాయణ, చక్రపాణి, గోపాల్,రమణ,దయాకర్ రెడ్డి, బాల్ రెడ్డి,శ్రీనివాస్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిభావంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

# దబిడి దిబిడి ఇబ్బంది అనిపించలేదు..!



సంక్రాంతికి వచ్చిన 'డాకు మహారాజ్' సినిమా బాలకృష్ణకు మరో విజయాన్ని కట్టబెట్టింది. అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలతో హ్యాట్రిక్ సాధించిన బాలకృష్ణకు 'డాకు మహారాజ్' సినిమా డబుల్ హ్యాట్రిక్‌ను అందించింది. బాబీ దర్శకత్వంలో నాగవంశీ రూపొందిన ఈ సినిమా పాటలకు మంచి స్పందన దక్కింది. ముఖ్యంగా దబిడి దిబిడి సాంగ్‌కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. అదే సమయంలో పాటలోని డాన్స్ స్టెప్స్‌పై విమర్శలు వచ్చాయి. ఈ ప్రత్యేక సాంగ్‌లో బాలీవుడ్ స్టార్ నటి ఊర్వశి రౌతేలా కనిపించింది. ఊర్వశి బ్యాక్ పై దబిడి దిబిడి అంటూ బాలకృష్ణ కొడుతున్నట్లు ఉన్న స్టెప్స్‌ను చాలా మంది విమర్శించారు. ఊర్వశి రౌతేలా బాలీవుడ్ బ్యూటీ కావడంతో జాతీయ మీడియాలోనూ ఈ విషయం గురించి ప్రస్తావన వచ్చింది. హిందీ సినిమా విమర్శకులు ఇవేం స్టెప్స్ అంటూ కాస్త ఘాటుగానే విమర్శలు చేశారు. ఇలాంటి స్టెప్స్‌కి ఊర్వశి రౌతేలా ఎలా ఒప్పుకుంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తే, సౌత్ సాంగ్స్ అంటే ఇలాగే ఉంటాయి అంటూ కొందరు తక్కువ చేసి విమర్శలు చేశారు. మొత్తానికి దబిడి దిబిడి సాంగ్‌కి వచ్చిన విమర్శలతో అత్యధిక వ్యూస్ సైతం దక్కాయి. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ పాటపై వస్తున్న వివాదంపై ఊర్వశి రౌతేలా మరోసారి స్పందించింది. పాటలో తప్పు ఏమీ లేదని, కొందరు కావాలని దాన్ని పెద్దగా చేసి చూసే ప్రయత్నం చేస్తున్నారని ఊర్వశి అసహనం వ్యక్తం చేసింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఊర్వశి రౌతేలా మాట్లాడుతూ... దబిడి దిబిడి రిహార్సల్స్ చాలా సార్లు చేశాం. శేఖర్ మాస్టర్‌తో రిహార్సల్స్ చేస్తున్న సమయంలో తనకు ఏమీ ఇబ్బంది అనిపించలేదు. అసలు ఆ సమయంలో తాము ఇలాంటి ఒక వివాదం వస్తుందని ఊహించలేదు. వాటిని సాధారణ స్టెప్స్‌గానే భావించాము. కానీ పాట విడుదల అయ్యాక కొందరు చేసిన విమర్శలు చూసి షాక్ అయ్యాను. కొందరు సోషల్ మీడియాలో చేసిన కామెంట్స్ ఆశ్చర్యంగా అనిపించాయి. ఇక్కడ కొరియోగ్రఫీ తప్పు పట్టడానికి ఏమీ లేదు. ఈ విషయంలో కొరియోగ్రాఫర్‌ను నిందిస్తూ విమర్శించాల్సింది ఏమీ లేదు. ఈ పాట ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ఎవరూ ఇలాంటి ఒక విమర్శ వస్తుందని ఊహించలేదని ఆమె అన్నారు. సోషల్ మీడియాలో వినిపిస్తున్న విమర్శలను తాను పట్టించుకోను అంది. ఒక సినిమా సక్సెస్ అయినా ఫ్లాప్ అయినా కొందరు ప్రశంసిస్తారు, కొందరు విమర్శిస్తారు. కనుక తాను విమర్శలను పట్టించుకోను అంటూ క్లారిటీ ఇచ్చింది. సోషల్ మీడియాలో తన గురించి ఏమైనా విశ్లేషణతో కూడిన విమర్శలు చేస్తే అప్పుడు ఆలోచిస్తాను అంది. డాకు మహారాజ్ సినిమా సక్సెస్ కావడంతో బాలీవుడ్‌లోనూ తనకు మంచి ఆఫర్లు వస్తున్నాయని ఊర్వశి చెప్పుకొచ్చింది. తెలుగులో మరిన్ని సినిమాలు చేయడం కోసం వెయిట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఎంతగా విమర్శలు వస్తున్నాయో అదే స్థాయిలో సోషల్ మీడియాలో దబిడి దిబిడి సాంగ్ పాపులర్ అవుతోంది. కాలేజ్ స్టూడెంట్స్ ఓ రేంజ్‌లో ఈ పాటకి డాన్స్ చేసిన వీడియోలో వైరల్ అవుతున్నాయి. సినిమా సక్సెస్‌లో దబిడి దిబిడి సాంగ్ కీలక పాత్ర పోషించింది. తమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు.

# బాలీవుడ్‌లో ఎవరి వల్లా కాదు..



''పుష్ప- 1 చూసినప్పుడు, నాకు తెలిసిన ఒక వ్యక్తి 'ఉత్తరాది ప్రేక్షకులు ఈ వ్యక్తి ముఖంపై వాంతులు చేసుకుంటారు'' అని కామెంట్ చేసినట్టు ఆర్జీవీ తెలిపారు. 'పుష్ప: ది రైజ్' గురించి ఒక ప్రముఖ హిందీ ఫిలింమేకర్ చేసిన దారుణమైన వ్యాఖ్యలను ఆర్జీవీ తాజా ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నారు. అయితే పుష్ప లాంటి సినిమాని బాలీవుడ్ లో ఎవరూ తీయలేరని ఆర్జీవీ అన్నారు. అయితే ఉత్తరాది ఫిలింమేకర్ వ్యాఖ్యలను గుర్తు చేస్తూ... నిజానికి ప్రజాదరణ అనేది రిచ్ లుక్ లేదా స్మార్ట్ లుక్ కి సంబంధించినది కాదని, అది పాత్రతో సంబంధం కలిగి ఉంటుందని ఆర్జీవీ పింక్‌విల్లా ఇంటర్వ్యూలో అన్నారు. తన హీరో 6 ప్యాక్ తో 'సూపర్ గుడ్-లుకింగ్' అయి ఉండాలని సదరు నిర్మాత కోరుకున్నాడని ఆర్జీవీ వెల్లడించారు. అయితే పుష్ప- 1, పుష్ప - 2 ఫలితం చూశాక అతడికి ఇప్పుడు పీడకలలు వస్తున్నాయి. సదరు హిందీ చిత్రనిర్మాత ఇలాంటివి ఎప్పటికీ తీయలేడని ఆర్జీవీ విమర్శించారు. ఎందుకంటే ఆ 6 ప్యాక్ హీరోయిక్ లుక్‌లు కేవలం బాంద్రాకే పరిమితమని అన్నారు. అలాగే దక్షిణాది దర్శకుల గొప్పతనం గురించి కూడా ఆర్జీవీ ప్రశంసలు కురిపించారు. చాలా మంది దక్షిణాది దర్శకుల పేర్లు నేను చెప్పను.. వారికి ఇంగ్లీష్ కూడా రాదు. వీళ్లంతా చాలా ప్రాథమిక సూత్రాలను అనుసరిస్తారు. ఇండస్ట్రీలో చాలా పాతుకుపోయిన ప్రముఖులు.. ప్రజలకు కనెక్ట్ అయ్యారు. వారు మేధోపరంగా మాట్లాడరు. వారు మాస్ ప్రేక్షకులతో ఎక్కువగా కనెక్ట్ అవుతారు.. ఇది బాలీవుడ్ దర్శకులకు అసాధ్యం అని ఆర్జీవీ అన్నారు. బాలీవుడ్‌లో 'సెన్సిబిలిటీ డిఫరెన్స్' ప్రేక్షకులతో సంబంధం కలిగి ఉండదని, ఎందుకంటే ఇక్కడి జనం మంచి కంటెంట్ ఎక్కడి నుంచి వచ్చినా, ఏ పరిశ్రమ నుండి సినిమాలనైనా చూస్తారని అన్నారు. స్టార్లు ఎల్లప్పుడూ స్టార్లుగా నటించాలి.. వారు పాత్రలు పోషించకూడదు. వారు మారితే, ప్రజలు డిస్‌కనెక్ట్ అవుతారు. ప్రజలు మారినప్పటికీ, మీరు అదే భావోద్వేగానికి అనుగుణంగా మారాల్సి ఉంటుందని అన్నారు. బాలీవుడ్‌లో కథకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని, అయితే దక్షిణాదిలో దర్శకులు సన్నివేశాలను మాత్రమే చూస్తారని , కథ గురించి పెద్దగా పట్టించుకోరని కూడా ఆర్జీవీ అన్నారు. ఒక పెద్ద నటుడు ఒకసారి నాతో, నేను ఎప్పుడూ కథ వినను.. నా ఏకైక ప్రశ్న.. మేరా ఎంట్రీ క్యా హై? అని అన్నారని ఆర్జీవీ గుర్తు చేసుకున్నారు. పుష్ప 2: ది రూల్ ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద 64 రోజులలో మొత్తం రూ. 1,742.1 కోట్లు వసూలు చేసింది. భారతదేశం నుంచి 1200 కోట్లు వసూలు చేసింది.

# రష్మిక వర్సెస్ సాయి పల్లవి ఎవరు నెంబర్ -1?

నేషనల్ క్రష్ రష్మికా మందన్నా? బాక్సాఫీస్ క్వీన్ సాయి పల్లవి ఇండస్ట్రీని ఎలా ఏల్తున్నారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు.



వాళ్లకొస్తున్న అవకాశాలు...అందుకుంటోన్న సక్సెస్ లు చూస్తుంటే? వాళ్ల పనితనం అర్దమవుతుంది. ఇద్దరు హీరోయిన్లుగా బిజీ బిజీగా ఉన్నారు. తెలుగు తో పాటు హిందీలోనూ సినిమాలు చేస్తున్నారు. అప్పుడప్పుడు కోలీవుడ్ ని కూడా టచ్ చేస్తున్నారు. మరి ఇద్దరి లో నెంబర్ వన్ ఎవరు? అంటే చెప్పడం కష్టమే. కానీ ఈ వరుసలో సాయి పల్లవి కంటే రష్మిక కాస్త మెరుగైన స్థానంలో కనిపిస్తుంది. యానిమల్ పుష్పవిజయాలతో రష్మిక పాన్ ఇండియాలో సంచలనమైంది. రెండు భారీ విజయాలు సాధించాయి. వందల కోట్ల వసూళ్లను సాధిం చాయి. ఆ సినిమాలకు గానూ రష్మిక కూడా భారీగానే పారితోషికం తీసుకుంది. హిందీలో స్టార్ హీరోలతో అవకాశాలు అందుకుంటుంది. గ్రేట్ పెర్ఫార్మర్ గా విమర్శకుల ప్రశంసలందుకుంటుంది. ఇలా రష్మిక కెరీర్ ఎలాంటి అలజడులు లేకుండా సాగిపోతుంది. అలాగని సాయి పల్లవి తక్కువేం కాదు. వచ్చిన ఎన్నో అవకాశాల్ని కాదనుకుని సెలక్టివ్ గా సినిమాలు చేస్తోంది. రష్మిక లా గ్లామర్ గేట్లు ఓపెన్ చేస్తే అవకాశాల పరంగా రష్మికనే మించిపోతుంది. అందులో ఎలాంటి డౌట్లేదు. కానీ తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని ఇండస్ట్రీలో నటిగా కొనసాగుతుంది. అయినా గొప్ప గొప్ప అవకాశాలు సాయి పల్లవిని వెతుక్కుంటూ వస్తున్నాయి. ఇటీవలే తండేల్ తో పాన్ ఇండియాలో కి అడుగు పెట్టింది. ఈసినిమా మంచి విజయం సాధించింది. ఇక బాలీవుడ్ డెబ్యూ లో ఏకంగా రామాయణం ఇవ్వడం గొప్పవిషయం. దర్శకుడు నితీష్ తివారీ ఇండియాలో హీరోయిన్లు అందర్నీ పక్కనబెట్టి మరీ సీత పాత్రకు సాయి పల్లవిని ఎంపిక చేసాడు. ఇందులో రణబీర్ కపూర్ రాముడిగా నటిస్తున్నాడు. బాలీవుడ్ లో తాను ప్రయత్నించకుండానే వచ్చిన గొప్ప అవకాశం ఇది. ఈ సినిమా తర్వాత సాయిపల్లవి ఉత్తరాదినా వెలిగిపోతుందని భారీ అంచనాలున్నాయి.

# టీజర్.. తగలబెట్టేసేలా విజయ్ 'కింగ్‌డమ్'



ఎప్పుడూ కొత్తదనం అందించాలనే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. నెక్స్ట్ రానున్న VD12 పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైటిల్ టీజర్ విడుదల కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా కంటెంట్ కు తగ్గట్లే కింగ్‌డమ్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా, కథలోని ఇంటెన్స్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్ చూస్తే, విజయ్ దేవరకొండ ఈసారి తన అభిమానులకు హై వోల్టేజ్ యాక్షన్ డోస్ తో సరికొత్త ఫ్లేవర్ అందించబోతున్నాడు అని స్పష్టంగా తెలుస్తోంది. ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ లో 'అలసట లేని భీకర యుద్ధం.. అలలుగా పారే ఎరుల రక్తం. వలసపోయినా.. అలసిపోయినా.. ఆగిపోనిది ఈ రణం... అంటూ ఒక ప్రాంతానికి సంబంధించిన ఊచకోత అంశాలను చూపించారు. చివరికి ఈ అలజడి ఎవరి కోసం అనే లైన్స్ హైలెట్ అవుతున్నాయి. అలాగే రణభూమిని చీల్చుకుని పుట్టే కొత్త రాజుకోసం.. అని దేవరకొండ క్యారెక్టర్ ను పరిచయం చేశారు. కాలాచక్రాన్ని బద్దలుకొట్టి పునార్జన్మనెత్తిన నాయకుడి కోసం అంటూ కథలో ఏదో న్యూ పాయింట్ ఉన్నట్లు హింట్ ఇచ్చేశారు. తారక్ ఇచ్చిన వాయిస్ ఓవర్ టీజర్ కు పవర్ఫుల్ గా సెట్టయ్యింది. అలాగే విజయ్ దేవరకొండ ఖైదీల మధ్య ఉన్న తీరు, గట్టిగా అరిచే విధానం చూస్తుంటే తెలియని భావోద్వేగాలతో ఆ క్యారెక్టర్ ఉండనున్నట్లు అర్థమవుతుంది. అలాగే చివర్లో ఏమైనా చేస్తా సార్.. మొత్తం తగలబెట్టేస్తా అంటూ హీరో చెప్పిన మాటలు కూడా హై వోల్టేజ్ వైబ్ క్రియేట్ చేస్తున్నాయి.

పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో, యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. విజువల్స్ చూస్తుంటే అసలు జెర్సీ సినిమా తీసిన దర్శకుడేనా ఈ సినిమా తీస్తోంది అనేలా డౌట్ రాకుండా ఉండదు. నిర్మాత నాగవంశీ చెప్పినట్లు.. గౌతమ్ %ఖ+ఖీ% తీస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుంది ఈ సినిమా.. అనేది నిజమయ్యేలా ఉంది. విజువల్ ప్రెజెంటేషన్ అద్భుతంగా ఉండటంతో పాటు, ఇందులోని పవర్‌ఫుల్ డైలాగ్స్, విజువల్ ఎఫెక్ట్స్ సినిమా సీరియస్ టోన్‌ను పెంచేశాయి. తమిళంలో సూర్య, హిందీలో రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. ముగ్గురు స్టార్ హీరోలు తమ గొంతుతో టీజర్‌కి స్పెషల్ ఎలివేషన్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్ ట్రీట్మెంట్ టీజర్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లాయి. టీజర్ విడుదల అనంతరం, సినిమా విడుదల తేదీపై కూడా స్పష్టత వచ్చింది. 2025 మే 30న కింగ్‌డమ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ ప్రకటన వచ్చినప్పటి నుంచి సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన చిత్రం కానుంది. ప్రేక్షకులు కూడా ఈ టీజర్‌ని అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. ఇక సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నారు.

# వివాదాస్పద సినిమాకి మృణాల్ రివ్యూ

కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం తాను సినిమాను చూశాను, తన అభిప్రాయంను చెప్తాను అంటూ 'ఎమర్జెన్సీ'కి సంబంధించిన తన రివ్యూను ఇచ్చింది. బాలీవుడ్ ఫైర్ బ్రాండ్, ఎంపీ కంగనా రనౌత్ తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని నెలల తరబడి వాయిదాలు పడుతూ ఎట్టకేలకు విడుదలైంది. జనవరి 17న విడుదలైన 'ఎమర్జెన్సీ' సినిమా అనుకున్నట్లుగానే వివాదాస్పద అంశాలతో రూపొందించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో జరిగిన అధికార దుర్వినియోగం, ఎమర్జెన్సీ పరిస్థితులను గురించి కంగనా తన దర్శకత్వంలో చూపించే ప్రయత్నం చేసింది. తానే ఇందిరా గాంధీ పాత్రలో నటించింది. సినిమా వివాదాస్పదం కావడంతో ప్రమోషన్ బాగానే జరిగింది. అయినా ఎమర్జెన్సీకి భారీ వసూళ్లు మాత్రం నమోదు కాలేదు. సినిమాకు ఒక వర్గం నుంచి పర్వాలేదు అనే టాక్ వచ్చినా ఓవరాల్‌గా ఫ్లాప్ చిత్రాల జాబితాలో చేరింది. ఎమర్జెన్సీ మూవీ గురించి ఇండస్ట్రీకి చెందిన వారిలో అతి తక్కువ మంది మాత్రమే స్పందించారు. కంగనా ఇండస్ట్రీలోని మెజార్టీ మెంబర్స్‌తో విభేదాలను కలిగి ఉంటుందని, అందుకే చాలా మంది ఎమర్జెన్సీ సినిమాకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు అనే అనుమానాలు ఉన్నాయి. ఆ విషయం పక్కన పెడితే ఎమర్జెన్సీ సినిమా గురించి చాలా తక్కువ మంది పాజిటివ్‌గా మాట్లాడారు. ఇండస్ట్రీకి చెందిన వారు ఈ సినిమా గురించి మాట్లాడి వివాదాస్పదం కావడం ఎందుకు అనే ఉద్దేశ్యంతో మౌనంగా ఉన్నారు. కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం తాను సినిమాను చూశాను, తన అభిప్రాయంను చెప్తాను అంటూ 'ఎమర్జెన్సీ'కి సంబంధించిన తన రివ్యూను ఇచ్చింది. మృణాల్ ఠాకూర్ 'ఎమర్జెన్సీ' గురించి మాట్లాడుతూ... నాన్నతో కలిసి కంగనా నటించిన ఎమర్జెన్సీ సినిమాను చూశాను. కంగనా అభిమానిగా నేను ఈ సినిమాను చూశాను. సినిమాను చూసిన తర్వాత ఆ అనుభూతి నుంచి వెంటనే బయటకు రాలేక పోయాను. ఈ సినిమాతో కంగనా మరో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఆమె నటించిన ఎన్నో సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆమెకు నటిగా మంచి గుర్తింపును తెచ్చి పెట్టాయి. ఇప్పుడు ఎమర్జెన్సీ సినిమాతో హద్దులు చెరిపేసి తన సత్తాను చాటారు. ఈ సినిమాలోని ప్రతి ఎలిమెంట్ నాకు బాగా నచ్చింది. నటిగానే కాకుండా దర్శకురాలిగానూ కంగనా విజయాన్ని అందుకున్నారు. సినిమాలోని స్క్రీన్‌ప్లే, సంగీతం, మాటలు ఆకట్టుకున్నాయని, సినిమా స్థాయిని పెంచే విధంగా దర్శకత్వం ఉందని మృణాల్ చెప్పుకొచ్చింది. కంగనా ఒక నటి మాత్రమే కాదు, గొప్ప కళాకారిణి అంది. ఇలాంటి సినిమాలు చేయాలంటే చాలా ధైర్యం కావాల్సి ఉంటుంది. కంగనా నిజంగా ఇలాంటి ఒక ప్రయోగంను చేసినందుకు అభినందనలు. ఇలాంటి సినిమాలను తప్పకుండా భారతీయులు అంతా చూడాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరూ ఈ సినిమా పూర్తిగా చూసి బయటకు వచ్చేప్పుడు భావోద్వేగానికి గురి అవుతారని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. సినిమా గురించి ఏ ఒక్క పాయింట్ వదలకుండా మృణాల్ అన్ని విషయాలను కవర్ చేసి ఎమర్జెన్సీకి పర్ఫెక్ట్ రివ్యూ ఇచ్చింది. కంగనా సినిమా గురించి మృణాల్ రివ్యూ ఇవ్వడం, అది కూడా చాలా పాజిటివ్ గా రివ్యూ ఇవ్వడం చర్చనీయాంశం అయింది.



# ఆడపిల్ల గురించి చిరంజీవి ఆ మాట అనాల్సింది కాదు!

నిన్న జరిగిన ఒక సినిమా వేడుకలో ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి తన జీవితంలోని కీలక ఘట్టాల గురించి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చగా మారాయి. పబ్లిక్ ఈవెంట్లో మాట్లాడుతూ.. తన లెగసీని ముందుకు తీసుకెళ్లడానికి మనవడు లేకపోవడంపై మెగాస్టార్ తన నిరాశను వ్యక్తం చేసారు. అయితే దీనిని 'ఆడపిల్ల వర్సెస్ మగపిల్లాడు' టాపిక్‌గా మార్చి, నెటిజనులు రెండు వర్గాలుగా డివైడ్ అయ్యి డిబేట్ పెట్టారు. ఇంతకీ మెగాస్టార్ వాళ్ళ దృష్టిలో అంత తప్పుడు మాట ఏమన్నారు? అంటే.. ''నేను ఇంట్లో ఉన్నప్పుడు అమ్మాయిలు మాత్రమే నా చుట్టూ ఉంటారు. వారిని చూస్తుంటే నేను లేడీస్ హాస్టల్‌లో ఉన్నట్లు అనిపిస్తుంది. నేను వారికి వార్డెన్‌ని%--% అని వ్యాఖ్యానించారు. రామ్ చరణ్‌కు రిక్వెస్ట్ చేశాను ఒక అబ్బాయిని కనాలి అని అతడు మన వారసత్వాన్ని కొనసాగిస్తాడని చెప్పాను. కానీ చరణ్ కి మళ్ళీ మరో కూతురు పుడుతుందేమో అని నేను కొంచెం భయపడుతున్నాను..ఎందుకంటే చరణ్ అంత గారం చేస్తాడు తన కూతురిని అని అన్నారు.'' చరణ్ కుమార్తె క్లిన్ కారా గురించి చిరు ప్రస్థావించారు. స్వతహాగానే భోళా శంకరుడు అయిన మెగాస్టార్ సరదాగా నవ్వేస్తూ మాట్లాడేస్తుంటారు. ఈసారి కూడా వేదికపై అందరినీ నవ్విస్తూనే, తనదైన శైలిలో జోక్ చేస్తూ వేదికపై చాలా అంశాలను ముచ్చటించారు. కుటుంబం, రాజకీయం, లెగసీ ఇలా ప్రతి టాపిక్ పైనా ఆయన సర్కాజమ్, హాస్యం అందరినీ ఆకట్టుకున్నాయి. కానీ ఆడపిల్ల మగపిల్ల టాపిక్ మాత్రం విమర్శలకు తావిచ్చింది. సోషల్ మీడియా యుగంలో ఇలాంటివి త్వరగా రచ్చవుతుంటాయి. ప్రతిదీ పెద్ద చర్చగా మారుతుందని ఇప్పుడు నిరూపణ అయ్యింది. అయితే చిరు చేసిన ఆ వ్యాఖ్య ఫెమినిస్టులను అకస్మాత్తుగా నిద్ర లేపింది. ఆడపిల్లలు మాత్రమే ఉండటంలో తప్పు ఏమిటి? ఇంట్లో మగపిల్లవాడు కావాలని కోరుకోవడం స్త్రీ ద్వేషపూరిత మనస్తత్వాన్ని చూపిస్తుందిఅని ఒక నెటిజన్ వ్యాఖ్యానించారు.



# ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రభారి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 13: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి అసెంబ్లీకి సంబంధించిన ఓటరు ఇంచార్జీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రభారీ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదనీ అన్నారు. వారి డిమాండ్లు నెరవేరాలని అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి అంటే బీజేపీ బలపరిచిన అభ్యర్థి కొమురయ్య కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనీ ప్రతి ఓటరును కలిసి విజ్ఞప్తి చేయాలని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జిల్లా ప్రభారి పెద్దోళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలిసి బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని కోరాలనీ అన్నారు. గ్రామ గ్రామాన నిరుద్యోగులు ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి వేచి చూస్తున్నారనీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీకాంత్, భరత్, నరేందర్, వేణు, బాల్ రాజు, సురేష్, అనిల్, భూపాల్, ప్రవీణ్, రమేష్, సంపత్ మరియు ఓటరు ఇంచార్జీలు పాల్గొన్నారు.

# 7 ఎంపీటీసీలకు స్థానాలకు 37 పోలింగ్ స్టేషన్ లను ఏకగ్రీవంగా ఆమోదం



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 13:హుజూర్ నగర్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ/ జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్స్ లిస్ట్ పై అభ్యంతరాలు తెలుపుటకు హుజూర్ నగర్ మండలంలోని పార్టీ ప్రతినిధులతో ఎంపీడీవో లావణ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న పార్టీ ప్రతినిధులు ఎటువంటి అభ్యంతరాలు తెలుపకపోవడంతో హుజూర్ నగర్ మండల పరిధిలోని 7 ఎంపీటీసీలకు స్థానాలకు గాను 37 పోలింగ్ స్టేషను లను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగినదని ఆమె తెలిపారు.

# పిబ్రవరి28 న, ఢిల్లీలో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయండి : సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 13: పిబ్రవరి28-2025న, ఢిల్లీలో జరిగే జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్టు అయన పేర్కొన్నారు. గురువారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలో పాసిస్ట్ మతోన్మాద బిజెపి తమ దాడుల్ని ఎక్కుపెట్టిందని, మతం పేరట విడదీసి రెచ్చగొట్టే రాజకీయాలను అవలంబభిస్తుందినీ ఆయన అన్నారు. దేశంలో ప్రజలు ఎదురకొంటున్న సమస్యలను పరిష్కరించకుండ మతం పేరట చిచ్చు పెడుతుంది అన్నారు. సెక్యులర్ భావాలపై, ప్రజాస్వామిక శక్తులపై తమ దాడులను ఎక్కుపెట్టిందని దేశప్రజలు సంఘటితంగా పాసిస్ట్,మత వాద రాజకీయ పార్టీ అయినా బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని ఆయన పిలుపు ఇచ్చారు. అందులో భాగంగానే ఢిల్లీలో పిబ్రవరి 28-2025న, జాతీయ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నాం అన్నారు.




ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ. రాష్ట్ర కార్యదర్శి జి. సురేష్, సిపిఐ (ఎం. ఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఏ. ప్రకాష్, పివైఎల్ రాష్ట్ర నాయకులు అనిస్ స్థానిక నాయకులు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది టిప్పర్లు జెసిబి లతో కొండలను పిండి చేసి ప్రకృతి సంపదను దోచుకెళ్తున్న భూ కాసుల గాళ్ళు.

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 13:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజక వర్గం మట్టి మాఫియాకు అడ్డాగా మారింది. ఎక్కడ మట్టి గుట్టలు కనిపిస్తే అక్కడ గద్దల్లా వాలి నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా మట్టి తవ్వి తరలిస్తున్నారు. నియోజకవర్గం లోని కొంత మంది ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు మట్టి మాఫియా అవతారం ఎత్తి వ్యాపారం చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. మట్టి తరలింపు వెనుక అధికార పార్టీ నాయకుల సపోర్ట్ ఉందన్న దిమాతో మట్టి దందా జోరుగా సాగుతోంది పది టిప్పర్లు జెసిబి లతో కొండలను పిండి చేసి ప్రకృతి సంపదను దోచుకెళ్తున్న భూ కాసుల గాళ్ళ పై రెవెన్యూ శాఖ అధికారులు సమాచారం ఇవ్వకపోవడం వల్లనే భారీగా మట్టి తోలకాలు జరుగుతున్నాని జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారులు బహిర్గతంగా చెపుతూనే జిల్లాస్థాయి అధికారిని సమాచారం ఇచ్చి పోలీసులను పంపాలని కోరినా పంపకపోవడంతో పది ట్రిప్పర్లు జెసిబి పరార్ అయ్యాయని, మంత్రి మనుషులమంటూ అధికారుల కే వార్నింగ్ ఇస్తుంటే మంత్రి పర్మిషన్



తీసుకోకుండా మట్టి తోలుకోమంటారా అంటూ మట్టి మాఫియాను అధికారిని ప్రశ్నించిన సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లావ్యాప్తంగా రెవిన్యూ, పోలీస్ వ్యవస్థ సహకరించడంతోనే మట్టి తవ్వకాలు ఆగడం లేదన్న ఆరోపణలు వినపడుతున్నాయి. అన్ని శాఖల సమన్వయం గా పనిచేసినప్పుడే దందాలను ఆపవచ్చుంటున్న జిల్లా స్థాయి అధికారులు రోడ్ల పేరు చెప్పి, మట్టి నమ్ముకుంటూ, మంత్రి పేరు బదనాం చేస్తున్నా ఇప్పటికైనా చర్యలు ఉంటాయా లేవో వేచి చూడాలి.

# పోస్టు మర్టమ్( మరణాంతర పరీక్ష )చేయడంలో నిర్లక్ష్యం వీడాలి:సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి



మంచిర్యాల, ఫిబ్రవరి 14,(భారత శక్తి): వివిధ కారణాలతో మరణిస్తున్నవారి యొక్క పార్థివ దేహాలను పోస్టు మర్టమ్ కోసం మంచిర్యాల జిల్లా ఆసుపత్రికి తీసుకురావడం జరుగుతుంది. తమ ఆప్తులను కోల్పోయిన కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు అనేకమంది ఇక్కడికి వస్తుంటారు. సకాలంలో పోస్టు మర్టమ్ చేసి మరణించిన వ్యక్తుల యొక్క పార్థివ దేహాలను కుటుంబ సభ్యులకు అందించడంలో ఆసుపత్రి లో తీవ్ర జాప్యం జరుగుతుంది. 12/2/2025 రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో రైల్ కింద పడి మరణించిన అట్కపూరం రాజలింగు అనే వ్యక్తి పార్థీవ దేహన్ని అదే రోజు ఉదయం 8:30 గం.ల ప్రాంతంలో పోస్టు మర్టమ్ కోసం రైల్వే పోలీస్ లు పంపించడంతో బందువులు తీసుకురావడం జరిగింది. అప్పటికే ఒక్క పార్థివ దేహం తేది:11/2/2025 నుంచి ఉన్నది. మరణించిన వారి కుటుంబ సభ్యులు,బందువులు,స్నేహితులు సుమారు 100 నుంచి 120 మంది వరకు అక్కడనే ఉన్నారు. మరొక మృతదేహానికి సంబందించిన వారు 20 నుంచి 30 మంది వరకు ఉన్నారు. ఇంత మంది తమ ఆప్తులను కోల్పోయి శోక సముద్రంలో ఉండి ఇబ్బందులు పడడం జరిగింది. తొందరగా పోస్టు మర్టమ్ చేసి కుటుంబ సభ్యులకు అందిస్తే అక్కడి నుంచి అందరు వెళ్లి దహన సంస్కారాలు పూర్తి చేసుకుంటారు. అదేవింగా ప్రభుత్వ ఆసుపత్రికి రోజు వందలాది మంది రోగులు,బందువులు వస్తుంటారు. ఇంత పెద్ద ఆసుపత్రిలో మూత్ర శాలు,మరుగు దొడ్లు లేవు దీనివలన వచ్చినవారు ఇబ్బందిపడుతున్నారు. మూత్ర శాలలు,మరుగు దొడ్లు ఏర్పాటు చేయ్యాలి. ఈ కార్యక్రమం లో సంకే రవి సిపిఎం జిల్లా కార్యదర్శి,గోమసా ప్రకాష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,దుంపల రంజిత్ కుమార్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,కామిల్లా జయరావ్ ఐర్సీపీ రాష్ట్ర నాయకులు దూర్కే మోహన్ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి: హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి13:జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్కు రెండు బాక్సును సిద్ధం చేయాలి. ప్రతి రూట్ కు రెండు బస్సులను ఉండే విధంగా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, సీసీ టీవీలు తదితర సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంతో పాటు ర్యాలీలను, సభలను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంబంధించిన ఇతర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నోడల్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఇతర నోడల్ అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13:నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయితీ ఎన్నికల నిర్వహణ, ఆర్ ఓ, ఏ ఆర్ని ఓ ల విధులు తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ లు ఎన్నికల నిర్వహణ, విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదలుకొని, ఎన్నికల లెక్కింపు వరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అన్ని రకాల ఫారములను జాగ్రత్తగా పూరించాలన్నారు. రోజువారిగా ఎన్ని నామినేషన్ల వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డు నందు అందుబాటులో ఉంచాలన్నారు.

నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అనర్హమైన నామినేషన్లను తొలగించాలన్నారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లను దాఖలు చేయవచ్చును అన్నారు. నామినేషన్ల చివరి రోజు నాటికి ఏదేని ఒక నామినేషన్ కు మాత్రమే కట్టుబడి ఉండాలన్నారు. ఒకవేళ నామినేషన్లు తిరస్కరణకు గురైతే సదరు వ్యక్తికి తిరస్కరణ పై అపీలు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఎన్నికలకు 44 గంటల ముందు నుంచి ప్రచారానికి అనుమతి ఉండదన్నారు. ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ తనిఖీ, సీల్ వేయుట, తదితర ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ఓటర్లు తమ వెంట ప్రభుత్వంచే గుర్తించబడిన ఏదేని ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలని, గుర్తింపు కార్డు యొక్క చివరి 4 అంకెలు సంబంధిత ఫారంలో నమోదు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో చెల్లుబాటు కానీ ఓట్ల గుర్తింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, డిపిఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ లు, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున కళాశాలలో బీజేపీ పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి గెలుపు కోసం ప్రచారం



ఉమ్మడి నల్గొండ జిల్లా (భారత శక్తి) ఫిబ్రవరి 13:ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డి గెలుపు కోసం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డిలు మిర్యాలగూడ నియోజకవర్గం పార్టీ కార్యకర్తల తో నాగార్జున కళాశాలలో సమావేశం నిర్వహించి వారి గెలుపు కోసం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాసం వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అములుకు, జీవో నెంబర్ బాధితులకు తమ స్థానిక జిల్లాలకు తీసుకరావడం, హెల్త్ కార్డులు, కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఐటిఐ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, పీజీ, వైద్య కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల మధ్యాహ్న భోజనము అందించడానికి నిరంతరం పోరాటం చేసి తగు న్యాయం చేయాలంటే నిబద్దత గల బీజేపీ పార్టీ అభ్యర్థి సర్వోత్తం రెడ్డి గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటును స్థానిక ఉపాధ్యయులు వీరారెడ్డి నీ ఓటును అభ్యర్థించి వేయాలని కోరారు. ఈ సందర్బంగా వారు ప్రభుత్వ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా ఎన్నికల ఇంచార్జి పాపయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్, పోరెడ్డి శ్రీను, బంటు సైదులు, కర్నాటి ప్రభాకర్, నాగిరెడ్డి, సరిత, బంటు గిరి, వెంకరమణ లో పాల్గొన్నారు.

# డంపు యార్డు కు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసన





సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 13:సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో ప్యారా నగర్ డంప్ యార్డ్ వ్యతిరేకంగా గురువారం విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి పలు పాఠశాల కు చెందిన విద్యార్థులతో మండల రైతు జేఏసీ తరపున వినూత పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థులలు మానవహారంగా ఏర్పడి, చప్పట్లు కొడుతూ డంప్ యార్డ్ వద్దంటూ నినాదాలు చేశారు. పచ్చని అడవిని కాపాడాలని, ఎటువంటి చెత్తను వేయవద్దని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు రైతులు యువకులు, పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..

## -పోలీసు, భూగర్భ జల, మైనింగ్ శాఖల అధికారులతో పోలీస్ కమిషనర్ సమావేశం

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 13:ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. అదనపు డీసీపీలు నరేష్ కుమార్ , ప్రసాద్ రావు తో కలిసి అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ అధికారి సాయినాధ్, భూగర్భ జల శాఖ అసిస్టెంట్ అధికారి రమేష్ ఇతర అధికారులతో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం



నిఘా ఉంచాలని సూచించారు. మైనింగ్ అధికారులు పోలీసు శాఖ వారి సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు.జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు. ప్రదాన నిర్వాహకుల పేర్లను తప్పకుండా బయటకు తీసుకురావాలి. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు..కారేపల్లి- కోతా లింగాలా క్రాస్ రోడ్,ముదిగోండ -వల్లాబి,బోనకల్- వత్సవాయి,మధిర టౌన్- అత్కూర్ క్రాస్ రోడ్,సతుపల్లి టౌన్- గంగారామ్ రింగ్ సెంటర్, చెక్ పోస్టులలో మైనింగ్ స్టాఫ్ తో పాటు పోలీస్ సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్







ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 13:ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను బుధవారం సీజ్ చేసి పోలీస్ స్టేషనకు తరలించినట్లు తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు.

మండల పరిధిలోని లక్ష్మీపురం గుట్ట నుంచి జేసీబీతో అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో తహసిల్దార్ పున్నం చందర్,ఆర్ఐ గూగుల్లోత్తు లక్ష్మణ్, రెవిన్యూ సిబ్బందితో కలిసి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్లను విచారణ జరపగా వాటికి ట్రాక్టర్లకు సంబంధించిన పత్రాలు,మైనింగ్ అనుమతులు లేవని తేలడంతో పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యం ఆర్. టీ టిఫిన్ సెంటర్ ప్రారంభించిన

## నల్గొండ జిల్లా మాజీ జడ్పి కో - అప్షన్ మెంబర్ యస్. కె. భాషా మియా




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )ఫిబ్రవరి 13:సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రం అనంతారం అడ్డ రోడ్డు నందు మామిడి జానయ్య ఎల్లమ్మ దంపతులు మరియు కుమారుడు రాకేష్, కుమార్తె రమ్య రోడ్డు పైన టీ కొట్టు నడుపుతూ ఆర్థికంగా కుటుంబం గడువలేక ఇబ్బందులు పడుతుండగా ఉమ్మడి నల్గొండ మాజీ జడ్పి కో -ఆప్షన్ నెంబర్, సూర్యాపేట 5 వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రజానాయకులు యస్. కె. భాషా మియా పెద్ద మనసుతో ముందుకు వచ్చి వారి తోట ముందు టీ టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేసుకొనుటకు అనుమతినివ్వగా బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ప్రారంభ ప్రార్థన చేయగా యస్. కె. భాషా మియా చేతుల మీదుగా యం.ఆర్. టీ టిఫిన్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో, వర్ష కాలంలో ప్రయాణికులకు ఇక్కడ నీడ లేక, దాహం తో తినటానికి ఏమి దొరక తీవ్ర ఇబ్బందులు ఏడుకొంటున్నారని ప్రజల ఇబ్బందులు కన్నులరా చూశానని, మీరు కష్టపడి పనిచేసుకొని నిత్యం షాపు నడుపుతూ అభివృద్ధి చెందాలని అన్నారు.అనంతరం మామిడి జానయ్య దంపతులు పూల మాల శాలువాతో యస్ కె భాషా మియా, బిషప్ దుర్గం ప్రభాకర్ ను సత్కరించారు.ఈ కార్యక్రమం లో పాస్టర్స్ పెలోషిప్ గౌరవ సలహాదారులు రెవ.

బొక్క ఏలీయా రాజు, పెన్ పహాడ్ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డి. జాన్ ప్రకాష్,పాస్టర్ సైమన్, పాస్టర్ మల్లేపల్లి ప్రకాష్ పాల్,మాజీ వైస్. యం. పి. పి. మామిడి వెంకటయ్య, సింగిరెడ్డి పాలెం మాజీ సర్పంచ్ యస్. కె. షాపి, మామిడి సైదులు, మామిడి వెంకన్న, గద్దల సైదులు, గద్దల నవీన్, ఆదిమళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి:జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 13:జిల్లాలో నిర్వహించు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న లిజిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూలి ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరి కోసం 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. నామినేషన్లు ఉపసంహరణ గడువు ఫిబ్రవరి 13న ముగుస్తుందని, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు గురువారం వరకు తెలుస్తాయని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంతకుముందు మాస్టర్ ట్రైనర్ లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి లు పోలింగ్ నిర్వహణపై వివరిస్తూ, ఫిబ్రవరి 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగనున్నదని, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై సిబ్బంది అవగాహన కల్పించుకోవాలని, ప్రిఫరెన్షియల్ ఓటింగ్ విధానంతో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లను ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడం, సీల్ చేసే పద్ధతులపై అవగాహనతో ఉండాలని అన్నారు. ఫిబ్రవరి 26న డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి పోలింగ్ సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని, ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్ లో ఓటు వేసేందుకు గుర్తింపు పొందిన ఐడిని ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. ఓటర్ గుర్తింపు జరిగిన తర్వాత పోలింగ్ కేంద్రంలో ఉన్న రెండవ అధికారి ఓటరు వివరాలను నమోదు చేసుకొని, ఓటర్ సంతకం తీసుకొని బ్యాలెట్ పేపర్ జారీ చేయాలని, సంతకం చేయని పక్షంలో బ్యాలెట్ పేపర్ జారీ చేయవద్దని అన్నారు. బ్యాలెట్ పేపర్, వాయిలెట్ స్కెచ్ పెన్ తో సహా ఓటర్ కు అందిస్తూ అవసరమైతే ఓటింగ్ విధానాన్ని తెలియజేయాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ లో ఓటు వేసి, బ్యాలెట్ పేపర్ ను మడిచి బ్యాలెట్ బాక్స్ లో వేయాల్సి ఉంటుందని, ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీల్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండే విధంగా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రేసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే ఉదయం 10.00, మధ్యాహ్నం 12.00, 2.00 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4.00 గంటలకు పోలింగ్ జరిగిన వివరాల రిపోర్ట్ పంపాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని అన్నారు. చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండుసార్లు పరిశీలించుకోవాలని , విధులను పక్కాగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలను... విజయవంతం చేయండి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, ఫిబ్రవరి 13 (భారత శక్తి ): శైవ భక్తులకు అత్యంత భక్తి ప్రాధాన్యమైన మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించి.. ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివరాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్



కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏఎస్పీ ప్రకాష్ బాబు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్ లతో కలిసి దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంతాటిపల్లిలోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం శ్రీ ఈశ్వరి దేవి మఠం ప్రొద్దుటూరు మండలం లోని శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయం, గోపవరం మండలం లోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడిపల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయం లోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం, మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వివన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం, ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాథగేశ్వర స్వామి దేవాలయం... మొదలయిన 13 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి శైవ క్షేత్రాల్లో ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు సంబంధిత అధికారులతో సమన్వయమై పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సదరు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైతే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందో ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే క్షేత్రాల్లో ఎక్కడా కూడా మద్యం అమ్మకాలు, సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సయిజ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అలాగే అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ కు, అందుబాటులో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రతి చోటా మహిళలకు ఇబ్బంది లేకుండా పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతర జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, రెస్క్యూ టీమ్, ఫైర్ ఇంజన్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఏఎస్పి ప్రకాష్ బాబు, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి,కడప, జమ్మలమడుగు ఆర్డీఓలు జాన్ ఇర్విన్,సాయిశ్రీ, ఆయా దేవాలయాల ఈవోలు, చైర్మన్లు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం : పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 13: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని పి డి యస్ యూ రాష్ట్ర కార్యదర్శి జి.సురేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని, ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నదని, వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాలలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిధిలావస్థలో బిల్డింగులు, అద్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతపత్యాలకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ఈ సందర్భంలో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త సీసాలో పాత సార చందంగా విద్యార్థులకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. అంతేకాకుండా సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి




విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని వారి డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నూతన ముసాయిదాను ప్రవేశపెట్టి వీసీల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికారాలు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే వ్యక్తులను వైస్ ఛాన్సర్ గా నియమించి విశ్వవిద్యాలయాలలో హిందుత్వ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు కుట్రలో భాగంగానే నూతన ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఖండించి చేతులు దులుపుకోవడం కాకుండా అడ్డుకోవాలని వారు సూచించారు.

ఫిబ్రవరి 13 నుండి 15 వరకు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సతీష్, శ్రీకాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో వేధిస్తూ యువతిపై పెట్రోల్ పోసిన వ్యక్తి అరెస్ట్ :ఎస్ఐ ముత్తయ్య



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఫిబ్రవరి 13:సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ముత్తయ్య, ఏఎస్ఐ లు బలరాం రెడ్డి, సురేందర్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ముత్తయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లా బోనకల్ మండలం మొటమర్రి గ్రామానికి చెందిన సుందర్ ప్రమోద్ కుమార్ అనే వ్యక్తి అదే గ్రామానికే చెందిన తన స్కూల్ జూనియర్ యువతి(23)ని కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తుండడంతో ఆ యువతి 3 నెలల నుండి హుజూర్ నగర్ పట్టణంలోని తన మేనమామ ఇంటి వద్ద ఉంటూ కోదాడ రోడ్డకు గల దీపెన్ ఏఐ ఆఫీస్ నందు ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. కాగా సోమవారం మధ్యాహ్నం 02.30 గంటల సమయంలో సదరు యువతికి ఫోన్ చేసి మాట్లాడాలని రమ్మని కోరగా ఆమె ఆఫీస్ నుండి బయటకు రాగా తనను ఎందుకు ప్రేమించడం లేదని ఆమెతో గొడవపడి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్లో ఉన్న పెట్రోల్ ఆమెపై పోసి చంపడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి బుధవారం నిందితుడిని అరెస్టు చేసి ద్విచక్ర వాహన ,సెల్ ఫోన్, పెట్రోల్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై వెల్లడించారు.

# షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా ఆలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం, ప్రతి రక్తదాతకు హెల్మెట్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 13: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా ఈ నెల 15 వ తేదీ శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ బాలు మాట్లాడుతూ, మహమ్మద్ అలీ షబ్బీర్ తన జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తాన్ని అందించాలనే మహోన్నతమైన సంకల్పంతో 2023లో 186 యూనిట్లను, 2024లో 336 యూనిట్ల ను అందించడం జరిగిందని, ఈ సంవత్సరం 500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు. రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంస పత్రాన్ని అందజేయడం జరుగుతుందని రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కు సంప్రదించాలని అన్నారు. రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను, రక్తదానానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాల, స్ఫూర్తి డిగ్రీ కళాశాల, తెలంగాణ గిరిజన బాలుర డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,సభ్యులు అంజల్ రెడ్డి లు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా ఆలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం, ప్రతి రక్తదాతకు హెల్మెట్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 13: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా ఈ నెల 15 వ తేదీ శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ బాలు మాట్లాడుతూ, మహమ్మద్ అలీ షబ్బీర్ తన జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తాన్ని అందించాలనే మహోన్నతమైన సంకల్పంతో 2023లో 186 యూనిట్లను, 2024లో 336 యూనిట్ల ను అందించడం జరిగిందని, ఈ సంవత్సరం 500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు. రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంస పత్రాన్ని అందజేయడం జరుగుతుందని రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క




వివరాలను 9492874006 కు సంప్రదించాలని అన్నారు. రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను, రక్తదానానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాల, స్ఫూర్తి డిగ్రీ కళాశాల, తెలంగాణ గిరిజన బాలుర డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,సభ్యులు అంజల్ రెడ్డి లు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా ఆలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం, ప్రతి రక్తదాతకు హెల్మెట్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 13: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా ఈ నెల 15 వ తేదీ శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ బాలు మాట్లాడుతూ, మహమ్మద్ అలీ షబ్బీర్ తన జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తాన్ని అందించాలనే మహోన్నతమైన సంకల్పంతో 2023లో 186 యూనిట్లను, 2024లో 336 యూనిట్ల ను అందించడం జరిగిందని, ఈ సంవత్సరం 500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు. రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంస పత్రాన్ని అందజేయడం జరుగుతుందని రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కు సంప్రదించాలని అన్నారు. రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను, రక్తదానానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాల, స్ఫూర్తి డిగ్రీ కళాశాల, తెలంగాణ గిరిజన బాలుర డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,సభ్యులు అంజల్ రెడ్డి లు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి : పౌర సరఫరాల అధికారులు, టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి,

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13: నిర్మల్ జిల్లా లో మంగళవారం జిల్లాలోని పలు రేషన్ దుకాణాలలో పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లక్షణచందా, ఖానాపూర్, సోన్, నిర్మల్ గ్రామీణ మండలలాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిర్ణిత సమయాల్లో రేషన్ దుకాణాలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలన్నారు. పేదలకు సమయానికి రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. అన్ని రకాల బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని రేషన్ డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. అన్ని రేషన్ దుకాణాల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి, అధికారులు శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస రావు, సుదర్శన్ రెడ్డి, ఎన్ఫోర్స్ మెంట్ డిటీలు కార్తీక్ రెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.






# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం..!

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 13: నిర్మల్ జిల్లా భైంసా లో ఇసుక అక్రమ రవాణాతో వ్యవసాయ బావులు, బోర్లలో భూగర్భజలాలు అడుగంటడంతో సాగు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇసుక అక్రమ రవాణాతో ప్రధానంగా పెండ్పల్లి పరివాహక ప్రాంతమంతా ఎడారి తలపిస్తోంది.. ప్రస్తుతం అక్రమార్కుల బెడద తప్పనుంది. సోమవారం సీఎం రేవంత్రెడ్డి ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని..రవాణా పర్యవేక్షణ కలెక్టర్, ఎస్పీకి బాధ్యతలు ఇస్తున్నట్లు చెప్పడాన్ని వాగు పరివాహక ప్రాంత రైతులు స్వాగతిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం జిల్లాఎస్పీ జానకి షర్మిల ఆదేశానుసారం భైంసాలోని ఆటోనగర్లో రెవెన్యూ శాఖ మరియు పోలీసు అధికారులు ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరియు భైంసా డివిజన్లోని మండలాల పరిధిలో ప్రవహిస్తున్న వాగును అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికే ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందని.. అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలుంటాయని ఎస్పీ హెచ్చరించారు.





::అనుమతులు సక్రమంగానే ఉంటాయా? :

గతంలోనూ రెవెన్యూ అధికారులు జారీ చేసిన కూపన్ల ఆధారంగానే ఇసుక తవ్వకాలు జరిగేది. వాటి జారీ సమయంలో కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించిన ఘటనలున్నాయి. దాంతో అక్రమార్కులు తీసుకున్న కూపన్లను చూపిస్తూ ఎక్కువ టిప్పుల ఇసుకను తరలిస్తూ జేబులు నింపుకొన్నారు. కొంత కాలంగా అధికారుల అనుమతులు ఇవ్వడం రద్దు చేశారు. అయినా అక్రమార్కుల తవ్వకాలు ఆగలేదు. మరీ ఇప్పుడు అనుమతితోనే రవాణా చేయాలనేది సర్కారు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆ అనుమతులు ఇచ్చే అధికారులు నిబంధనల ప్రకారమే ఇస్తారా..? గతంలో మాదిరిగానే చేతివాటం ప్రదర్శిస్తారనే విమర్శలు జోరందుకున్నాయి.

: : 1 0 0 s ✓ ం సమాచారమివ్వండి::

జిల్లాలో అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీస్ అధికారి జానకి షర్మిల మంగళవారం హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా ఇసుక అక్రమంగా తరలిస్తే 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్పీ కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక నిల్వల వద్ద భద్రత చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి తీసుకొన్న వారికి మాత్రమే ఇసుక తరలించే అవకాశం ఉంటుందన్నారు. గుత్తేదారులమని, ఇతర పేర్లతో లావాదేవీలు జరిపిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు.

## మీకు ఇలాంటి అనారోగ్య సమస్యలుంటే ఈ కూరగాయను అస్సలు తినొద్దు..!



శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో పచ్చి కూరగాయలు ఎంతో ముఖ్యమైనవి. తీవ్రమైన వ్యాధుల నుండి మనలను రక్షించే సామర్థ్యాన్ని కలిగి ఉన్న అనేక పోషకాలు వాటిలో ఉన్నాయి.. అటువంటి కూరగాయలలో సొరకాయ ఒకటి. మనలో చాలా మంది దీనిని అనిగెకాయ అని కూడా అంటారు. అవును, ఇది రుచికరమైనది. విటమిన్ సి, ఐరన్, ఫైబర్, పొటాషియం, కాల్షియం, ఫాస్ఫరస్ యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఈ కూరగాయలో సమృద్ధిగా ఉంటాయి. ఏ అనారోగ్యం లేనివాళ్లకు ఈ సొరకాయ ఆరోగ్యకరమైన ఆహారపదార్థం. కానీ, కొన్ని రకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి ఇది అస్సలు మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాబట్టి సొరకాయను ఎవరు తినకూడదు..? ఎందుకు తినకూడదు..? అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ఆనిగెకాయను అస్సలు తినకూడదని చెబుతున్నారు. ఇలాంటి వారు పొరపాటున కూడా ఆనిగెకాయ రసం తాగకూడదని డైటీషియన్స్ అంటున్నారు. ఆనిగెకాయలో అధిక మొత్తంలో ఆక్సలేట్ ఉంటుందని, ఇది మూత్రపిండాల్లో రాళ్ల సమస్యను మరింత పెంచుతుందని సూచిస్తున్నారు. కిడ్నీల్లో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ఆనిగెకాయను అస్సలు తినకూడదని చెబుతున్నారు. ఇలాంటి వారు పొరపాటున కూడా ఆనిగెకాయ రసం తాగకూడదని డైటీషియన్స్ అంటున్నారు. ఆనిగెకాయలో అధిక మొత్తంలో ఆక్సలేట్ ఉంటుందని, ఇది మూత్రపిండాల్లో రాళ్ల సమస్యను మరింత పెంచుతుందని సూచిస్తున్నారు. లోబీపీ సమస్య ఉన్నవాళు కూడా సొరకాయకు వీలైనంత దూరంగా ఉండాలి. ఎందుకంటే ఆనిగెకాయలో ఉండే పొటాషియం రక్తపోటును తగ్గించడంలో సాయపడుతుంది. దాంతో బీపీ మరింత తగ్గుతుంది. హైబీపీకి మందులు వాడేవాళ్లు కూడా ఈ సొరకాయకు దూరంగా ఉండాలి. సడెన్‌గా బీపీ తగ్గిపోయే ఛాన్స్ ఉందంటున్నారు. లోబీపీ సమస్య ఉన్నవాళ్లు కూడా సొరకాయకు వీలైనంత దూరంగా ఉండాలి. ఎందుకంటే ఆనిగెకాయలో ఉండే పొటాషియం రక్తపోటును తగ్గించడంలో సాయపడుతుంది. దాంతో బీపీ మరింత తగ్గుతుంది. హైబీపీకి మందులు వాడేవాళ్లు కూడా ఈ సొరకాయకు దూరంగా ఉండాలి. సడెన్‌గా బీపీ తగ్గిపోయే ఛాన్స్ ఉందంటున్నారు. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవాళ్లు కూడా సొరకాయ తినడం, దాని రసాన్ని తీసుకోవడం మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సొరకాయలో అధిక మొత్తంలో ఉండే ఫైబర్‌ను జీర్ణం చేయడం బలహీన జీర్ణవ్యవస్థకు సాధ్యం కాదు. కాబట్టి అలాంటివారు ఆనిగెకాయ తింటే జీర్ణవ్యవస్థ మరింత దెబ్బతింటుంది. కడుపు నొప్పి, అజీర్తి, మలబద్ధకం, విరేచనాలు లాంటి సమస్యలు వస్తాయి. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవాళ్లు కూడా సొరకాయ తినడం, దాని రసాన్ని తీసుకోవడం మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సొరకాయలో అధిక మొత్తంలో ఉండే ఫైబర్‌ను జీర్ణం చేయడం బలహీన జీర్ణవ్యవస్థకు సాధ్యం కాదు. కాబట్టి అలాంటివారు ఆనిగెకాయ తింటే జీర్ణవ్యవస్థ మరింత దెబ్బతింటుంది. కడుపు నొప్పి, అజీర్తి, మలబద్ధకం, విరేచనాలు లాంటి సమస్యలు వస్తాయి. పేగుల్లో పుండ్లు, అల్సర్లు లాంటి సమస్యలు ఉన్నవాళ్లు కూడా సొరకాయను తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానివల్ల జీర్ణకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పేగుల్లో వాపు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయని అంటున్నారు. పేగుల్లో పుండ్లు, అల్సర్లు లాంటి సమస్యలు ఉన్నవాళు కూడా సొరకాయను తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానివల్ల జీర్ణకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పేగుల్లో వాపు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయని అంటున్నారు. గుండె జబ్బులతో బాధపడుతున్న వారికి కూడా సొరకాయ మంచిది కాదు. కాబట్టి వారు ఈ సొరకాయ, సొరకాయ జ్యూస్‌ను అత్యంత మితంగా తీసుకోవడం మంచిది. ఏదైనా సరే.. అతిగా తింటే ఆరోగ్య ప్రయోజనాలకు బదులుగా అనారోగ్య సమస్యలు తప్పవని వైద్యులు పదే పదే చెబుతున్నారు. గుండె జబ్బులతో బాధపడుతున్న వారికి కూడా సొరకాయ మంచిది కాదు. కాబట్టి వారు ఈ సొరకాయ, సొరకాయ జ్యూస్‌ను అత్యంత మితంగా తీసుకోవడం మంచిది. ఏదైనా సరే.. అతిగా తింటే ఆరోగ్య ప్రయోజనాలకు బదులుగా అనారోగ్య సమస్యలు తప్పవని వైద్యులు పదే పదే చెబుతున్నారు.

## మెదడుకు పదునుపెట్టే వాల్‌నట్స్, బాదం.. వీటిల్లో ఏది ఎక్కువ మేలు చేస్తుందో తెలుసా?



వాల్‌నట్స్, బాదం రెండూ కూడా ఆరోగ్యానికి మేలు చేసేవే. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పోషక సాంద్రతలో రెండూ ఒకేలా ఉన్నప్పటికీ, వాటి నిర్మాణంలో తేడాలు ఉన్నాయి. వాల్‌నట్స్‌లో ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడుకు చాలా మంచివి. వాల్‌నట్స్‌లో విటమిన్ ఇ తక్కువగా ఉంటుంది. బాదంపప్పులో ప్రోటీన్, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి మెదడు కణాలను రక్షిస్తాయి.మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వీటిల్లో ఏది తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం..వాల్‌నట్స్, బాదం రెండూ కూడా ఆరోగ్యానికి మేలు చేసేవే. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పోషక సాంద్రతలో రెండూ ఒకేలా ఉన్నప్పటికీ, వాటి నిర్మాణంలో తేడాలు ఉన్నాయి. వాల్‌నట్స్‌లో ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడుకు చాలా మంచివి. వాల్‌నట్స్‌లో విటమిన్ ఇ తక్కువగా ఉంటుంది. బాదంపప్పులో ప్రోటీన్, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి మెదడు కణాలను రక్షిస్తాయి.మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వీటిల్లో ఏది తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం..బాదంపప్పులో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. వాల్‌నట్స్‌లో ఆరోగ్యకరమైన పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఈ రెండూ మొత్తం ఆరోగ్యానికి చాలా మంచివి. వాల్‌నట్స్‌లో అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అదనంగా, వాల్‌నట్స్‌లో ఒమేగా-3లు అధికంగా ఉంటాయి. బాదంపప్పులో విటమిన్ ఇ, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. వాల్‌నట్స్ అధిక స్థాయిలో యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్‌ను అందిస్తాయి. గుండె, మెదడు ఆరోగ్యానికి వాల్‌నట్స్ చాలా మంచివని నిపుణులు కూడా అంటున్నారు.ఇందులో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి.ఇది మొక్కల ఆధారిత ఒమేగా-3 కొవ్వు ఆమ్లం. ఇది మెదడు పనితీరుకు సహాయపడుతుంది. జ్ఞాపకశక్తి కోల్పోవడం సాధారణంగా వయస్సుతో సంభవిస్తుంది. కానీ వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల దానిని నివారించవచ్చు. కొన్ని అధ్యయనాలు ఒమేగా-3లు జ్ఞాపకశక్తి, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయని నిరూపించాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఉపయోగపడతాయి. వాల్‌నట్స్ గుండె ఆరోగ్యాన్ని బలపరుస్తాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. వాల్‌నట్స్‌లోని పాలీఫెనాల్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు న్యూరాన్‌ల పనితీరు, సమాచార మార్పిడికి తోడ్పడతాయి. అందువల్ల జ్ఞాపకశక్తి, మెదడు పనితీరును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.బాదంపప్పులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది మెదడు కణాలను ఆక్సీకరణ నష్టం నుండి రక్షించి, జ్ఞాపకశక్తి లోపాన్ని తగ్గిస్తుంది. బాదంపప్పులోని మెగ్నీషియం న్యూరోట్రాన్స్మిటర్ కార్యకలాపాలకు మంచిది. ఇది మెదడులో సమాచార ప్రవాహాన్ని నిర్ధారిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుంది. బాదం తినడం వల్ల ఏకాగ్రత, ఆలోచనల స్పష్టత పెరుగుతుంది.

## కుంభమేళాకు వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్! ఇక ట్రాఫిక్‌తో నో టెన్షన్..



12 ఏళ్లకు ఒకసారి మాత్రమే జరిగే మహాకుంభమేళా ఈ సారి కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు కోట్ల సంఖ్యలో వెళు న్నారు. ఇప్పటికే దాదావు 42 కోట్ల మంది కుంభమేళాలో పాల్గొని.. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు సమాచారం. అయితే.. దేశవిదేశాల నుంచి భక్తులు కుంభమేళాలో పాల్గొనేందుకు వస్తుండటంతో.. ఉత్తరప్రదేశ్‌కు వెళ్లే దారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల అయితే.. వంద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ముందుకు వెళ్లే పరిస్థితి లేదని.. దాదావు 300 కిలో మీటర్ల ట్రాఫిక్ జామ్ అవ్వడంతో.. చాలా మందిని వెనక్కి వెళ్లిపోవాల్సిందిగా భక్తులకు పోలీసులు సూచినలు చేస్తున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అంత భారీ ఎత్తున్న భక్తులు కుంభమేళా కోసం వెళ్తున్నారు.చాలా మంది మార్గమధ్యలోనే ట్రాఫిక్‌లో గంటల తరబడి ఇరుక్కుపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. ప్రయాగ్‌రాజ్ ఏయిర్ పోర్టు నుంచి త్రివేణి సంగమం వరకు హెలికాప్టర్ సేవలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ ఎకో టూరిజం డెవలప్‌మెంట్ బోర్డు, ఫ్లై ఓలా భాగస్వామ్యంతో ఈ హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. విమానం ద్వారా.. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకునే భక్తులు.. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా త్రివేణి సంగమానికి చేరుకోవడానికి వీలు లేకపోవడంతో హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. రోడ్డు మార్గంలో వెళ్తే.. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ కారణంగా గంటలకు గంటల సమయం పడుతోంది.ప్రయాగ్‌రాజ్ నుంచి నేరుగా త్రివేణి సంగమం వరకు ఏర్పాటు చేసిన ఈ హెలికాప్టర్ సేవలు మాత్రం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం. ఎయిర్‌పోర్టులో దిగి 23.7 కిలో మీటర్ల దూరంలో ఉన్న త్రివేణి సంగమానికి హెలికాప్టర్‌లో డైరెక్టుగా వెళ్లాలంటే.. ఒక్కో ప్రయాణికుడు రూ.35 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందులోనే హెలికాప్టర్ ఛార్జీ, బోట్ ట్రాన్స్‌పోర్ట్, ఇతర సేవలు కూడా ఇస్తారు. ఈ హెలికాప్టర్ సేవలు ఉపయోగించుకోవాలంటే ముందుగానే ఫ్లై ఓలా వెబ్‌సైట్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ సేవలు అప్ అండ్ డౌన్ ఉంటాయి. రూ.35 వేలతో టిక్కెట్ బుక్ చేసుకుంటే.. ఎయిర్ పోర్ట్ నుంచి త్రివేణి సంగమానికి తీసుకెళ్లి.. పుణ్యస్నానాలు ఆచరించి, ఇతర కార్యక్రమాలు ముగించుకున్న తర్వాత తిరిగి ఎయిర్ పోర్ట్‌కు తీసుకెళ్తారు.ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు పలు ఘాట్లు ఉన్నప్పటికీ భక్తులు ఎక్కువగా త్రివేణి సంగమంలోనే పుణ్యస్నానాలు ఆచరించేందుకు మక్కువ చూపుతున్నారు. అందుకు కారణం ఏంటంటే.. మూడు నదులు(గంగా, యమునా, సరస్వతి) కలిసే ప్రదేశాన్నే త్రివేణి సంగమం అంటారు. హిందూ ధర్మ ఆచారం ప్రకారం సాగర మథనం జరిగిన సమయంలో ఇదే ప్రదేశంలో అమృతం వచ్చినట్లు భక్తులు విశ్వసిస్తారు. ఆ కారణంగానే ఇక్కడ పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఆసక్తి చూపిస్తారు.

## మాఘ పూర్ణిమ స్పెషల్.. కుంభమేళాలో కురిసిన పూల వర్షం.. పరవశించిపోయిన భక్తులు..



ఇవాళ్టి మాఘ పూర్ణిమ పెద్ద పుణ్యదినాలలో ఒకటి కావడంతో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లక్నో నుండి మహా కుంభమేళాను పర్యవేక్షిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో విస్తృత ఏర్పాట్ల మధ్య లక్షలాది మంది భక్తులు పవిత్ర స్నానం చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. మాఘ పూర్ణిమ సందర్భంగా త్రివేణీ సంగమంలో ఓ అద్భుత ఘట్టం చోటు చేసుకుంది.మహా కుంభమేళాలో భక్తుల రద్దీ మరింత పెరిగింది. ఇవాళ మాఘ పూర్ణిమను పురస్కరించుకుని పుణ్య స్నానాలకు వచ్చే భక్తుల తాకిడి ఎక్కువైంది. బుధవారం తెల్లవారుజాము నుంచే ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో జరిగిన మహాకుంభమేళాలో లక్షలాది మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. అంచనాలను మించి పవిత్ర స్నానాలు చేయడానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నారని సంబంధిత అధికారులు వెల్లడించారు. బుధవారం రోజంతా ఈ పుణ్యస్నానాల క్రతువు కొనసాగుతుంది.మాఘ పూర్ణిమ సందర్భంగా త్రివేణీ సంగమంలో నదీ స్నానం చేసేందుకు భక్తులు రాత్రి నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు త్రివేణీ సంగమానికి చేరుకుంటున్నారు. కాగా, ఆ మేరకు యూపీ అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఫిబ్రవరి 12న జరుపుకునే మాఘ పూర్ణిమ పెద్ద పుణ్యదినాలలో ఒకటి కావడంతో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లక్నో నుండి మహా కుంభమేళాను పర్యవేక్షిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో విస్తృత ఏర్పాట్ల మధ్య లక్షలాది మంది భక్తులు పవిత్ర స్నానం చేస్తున్న దృశ్యాలు కనిపించాయి.మాఘ పూర్ణిమ సందర్భంగా త్రివేణీ సంగమంలో ఓ అద్భుత ఘట్టం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కుంభమేళాలో హెలీఫ్యాడ్‌తో అధికారులు పూల వర్షాన్ని కురిపించారు. మాఘ పూర్ణిమ స్నానంతో నెల రోజుల పాటు జరిగే కల్పవాసులు కూడా ముగుస్తాయి. దాదావు 10 లక్షల మంది కల్పవాసులు మహా కుంభ్ నుండి బయలుదేరడం ప్రారంభిస్తారు. అన్ని కల్పవాసులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, అధికారం కలిగిన పార్కింగ్ స్థలాలను మాత్రమే ఉపయోగించాలని పరిపాలన అభ్యర్థించింది.

## తెలంగాణ కుంభమేళా.. మేడారం మినీ జాతర షురూ.. విశేషం ఏంటంటే..

సమ్మక్క సారక్క దేవతలు కొలువుదీరిన మేడారంలో మినీ జాతర సందడి మొదలైంది.. ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం నిర్వహించుకునే పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.. మేడారంతో పాటు అనుబంధ గ్రామాలు, ఆలయాలలో ఆచార సాంప్రదాయ పూజ నిర్వహిస్తున్నారు.. మినీ జాతర విశిష్టత ఏంటి..? ఎలాంటి పూజలు నిర్వహిస్తారు.? నాలుగు రోజుల వేడుక విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..రెండేళ్లకోసారి మేడారం మహా జాతర నిర్వహించడం ఆనవాయితీకానీ క్రమక్రమంగా మినీ జాతర కూడా భక్తుల తాకిడి పెరుగుతూ వస్తుంది.. ఈ నేపథ్యంలోనే మినీ జాతర కూడా ప్రాశస్త్యంలోకి వచ్చింది.. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీలలో నాలుగు రోజుల పాటు మినీ జాతర నిర్వహిస్తున్నారు..

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy